A DESCRIPTIVE CATALOGUE

OF THE

TELUGU MANUSCRIPTS

IN THE

GOVERNMENT ORIENTAL MANUSCRIPTS LIBRARY MADRAS

BY

MAHĀMAHŌPĀDHYĀYA VIDYĀVĀCASPATI S. KUPPUSWAMI SASTRI, M.A.
Professor of Sanskrit and Comparative Philology, Presidency College, and Curator, Government Oriental Manuscripts Library, Madras

PREPARED UNDER THE ORDERS OF THE GOVERNMENT OF MADRAS

VOL. III.—Prabandhās—Śṛṅgāraprabandhās—*continued.*

MADRAS
PRINTED BY THE SUPERINTENDENT, GOVERNMENT PRESS
1934

CONTENTS.

CLASS I—PRABANDHAS—*cont.*

(3) *Śṛṅgāraprabandhas.*

Name of work.		NUMBERS.
Śaśāṅkavijayamu		807–808, 811–818
Do.	Vol. 1	809
Do.	Vol. 2	810
Do.	with commentary—cakōrīya	819–821
Do.	with commentary—Tāraka	822
Śaśāṅkavijaya Śabdsūci		823, 824
Śivamṛgayāvilāsamu		825
Śivalīlāvilāsamu		826–829
Śukarambhāsamvādamu		830–832
Śukasaptati		833–838
Śṛṅgāranaiṣadhamu		839–846
Śṛṅgārarāghavamu		847
Śṛṅgārasudhāsamudrapūrṇacandrōdayamu		848, 849
Śrīkṛṣṇalīlāvilāsamu		850
Ṣatcakravarticaritra		851–854
Sakalakathāsārasaṅgrahamu		855, 856
Sakalanītikathānidhānamu		857–859
Satyabhāmāsāntvanamu		860–863
Samīrakumāravijayamu		864–865
Sāmbacaritramu		937
Sāmbavilāsamu		938
Sānandagaṇēśvaravilāsamu		866, 867
Sānandōpākhyānamu		868–872
Sāraṅgadharōpākhyānamu		873–880
Do.	with meaning	881
Siṁhāsanadvātrimśattu		882–886
Siriyāḷacaritra		887
Sītākalyāṇamu (Nirōṣṭhyamu)		939
Sītāvijayamu		888, 889
Sukumārīpariṇayamu		890–892
Sunandāpariṇayamu		893–895
Surābhāndēśvarōpākhyānamu		898–909
Do.	with meaning	896, 897
Sūryatanayāpariṇayamu		910, 911
Hamsaviṁśati		912–915, 940
Hariścandranalōpākhyānamu		916–921
Do.	with commentary	922
Hariścandranalōpākhyānaprakāśika		941
Hariścandrōpākhyānamu		923–928, 932–935
Do.	with meaning	931
Do.	with commentary	929, 930, 936

A DESCRIPTIVE CATALOGUE

OF THE

TELUGU MANUSCRIPTS.

VOLUME III.

CLASS I. PRABANDHAS—(*continued.*)

(3) ŚṚṄGĀRAPRABANDHAS—(*cont.*)

No. **807**. శశాంకవిజయము.

ŚAŚĀṄKAVIJAYAMU.

Substance, Paper Size, $12\frac{1}{4} \times 8\frac{1}{2}$ inches. Pages, 224. Lines, 20 on a page. Mode of writing, good but not free from mistakes. Condition, good. Appearance, old. Written on only one side of the paper and variations in the readings are noted on the other side.

Complete.

A Prabandha in five Āśvāsas describing the love of Śaśāṅka (Moon) with Tārā. The author Śēṣamu Vēṅkaṭapati, son of Kṛṣṇasudhī, was a disciple of Kandāla Rāmānujācārya. The work has been dedicated to Vaṅgala Śivayāmāṭya, son of Vēṅkaṭarāghavādhvarin. The author also composed "Rāmānujacaritra" and was honoured by Vijayaraṅga Cokkanātha of the Pāṇḍya kingdom.

A note on the fly-leaf of the Ms., apparently in the late Mr. C. P. Brown's handwriting, runs as follows:—

"The Tara-Sasancavijayam."

"This copy contains the fair transcript of the correct text accompanied by the various readings."

Beginning:

శా. శ్రీవిన్నాణపుగుబ్బచన్నుల నయారే గంబురా గుప్పి ము
క్తావల్లుల్ ఘటియించె దేమి శశికిం దారాప్ర(ప్తి)యుక్తం బనే
భావంబో యని పలుక౯ కల్మిచెలి సంభావించు కాంచీపురీ
దేవుం డీవుత సీనయార్యమణికి౯ దీర్ఘాయురారోగ్యముల్.

* * * *

శా. వాధూలాన్వయవార్ధివిష్ణుఁ బ్రతిభావర్ధిష్ణు వేదాంతప
న్యాధిష్ఠానవసంతు శ్రీవరదగుర్వంతేవసంతు౯ గవి

త్యాధారుఁ గుణహారు ధీరు విగతాహంకారు వాత్సల్యధా
రాధారుఁ గృతిసిద్ధికై కొలుతు శ్రీరామానుజాచార్యునిన్.

* * * *

సీ. వంగలకులకుంభవారాశి జనియించి
కన్నుల కామోదగరిమ నించి
యందంద సకలకళాభ్యాసి యై మించి
జైవాతృకత్వ ప్రశస్తిఁ గాంచి
కౌముదీప్రజ్ఞానగౌరవంబు వహించి
సతతంబుఁ గవిసమాచరణ మించి
యిమ్మైనగానామృతమ్ములు గురియించి
యరికులంబులగర్వ మపహరించి
యతిశయితలక్షణాఢ్యత నధిగమించి
ధాత్రిరామానుజమహాచరిత్రఘటన
కలనఁ గువలయవికసనకళ ధరించి
సీనఘనుఁ డుండు సర్వజ్ఞశేఖరుండు.

వ. వెండియు నఖండమండితమహీమండలమండనాయమాన పాం
డ్యమఘురాధరాఖండల శ్రీవిజయరంగచొక్కనాథ మహీనాథ కృపాక
టాక్షవీక్షణానుక్షణ వర్ధమాన . . . . నిఖిలసంపత్పరం
పరాకంపిత నిలింపనాయకుండును . . . . వేంకటరాఘవ
దీక్షితేంద్ర తిరువేంగళమ్మ బహుజన్మతపఃపరిపాకశుభావతారుండును .
. . రామానుజ దివ్యచరిత్ర ప్రబంధసాహితీమోహితానల్పసంతో
షవిశంకట వేంకటనగాధీశ్వరుండును . . . . వంగలాన్వ
యపాలనాంకుండును . . . . ఐన సీనయామాత్య బిడౌజుం
డొకనాఁడు.

క. నను రంగేశ్వరపదయుగ
ఘనతరభజనానిరూఢకవితాసామ్రా
జ్యుని శేషముకృష్ణసుధీ
తనయునిఁ బిలిపించి పలికె దయ దైవారన్.

చ. అసదృశభక్తి సద్గురుకటాక్షముఁ గాంచి సమంచితాత్మతన్
బిసరుహమాకరందరసపేశలకౌశలవన్మృదూక్తులన్.
రసికుల కింపుగాఁ గృతిపరంపరలన్ రచియించి కీర్తిచే
నెసఁగితివయ్య వేంకటపతీ భళి శేషమువంశసత్కృతీ ॥

క. నీ విప్పుడు మాపేర శు
భావహము శశాంకవిజయ మనెడుప్రబంధం
బావిష్కృతశృంగారతఁ
గావింపుము రసికహృదయకౌతుక మెసఁగన్.

వ. అని సగౌరవంబుగా నానతిచ్చి కర్పూరతాంబూలంబును గనకాంబరంబు లొసంగి బహూకరించుటయు నేనును బ్రమోదభరితమానసుండ నై యిమ్మహాప్రబంధంబున కారంభించి కృతినాయకుని వంశావతారక్రమం బభివర్ణించెద.

* * * *

క॥ చిత్రము తద్ద్విజకులము ప
విత్రముగా సంభవించె విధిమానసమం
దత్రిగుణప్రతిబంధుం
డత్రియుగపదాబ్జభక్తుఁ డత్రి ధరిత్రిన్.

శా. మాయావాదిభుజంగభంజనగరుత్మంతుండు శిష్యావళీ
శ్రేయస్సాగరపూర్ణచంద్రుఁడు త్రయీసిద్ధాంతసింహాసన
స్థాయిశ్రీయతిసార్వభౌమపదపద్మధ్యాయితత్త్వాన్వితుం
డైయాఖ్యన్ వెలసెన్ గొడాంబికులజుండై యత్రిగోత్రంబునన్.

క॥ వెంకటకృష్ణయ ఫణిప
ర్యంకపదాబ్జప్రసన్నుఁ డాచార్యకులా
లంకారుఁ డాహిమాచల
లంకారమణీయయశుఁడు రహి మీఱె మహిన్.

సీ. . . . .

మంత్రిమాత్రుండె యతఁడు దుర్మంత్రిగంధ
సింధురోదగ్రజాగ్రన్నృసింహమూర్తి
చెంజి వేంకటనృపతిసాచివ్యకారి
కీర్తిగుణహారి వేంకటకృష్ణశౌరి.

చ. నలుదెసలందు భూమిలలనామణిహారము లగ్రహారముల్
వలనుగఁ జేసి కీర్తిగను వంగల వేంకటకృష్ణమంత్రిరా
డ్తిలకుఁడు శౌర్యసంపదవధీరితకృష్ణు విలాసకృష్ణు వి
ద్యలమునిరాజకృష్ణుఁ గనె నాత్మజరత్నముఁ బెద్దకృష్ణునిన్.

* * * *

క. అతనికిఁ గొప్పెరకృష్ణయ
సుతుఁ డయ్యెఁ దదీయహేతిశూరాళివధూ
వితతులకొప్పెర గొనుటన్
క్షితిఁ గొప్పెరకృష్ణుఁ డన సుకీర్తిం దనరెన్.

* * * *

క. రంగన్నిజభుజశక్తిన్
వెంగలులై రిపులు సమరవీథిన్ బఱవన్
వెంగన్న యట్టి వంగల
వెంగన్ననతండు గనియె వేడుక మీఱన్.

* * * * [డున్

మ. అలవెంగన్నకుఁ గూర్మితమ్ములు ఘనుం డౌ కొప్పెరామాత్యు(త్యు)ఁ
గవితాధుర్యుఁడు కళ్లకృష్ణుఁడును రంగప్పయ్య తిర్వెంగళ
ప్ప లసత్కీర్తివిహారుఁ డార్యుఁ డనుకంపాధుర్యుఁ డాచార్యుఁడున్
లలితు ల్పొల్తురు ధాత్రి వంగలకులాలంకారులై యేపురన్.

* * * *

క. వెంగనకృపనాచారమ
యంగన యలబుచ్చికృష్ణయార్యున్ శేషా
ర్యుం గస్తూరి నాదివరా
హుం గనె గాయత్రి నిగమయుగయుగముఁ బలెన్.

* * * *

ఉ. పండితమండలీహృదయపంకజభానుఁడు బుచ్చికృష్ణయా
ర్యుండును సీనమారమణియున్ దొలి నోమిననోముపంటగా
హిండితకీర్తియుక్తి జనియించెను వేంకటరాఘవాధ్వరీం
ద్రుండు విభాసమానగుణరుంద్రుఁడు వంగలవంశచంద్రుఁడై.

* * * *

సీ. ఋగ్యజుస్సామాదిరీతు లేర్పడఁ జేసి
పాఠశాలలు వెట్టి వ్యాసు లట్లు
ప్రాకారమణిమంటపాదికైంకర్యముల్
పరకాలుగతి రంగపతి కొనర్చి
ఛాయలు గల్పించి జలధరప్రౌఢిమ
శాలలు వేయించి జనుల కెల్ల

బుధులకు నవరత్నభూషణాంబరములు
కల్పవృక్షంబులకరణి నొసఁగి
వెలయునాకదవరదున కలఘుభక్తి
నిష్ఠభోగంబు లొసఁగె ఫణీంద్రులీల
భజనతోషితఖగసార్వభౌమవాజి
సుగుణవేంకటరాఘవసోమయాజి.

క. శ్రీమద్వేంకటరాఘవ
సోమాజి మహాకులప్రసూతసుకీర్తి
స్తోమ తిరువేంగళమ్మను
భామారత్నమును ధర్మసత్నిగఁ బడసెన్.

* * * *

తే. ఆమహాధ్వరి యాసాధ్వియందు శేష
కృతిని సీనేంద్రు వేంకటకృష్ణధీరు
ఘనుని వేంకటపెరుమాళ్లఁ గాంచి వెలసె
నలువ నాల్గుమొగంబులఁ జెలఁగినటుల.

* * * *

సీ. సకలసామాజికసంఘంబు మదికి నిం
పుగబృహస్పతిలీల బుద్ధిదెల్పఁ
గార్యఖడ్గక్రియాఘటనాఘటనశక్తి
దొరను బ్రమోదంబు దొరయఁజేయు
జననంబు మొదలుగా సకలజనోపకా
రంబు వ్రతంబుగా రహి నొనర్చు
జనకునివైఖరి జ్ఞానకర్మప్రప
దనభక్తి గురునిష్ఠ లొనర మెలఁగు
ధర సువనదానకన్యాకాదానశతము
లన్నదానంబు జలదాన మాదియైన
దానములొసంగుఘనుఁ డభిమానధనుఁడు
శ్రీపతినిభుండు వంగలసీనవిభుఁడు.

* * * *

క. అళహా పెరుమాళ్లు రాముని
వెలయఁగ భజియించురీతి వేంకటపెరుమాళ్

సలలితగీతకళానిధి
విలసితమతిఁ గొల్వ సీనరిభూఁడు చెలంగున్.

* * * *

క. శ్రీమన్నరురంగాధిప
నామాంకితగేయకల్పనానుతమతికిన్
రామానుజవిజయాంకగ
వీమధురసమోదమానవేంకటపతికిన్.

* * * *

క. వేంకటరాఘవమఘికుల
పంకజభానునకుఁ గురున్నృపతిమానునకున్
గంకటవత్సేనునకు ని
రంకుశదానునకు సజ్జనాధీనునకున్.

క. వాధూలవరదదేశిక
సాధిష్ఠకృపాకటాక్షసంపాదిత మే
ధాధీతోభయవేదాం
తాధికసామ్రాజ్యసంభృతానందునకున్.

* * * *

సుగంధి. రాజమానమానరాజరాజరాజసన్ముఖాం
భోజభోజరాజనైజబోధబోధసన్నుత
త్మ్యాజనాభిరామరామచంద్రకల్పకల్పవి
భ్రాజికీర్తిభూషితాంగవంగవంగలాన్వయా.

Colophon:

గద్య. ఇది శ్రీజానకీరామచంద్రచరణారవిందవందనకందళితానంద కందాళరామానుజగురుచరణసేవాసమాసాదితసాహితీవైభవ శేషముక్త్యార్యతనూభవ సుకవిజనవిధేయ వేంకటపతినామధేయప్రణీతంబైన శశాంకవిజయంబను మహాప్రబంధంబునందుఁ బంచమాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత చక్కనిది. పత్రమున కొకవైపున వ్రాయఁబడినది. ఎదిరివైపునఁ బాఠభేదము లెక్కింపఁబడినవి. శైథిల్యము గ్రంథపాతములు నంతగా లేవు.

అయిదాశ్వాసముల యీశృంగారప్రబంధమునఁ జంద్రుఁడు బృహస్పతియొద్ద విద్యనభ్యసించుచు గురుపత్నియైన తారవలపునఁబడుట మొద

లగు కథ వర్ణితమైనది. గ్రంథకర్త శేషము వెంకటపతి. కృష్ణసుధికుమారుఁడు. కందాళ రామానుజ గురుని శిష్యుఁడు. కృతిపతి వంగల వేంకటరాఘవాధ్వరిపుత్త్రుఁడగు సీనయామాత్యుఁడు. ఈ కృతిపతి పాండ్యమండలాధీశ్వరుఁడగు విజయరంగచొక్కనాథమహీపాలునివలన మానితుఁడై సకలసంపదలఁ బడసెను. జుణిగె కృష్ణకవి సముఖము వేంకటకృష్ణప్పనాయకుఁడు, నీ శేషము వేంకటపతి, విజయరంగ చొక్కనాథమహీపాలు నాస్థానమందుఁగల కవులు. ఈ విషయము అహల్యాసంక్రదనమువలన నెఱుఁగఁబడును. రామానుజచరిత్ర మను ప్రబంధాంతరమును గూడ నీ వెంకటపతికవి రచించెనట! విశేషములకు దాహృత గ్రంథభాగముఁ గాంచునది.

No. 808 శశాంకవిజయము.

ŚAŚĀṄKAVIJAYAMU.

Substance, paper. Size, 8 × 6¾ inches. Pages, 154. Lines, 14. Mode of writing, good and free from mistakes. Written on only one side of the paper. Condition, good. Appearance, old.

Same work as the above.

At the end of the MS. seven pages contain short notes and illustrations by Mr. C. P. Brown.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత చక్కనిది. తప్పు లంతగా లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

పూర్వమువోలె.

గ్రంథాంతమున ౭ పుటలలో బ్రౌను దొరగారి లఘు వివరణములు, ఉదాహరణములు, గలవు.

No. 809. శశాంకవిజయము సంపుటము ౧.

ŚAŚĀṄKAVIJAYAMU, Vol. I.

Substance, palm-leaf. Size, 7¾ × 6⅝ inches. Pages, 130. Lines, 15 on a page. Mode of writing, good but not free from mistakes. Written on only one side of the paper. Condition, good. Appearance, old.

Mr. Brown's Telugu and English notes appear on blank pages here and there.

This volume contains the first three Āśvāsas only.

Same work as the above.

A note apparently of Mr. Brown found at the beginning of the Ms. runs as follows :—

" By striking out extraneous matter this poem might be greatly abridged and thus rendered more popular. Thus-Begin at book I, verses 97-105, 94, 121—124.

What title shall I give the commentary తారాప్రకాశిక ? తారాభావదీపిక ? the name of the Advaita comm. on Bhag. and this would be consentaneous to the . . . . humor of the poet. 'This name the Tārābhāvadīpika is greatly lauded by . . . . . " A practical commentary.' I since invented a name still more apt and which he prefers 'చకోరీయ్యం.' This name being wholly unprecedented and singularly adapted to the title Chandra."

(వి-వి.)—

తొలి మూఁడాశ్వాసము లీ యొకటవ సంపుటమునఁగలవు. దీని తర్వాతి నెంబరున నిందు పై భాగము కడముట్టఁగలదు. వ్రాఁత యందమైనది. పత్రమున నొక వైపున మాత్రము వ్రాయబడియున్నది. బ్రౌను దొరవారి యాంధ్రాంగ్ల టిప్పణులు వ్రాయని వైపుల నక్కడక్కడ గలవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

పూర్వమువోలె.

No. **810**. శశాంక విజయము సంపుటము ౨.

ŚAŚĀṄKAVIJAYAMU, Vol. II.

Substance, paper. Size, $7\frac{1}{3} \times 6\frac{1}{2}$ inches. Pages, 146. Lines, 15 on a page. Mode of writing, good but not free from mistakes. Written on only one side of the paper. English and Telugu notes are written by Mr. Brown on blank pages. Condition, good. Appearance, old.

Contains the Āśvāsas 4 and 5 in continuation of the portion contained in the Ms. described under the previous number. This Ms. and the Ms. described under the previous number form a complete copy of the work.

Same work as the above.

(వి-వి.)—

నాల్గైదాశ్వాసములు కలవు. వ్రాఁత తిన్ననిది. తప్పు లున్నవి. పత్రమున కొకటి-వైపున మాత్రము వ్రాయఁబడియున్నది. బ్రౌను దొర వారి యాంధ్రాంగ్ల టిప్పణులు వ్రాయని పత్రములపైఁ గలవు. శైథిల్య గ్రంథపాతములు లేవు.

పూర్వమువోలె.

No. **811**. శశాంకవిజయము.

ŚAŚĀṄKAVIJAYAMU.

Substance, palm-leaf. Size, 15¼ × 1½ inches. Pages, 170. Lines, 5 on a page. Mode of writing, fair but not correct. Condition, injured. Appearance, very old. Many leaves are broken towards the end of the right side.

Breaks off in the fourth Āśvāsa.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. మొదటనుండి చతుర్థాశ్వాసమునఁ గొంతదాఁక గలదు. వ్రాఁత యొకతీరైనది. తప్పులున్నవి. శైథిల్యము మెండు. గ్రంథపాతములును గలవు.

పూర్వమువోలె.

No. **812**. శశాంకవిజయము.

ŚAŚĀṄKAVIJAYAMU.

Substance, palm-leaf. Size, 16 × 1¼ inches. Lines, 4 on a page. Mode of writing, fair but incorrect. Condition, much injured. Appearance, old.

Contains the fifth Āśvāsa only.

Same work as the above.

(వి-వి.)—

ఐదవ యాశ్వాసము మాత్రము గలదు. వ్రాఁత సాధారణముగా నున్నది. తప్పు లున్నవి. శైథిల్య గ్రంథపాతములు మెండు. ప్రాచీనము.

పూర్వమువోలె.

No. **813.** శశాంకవిజయము.

ŚAŚĀṄKAVIJAYAMU.

Substance, palm-leaf. Size, $12\frac{3}{8} \times 1\frac{1}{8}$ inches. Pages, 46. Lines, 6 on a page. Mode of writing, not good and not correct. Condition, injured. Appearance, old.

Contains the third Āśvāsa incomplete.

Same work as the above.

(వి-వి.) —

అసమగ్రముగాఁ దృతీయాశ్వాసము మాత్రము గలదు. వ్రాత మంచిదికాదు. తప్పులున్నవి. శైథిల్యగ్రంథపాతములు మెండు.

పూర్వమువలె.

No. **814.** శశాంకవిజయము.

ŚAŚĀṄKAVIJAYAMU.

Substance, paper. Size, $7\frac{3}{4} \times 6\frac{1}{4}$ inches. Pages, 252. Lines, 15 on a page. Mode of writing, good but not free from mistakes. Condition, good. Appearance, old.

Begins on fol. 109*a*. The other work herein is Surābhāṇḍēśvaramu--Saṭīkamu.

Complete, but wants the introductory portion.

Same work as the above.

(వి-వి.)—

గ్రంథావతరణిక తప్ప తక్కిన దంతయు గలదు. వ్రాత తిన్ననిది. తప్పులున్నవి. శైథిల్యగ్రంథపాతములు లేవు.

పూర్వమువలె.

No. **815.** శశాంకవిజయము.

ŚAŚĀṄKAVIJAYAMU.

Substance, palm-leaf. Size, $17\frac{1}{2} \times 1\frac{3}{8}$ inches. Pages, 138. Lines, 7 on a page. Mode of writing, good but not free from mistakes and breaks off in some places. Condition, much injured. Appearance, old.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాత చక్కనిది. తప్పు లంతగా లేవు. శైథి ల్యము హెచ్చుగాఁగలదు. గ్రంథపాతములును గలవు.

పూర్వమువలె.

No. 816. శశాంకవిజయము.

ŚAŚĀṄKAVIJAYAMU.

Substance, paper. Size, $12\frac{1}{8} \times 8\frac{1}{2}$ inches. Pages, 279. Lines, 16 on a page. Mode of writing, good but not quite correct. Written on only one side of the paper. Variations in the readings are interlined and also written on blank side of each page.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాత తిన్ననిది. తప్పులు గలవు. పత్రమున కొక ప్రక్కనే వ్రాత గలదు. పాఠ భేదము లెదిరివైపునను బంతుల నడుమను జేర్పఁబడినవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వమువలె.

No. 817. శశాంకవిజయము.

ŚAŚĀṄKAVIJAYAMU.

Substance, palm-leaf. Size, $20\frac{1}{8} \times 1\frac{3}{8}$ inches. Pages, 116. Lines, 8 on a page. Mode of writing, fair but not correct. Condition, fair. Appearance, old.

Complete.

Same work as the above.

The name of the scribe and the date of transcription are given below in Telugu as found at the end of the Ms.

(వి-వి.)—

సమగ్రము. వ్రాత సాధారణమైనదిగా నున్నది. తప్పులున్నవి. శైథిల్యగ్రంథపాతము లంతగా లేవు.

పూర్వమువలె.

గ్రంథాంతమున నిట్లు గలదు :—

"రుధిరోద్గారినామ సంవత్సర భాద్రపదకృష్ణ x సోమవారంవ్వరకు గాజుల జగ్గయ్యగారికి యిప్పగుంట అచ్చన వ్రాసి యిచ్చిన తారాశశాంకం."

No. 818. శశాంకవిజయము.

ŚAŚĀṄKAVIJAYAMU.

Substance, paper. Size, $15\frac{1}{2} \times 6\frac{1}{4}$ inches. Pages, 19. Mode of writing, good but not correct. Written on only one side of the paper. Variations in the readings, and meanings in Telugu and English are written by Mr. C. P. Brown on blank pages and between the lines of the original.

Complete in two volumes.

Same work as the above. By Śēṣamu Vēṅkaṭapati and not by Kandāla Vēṅkaṭapati as stated by the late Mr. C. P. Brown.

In the beginning of the work Mr. C. P. Brown has explained the marks used in this transcript and then gives the following notes :—

"(1) The manuscripts I used are thus discriminated :—

A. My large quarto paper copy from which this one was transcribed.

B. A manuscript on palm-leaves belonging to Vencut Ramaya in the college.

C. A small paper copy different in the middle. Since comparing the above, I have obtained four other manuscripts which have established the text finally. 1829.

The Tára Saṣāncīyamu.

An original Telugu poem.

By Candala Venkatabati.

The text of the present copy is given as arranged by my very learned friend Advaita Bramhaya Pandit of the Zillah Court of Masulipatam. The interlineations show the various readings that appear in other manuscripts collated by me.

Much of this book is not intelligible to any but very good scholars without a comment—which is yet to be made.

I wrote the above note in 1827 and since that time a very complete commentary has been written : and an Index subjoined."

(వి-వి.)—

సమగ్రము. రెండు సంపుటములు. వ్రాంత చక్కనిది. తప్పు లున్నవి. పత్రమున నొకట వైపున మాత్రమే వ్రాయబడినది. బంతుల నడుమను ఎదిరి పుటలలోను పాఠాంతరములు, బ్రౌను దొరవారి యాంధ్రాంగ్లేయ టిప్పణులు, విశేషాంశములు వారిచేతనే వ్రాయబడినవి. శైథిల్యగ్రంథపాతములు లేవు.

పూర్వమువ్రాశె.

No. **819**. శశాంకవిజయము (చకోరీయవ్యాఖ్యాసహితము).

ŚAŚĀṆKAVIJAYAMU (WITH CAKŌRĪYAVYĀKHYĀ).

Substance, paper. Size, $11\frac{3}{4} \times 7\frac{3}{4}$ inches. Pages, 1,680. Lines, 22 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. The transcript is written on only one side of the paper and the other side contains the corrections made by Mr. C. P. Brown. English translation of important or rather beautiful stanzas is given. Also contains short notes throughout the Ms.

Complete in three volumes.

Same work as that described under No. 807 *ante* and also contains the commentary. The commentary is not perfect and the language too is bad. In some places the commentary is defective and in some places it is superfluous and dry.

From a note of Mr. Brown given in the Ms. described under No. 807 which is only a fair copy of this Ms., it is understood that one Narasiṁhācāri is the commentator and in another note appended to this Ms. Mr. Brown says that this commentary was revised by the very learned Zūlūri Appaya.

The following note appears on the fly-leaf of the first volume and is apparently in the handwriting of Mr. C. P. Brown :—

"The tale of Tara.

Complete with commentary in three volumes. 1830.

This copy has been revised by the very learned Zūlūri Appaya ; and the chief corrections are either in his handwriting or my own. Much has been blotted out with a view to shortening the notes by excluding needless repetitions "

Motto from Manu Smr. 2—93. etc., 93. A man by the attachment of his organ to sexual pleasures incurs certain guilt but by wholly subduing them, he thence attains heavenly bliss.

Or, as a motto give the Smriti verse (entered under IV-18).

నారీం శతాపరాధాం వా పుష్పేణాపి న తాడయేత్ ।
దోషాన్న గణయేత్తస్యా గుణానేవ ప్రకాశయేత్ ॥ "

Beginning :

శా. శ్రీవిన్నాణపు గుబ్బచన్నుల నయారే గంబురా గుప్పి ము
క్తావల్లుల్ ఘటియించె దేమి శశికిం దారాప్తియుక్తం బనే
భావంబో యని పలుకఁగల్మి, చెలి సంభావించు కాంచీపురీ
దేవుం డీవుత సీనయార్యమణికిఁ దీర్ఘాయురారోగ్యముల్.

టీ. శ్రీ . . . మి। అ॥ కాంతిచేతను శ్రేష్ఠమైన। గుబ్బలరీతి గలిగిన చన్నులయందు। కర్పూరము గుప్పి ముత్యపు హారములను గూర్చి దవిదేమి। అయారే। భళా। శశికిఁ . . . భావంబో। చంద్రునికి తారాప్రాప్తి। అ॥ తారతోసంగమము అనుకూలమనే తాత్పర్యమా అని అర్థము॥ శశిఅనేపేరు కర్పూరమునకును। తార అనే పేరు ముత్యములకు గలదుగనుక। యీ రెండు శుభ్రవస్తువులను। ఒక స్థలమున నుంచుట యుక్తము అనే భావమో। అని అర్థాంతరము॥ యీ రీతిని పలుకుచున్న లక్ష్మీదేవిని మెచ్చుచుండె। కాంచీపురీదేవుడు। అ॥ వరదరాజులు। సీనయ అనే పేరు కలిగిన బుధశ్రేష్ఠుండైన యీ కృతినాయకునకు చాలా ఆయున్సునున్న। దేహమునందు నిరోగతయును కలగజేసుగాక అని కృతిపతికి కృతికర్త ఆశీర్వచనము సేయుట.

End :

హంసయాన.—రాజమానమానరాజరాజరాజసన్ముఖాం
భోజభోజరాజనైజబోధబోధనస్తుత
త్క్ష్మాజనాభిరామరామచంద్రకల్పకల్పవి
భ్రాజికీర్తిభూషితాంగపంగవంగలాన్వయా.

టీ. రాజమాన మానరాజరాజ। రాజమాన। అ॥ ప్రకాశిస్తూనున్నటువంటి। మాన। అ॥ అభిమానమందు। రాజరాజ। అ॥ దుర్యోధనునితో సమానమైనవాడా। రాజసన్ముఖాంభోజ। చంద్రునితో సమానమైనటువంటి ముఖకమలము కలవాడా। భోజరాజనైజబోధబోధనస్తుతక్ష్మాజనాభిరామ। భోజుడనే పేరు కలిగినటువంటి రాజుయొక్క స్వకీయ

మైన జ్ఞానమువంటి జ్ఞానముకలుగుటచేతను స్తోత్రము చేయఁబడినటువంటి భూమియందలి జనములకు మనోహరమైనవాఁడా। రామచంద్ర కల్ప కల్పవిభ్రాజికీర్తిభూషితాంగవంగ । మనోహరుఁడైనటువంటి చంద్రుని తోడను సమానమైనటువంటిన్ని కల్పాంతముగా ప్రకాశిస్తూనున్నటు వంటి యశముచేతను అలంకరింపపడినటువంటి అంగరాజ్యము వంగరాజ్య మున్ను కలవాఁడా। వంగలాన్వయా। వంగల వంశమందు ఉత్పత్తికల వాఁడా॥ యీ తీరుగాను గ్రంథాంతమందు కవికృతినాయకుఁడైన సీన యను స్తుతిసేయుట అని అర్థము.

Colophon of the text:

గద్య. ఇది శ్రీజానకీరామచంద్ర చరణారవింద వందనకందళి తా నంద కందాళరామానుజ గురుచరణసేవాసమాసాదిత సాహితీవైభవ శేషముకృష్ణయార్యతనూభవ సుకవిజనవిధేయ వేంకటపతినామధేయ ప్రణీతంబైన శశాంకవిజయంబను మహాప్రబంధంబునందుఁబంచమాశ్వా సము.

(వి-వి.)—

సమగ్రము (మూఁడు సంపుటములు గలవు.) వ్రాఁత బాగుగాను న్నదిగాని తప్పులుగలవు. ఇది పత్రమున కొకవైపున మాత్రమే వ్రా యఁబడినది. రెండవ వైపున విశేషించి చిన్న చిన్నటిప్పణులును వ్రా యఁబడినవి. వ్యాద్యములగు ననేకపద్యములకు బ్రౌనుదొరగారాంగ్లేయ భాషాంతరీకరణమును వ్రాసియున్నారు. వ్రాసిన పుటల పంక్తుల నడు మనే వ్యాఖ్యానము చాలవఱకు సంస్కరింపఁబడియున్నది. మొదటి రెండు సంపుటములును ఆశ్వాసముల నడుమ వేఱుచేయ బడినవి.

ఇది నె 807 రున వర్ణింపఁబడిన గ్రంథమే గాని యిందుఁబ్రతి పద్యము క్రిందను వ్యాఖ్యానముకూడ వ్రాయఁబడియున్నది. అది వాడుకభాష లోనున్నది. వ్యాఖ్యానము విశేషించియుండవలసిన ఘట్టములందు మిక్కిలి తక్కువగానున్నది. అనావశ్యకమైన స్థలములందు మాత్రము విశేషించియున్నది.

దీని శుద్ధప్రతియగు నె 821 రు గ్రంథమున వ్యాఖ్యాతపేరు నరసిం హాచారియని బ్రౌను దొరగారు వ్రాసియున్నారు. ఈ వ్యాఖ్యానము మహాపండితుఁడగు జూలూరి యప్పయ్యచే సంస్కరింపఁబడినదట.

No. **820**. శశాంకవిజయము (చకోరీయవ్యాఖ్యాసహితము).

ŚAŚĀṄKAVIJAYAMU (CAKŌRĪYAVYĀKHYĀ SAHITAMU)

Substance, paper. Size, $11\frac{3}{8} \times 7$ inches. Pages, 194. Lines, 26 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old.

Incomplete. Breaks off abruptly from the 47th stanza in the third canto. Written on only one side of the paper. The commentary contains corrections and the corrections are interlined.

Same work as that described under No. 819 *ante*, but does not at all coincide with it in many places. It might possibly be that one of these two was re-cast with some alterations and corrections. But this Ms. seems to be an old one.

Beginning:

శా. శ్రీవిన్నాణపు గుబ్బచన్నుల నయారే గంబురా గుప్పి ము
క్తావల్లుల్ ఘటియించె దేమి శశికిన్ దారా ప్తియుక్తంబనే
భావంబో యని పల్కు కల్కిచెలి సంభాషించు కాంచీపురీ
దేవుం డీవుత సీనయార్యమణికిన్ దీర్ఘాయురారోగ్యముల్.

టీ. శ్రీవి . . . దేమి । అలంకారములనేర్పుగల గుబ్బలవంటి చన్నులయందు । భళీ । పచ్చకర్పూరము చల్లి ముత్తెపుసేర్లు వేస్తావేమి । శశి . . . వంబో । చంద్రునకు తార అనగా నక్షత్రములయొక్క సాంగత్యము అనుకూలమనే తాత్పర్యమా । కాక చంద్రునకు తారయొక్క సాంగత్యము అనుకూలమనే తాత్పర్యమా । అ । కర్పూరముచల్లిన గుబ్బ చంటికిన్ని చంద్రునకున్ను పోలికె । ముత్తెపు సేర్లకున్ను నక్షత్రములకున్ను పోలికె । అని భావం । యని . . . . . గ్యముల్ । యీలాగున పలికేటి లక్ష్మీదేవిని మెచ్చేటి కంచి వరదరాజస్వామి సీనయ అనే పేరుగల బుధశ్రేష్ఠునకు విస్తారపు బ్రతుకున్ను నిరోగమున్ను యిచ్చుగాక । అని యీకృతిపతియైన సీనయ్యకు కవిచేసిన ఆశీర్వచనము.

End:

తే. కమలగర్భాదుల జయించు కలికిజంఘ
లాత్మరాశిగ మకరంబు నరసి ప్రోచె
స్వజనసంరక్షణైకతత్పరుల కెందు
నెదుటిమందాధికారత నెంచనేల.

(వి-వి.)—

అసమగ్రము. తృతీయాశ్వాసము 47 వ పద్యమువఱకుఁ గలదు. పత్రమున కొకవైపున మాత్రమే వ్రాఁత కలదు. వ్రాఁత బాగుగానున్న

దిగాని తప్పులు మాత్రము లేకపోలేదు. వ్యాఖ్యానము ప్రతి పద్యము క్రిందను వ్రాయఁబడియున్నది; అది యొకరొకరిడ వ్రాఁత పుటల పంక్తుల నడుమనే సంస్కరింపఁబడినది.

ఇది నెం 819 రున వర్ణింపఁబడిన గ్రంథమే కాని యనేక స్థలములం దీ రెండును భిన్నముగా నున్నవి. వీనిలో నేదే నొకటి రెండవదాని ననుసరించి మార్చివ్రాసిన వ్రాఁతయై యుండవలయును. ఈ రెండిటిలోఁ జూపులకీ పుస్తకమే ప్రాఁతదిగా నున్నది.

No. 821. శశాంకవిజయము (చకోరీయవ్యాఖ్యానసహితము).

ŚAŚĀṄKAVIJAYAMU WITH THE COMMENTARY CAKŌRĪYA.

Substance, paper. Size, $12\frac{5}{8} \times 7\frac{3}{4}$ inches. Pages, 602. Lines, 23 on a page. Character, Telugu. Condition, almost injured. Appearance, old.

Wants the introductory portion; otherwise complete. Misbound. Pages numbered 11—22 should have been placed between the pages 34 and 35. The handwriting is very neat and good but not free from mistakes.

Same work as that described under No. 819 *ante*.

The following note of the late Mr. C. P. Brown is found on the fly-leaf of the volume :—

"The Adventures of Tara : or Stella and the Genius."

a celebrated fairy-tale, written in Telugu verse and illustrated with a commentary composed under the directions of C. P. Brown, by the learned Narasimhachari in the year A.D. 1828. In the present copy the voluminous dedication, preface, etc., are omitted—1843.

(వి-వి.)—

అసమగ్రము (గ్రంథపరిపూర్తి కవతారికమాత్రము కొఱఁత). సంపుటీకరణము సరిగా లేదు. 11 మొదలు 22 వరకు సంఖ్యలుగల పత్రములు 34, 35 సంఖ్యలుగల పత్రముల నడుమ నుండవలసినవి. వ్రాఁత చక్కఁగా నున్నదిగాని తప్పులుమాత్రము లేకపోలేదు.

ఇది నెం 819 రున వర్ణింపఁబడిన గ్రంథ మగుటయే కాక దాని శుద్ధప్రతియై యున్నది.

ఈ పుస్తకము మొదట బ్రౌను దొరగారు వ్రాసిన పీఠికవలన వ్యాఖ్యాత పేరు నరసింహాచారియని తెలియవచ్చును.

No. 822. శశాంకవిజయము (తారకవ్యాఖ్యానసహితము).
ŚAŚĀṄKAVIJAYAMU WITH THE COMMENTARY TĀRAKA.

Substance, paper. Size, 13¼ × 8¾ inches. Pages, 734. Lines, 23 on a page.
Character, Telugu. Condition, almost injured. Appearance, old.

The handwriting is bad and full of mistakes. Corrections are interlined in the commentary throughout the Ms.

Complete.

Text is the same as and the commentary is similar to that described under No. 819 *ante*. As a matter of fact the commentary contained in this Ms. though called by a different name "Tārakamu" is only an improvement of the commentary called Cakōrīya and not a different one altogether.

The following note of Mr. C. P. Brown appears on the fly-leaf of the MS. :—

"తారాశశాంక విజయము
TĀRAŚAŚĀNCA VIJAYAM
or
Adventures of Venus and Adonis
a celebrated Telugu poem."

This is a new edition of the poem. The commentary was written in the year 1827. And in 1853 it was thoroughly revised. Hence the corrections made in every page.

The present volume contains the learned Editor's final corrections.

The comment is named తారకం.

Beginning:

శా. శ్రీవిన్నాణపు గుబ్బచన్నుల నయారే గంబురా గుప్పి ము
క్తావల్లుల్ ఘటియించె దేమి శశికిన్ దారార్తి యుక్తంబనే
భావంబో యని పలుక కల్కిచెలి సంభావించు కాంచీపురీ
దేవుం డీవుత సీనయార్యమణికిన్ దీర్ఘాయు రారోగ్యముల్.

టీ. శ్రీ—న్నుల । శ్రీ । కాంతిచేత । విన్నాణపు । శ్రేష్ఠములైన । గుబ్బచన్నులన్ । నక్షత్రువలయిన స్తనములయందు । గంబురాగుప్పి । పచ్చ కర్పూరము నలది । ముక్తావల్లుల్ । తీగెలవంటి ముత్యాల హారములను । ఘటియించె దేమి । కూర్చెదవేమి । అయారే । భళా । శశికిన్ । చంద్రునికి । తారార్తి । నక్షత్రములతో గూడుట । యుక్తంబనే భావంబో । తగినదేసని తాత్పర్యమా అని అర్థము॥ ని॥ ఘనసారశ్చంద్రసంజ్ఞః । అని యమరము కద్ది గనక శశి అనగా చంద్రుడున్నూ కర్పూరమున్నూ ।

తార అనగా నక్షత్రములున్ను ముత్యాలున్ను అర్థము గనుక । శశికిఁ దారాప్తి యుక్తంబనే భావంబో । కర్పూరమునకు ముత్యాలతో కూడుట తగినదేను అని తాత్పర్యమా అని భావము । చంద్రునికి బృహస్పతి భార్యయైన తారతో గూడుట తగినదేనని అభిప్రాయమా । అని అర్థాంతరమున్ను తోచుచున్నది । అని పలుకఁ కల్మిచెలిఁ । ఈ ప్రకారము చెప్పుచున్న లక్ష్మీదేవిని । సంభా—వుండు । సంభావించు । సంభావింపుచుండే కాంచీపురి దేవుండు । కాంచీపట్టణాధిపతియైన వరదరాజస్వామి । సీనయార్యమణికిఁ । సీనయ అనే పేరుగల బుధశ్రేష్ఠుడైన యీ కృతినాయకునికి । చాలా ఆయుస్సునున్ను వ్యాధి లేకపోవుటనున్ను । ఈవుతఁ । కలుగజేసుగాక అని కృతిపతికి కృతికర్త ఆశీర్వదించుట॥ శ్లో॥ అర్థతశ్శబ్దతో వాపి మనకాఁ-వ్యార్థసూచనం॥ అన్న వచనరీత్యా శశికిం దారాప్తి యన్నందున కావ్యార్థము సూచింపుచున్నదని తెలియవలెను.

End:

సుగంధి. రాజమానమానరాజ రాజరాజసన్ముఖాం
భోజభోజరాజనైజబోధబోధనస్తుత
క్ష్మాజనాభిరామరామ చంద్రకల్పకల్పవి
భ్రాజికీర్తిభూషితాంగవంగ వంగలాన్వయా.

టీ. రా . . . జరాజమాన । ప్రకాశిస్తూవుండే । మాన । . . . . . . । రాజరాజ । దుర్యోధనుని వంటివాడా । రాజరాజనగా కుబేరుడున్ను అర్థము గనుక కుబేరునివంటి వాడని చెప్పవచ్చును । సన్ము— జ । సత్ । శ్రేష్ఠమైన । ముఖాంభోజ । కమలమువంటి వదనము కలవాడా । భో—త । భోజరాజ । భోజరాజువలెనే । నైజ । స్వకీయమైన ! బోధ । జ్ఞానముయొక్కఁ । బోధన । తెలియచేసుటచేతను । స్తుత । నుతింపబడినవాడా । అనగా భోజరాజు తన ముఖమును చూచేవారికెట్లు తన కవిత్వజ్ఞానమువంటి కవిత్వజ్ఞానము కలిగేటట్టు చేయుచున్నాడో అట్లు యీ వంగల సీనయ్య తన్ను చూచేవారికి తనజ్ఞానమువంటి జ్ఞానమును కలుగచేసేవాడనుట । క్ష్మా . . మ । క్ష్మాజన । భూలోకమందుండే మానవులలోపలను । అభిరామ । ఒప్పుచుండేవాడా । రామచంద్ర కల్పకల్ప విభ్రాజికీర్తి భూషితాంగవంగ । రామ ఒప్పుచున్న । చంద్ర । ఇందువుతోడను । కల్ప । సమానమైన । కల్పవిభ్రాజి । బ్రహ్మకల్పపర్యంతము ప్రకాశించుచున్న । అనగా బ్రహ్మకల్ప పర్యంతము వుండేదనుట । కీర్తి । యశస్సుచేతను । భూషిత । అలంకరింపఁబడిన । అంగవంగ । అంగదేశములు వంగదేశములు కలవాడా । వంగలాన్వయా । వంగలవంశమందు

పుట్టినవాఁడా । రామచంద్రకల్ప అని వేరే పదముచేసి । రామస్వామితో సమానుఁడైన వాఁడనిన్ని చెప్పవచ్చును । ఈ పద్యార్థము కృతిపతి వర్ణన॥

Colophon of the text.

గద్య. ఇది శ్రీజానకీ రామచంద్ర చరణారవిందవందన కందళితానంద కందాళరామానుజగురుచరణసేవాసమాసాదితసాహితీ వైభవ శేషము కృష్ణయార్యతనూభవ సుకవిజనవిధేయ వేంకటపతి నామధేయ ప్రణీతంబైన శశాంకవిజయంబను మహాప్రబంధంబునందుఁ బంచమాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత చక్కనిది గాదు. తప్పు లున్నవి. దిద్దుబాట్లు ఎడనెడఁ గలవు.

ఇది నెం. 819 రు వర్ణితమయిన గ్రంథమును బోలియున్నది. బ్రౌను దొరగారు దీనికి ' తారక ' యని పేరిడిరి. ఇది చకోరీయ వాఖ్య మీఁది సంస్కార మనఁదగియున్నది.

No. 823. శశాంకవిజయశబ్దసూచిక.

ŚAŚĀṄKAVIJAYAŚABDASŪCIKA.

Substance, paper. Size, $11\frac{1}{4} \times 6\frac{3}{4}$ inches. Pages, 855. Lines, 19 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old.

Complete.

An alphabetical list of the words used in Śaśāṅkavijayamu described under No. 807 *ante*. The number of the verse and the canto where the word occurs are also marked opposite to each and every word. At the end it is noted in Telugu that this index was prepared in the year 1830 A.D. at Masulipatam under instructions from Mr. C. P. Brown. It is also stated that four men were engaged to compile this concordance which was completed in four months.

The handwriting is good but not free from mistakes.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత బాగుగానున్నదిగాని తప్పులు లేకపోలేదు.

నె 807 రున వర్ణింపఁబడిన శశాంకవిజయమునందుఁ బ్రయుక్తములగు పదములిందు వర్ణానుక్రమణికగాఁ వ్రాయఁబడియున్నవి. ఆ పదము లేయాశ్వాసమున నెన్నవ పద్యమునఁ గలవో యదియును చెప్పఁబడి యున్నది

"ఈ తారాశశాంకమునుగురించ్చిన సూచిక మహారాజరాజశ్రీ బ్రౌణ్ దొరగారి హుకుం ప్రకారం మచిలీపట్నమందు ఆ ౧౮ ౩౦ సంవత్సరంలో యిది కుదిరించెటందుకుగాను నలుగురి మనుష్యులుకు నాలుగు మాసములు తగిలి వున్నది." అని గ్రంథాంతమందుఁ గలదు.

Beginning:

అంక-అవతారిక—౯౪, పం ౨౦.
అంకము—పం. ౧౨౪, అంకమున—ప్ర. ౪౫.
అంకమా—తృ. ౧౨౬.
అంకస్థితి—చ ౧౪౯.
అంకిత—పం. ౧౧౫, అవ. ౯౪, ము—పం. ౩.
అంకుని—ద్వి. ౫౩.
అంకురం—ద్వి. ౩౩, చ. ౧౫౪.
అంకురశ్—పం. ౧౧౫.
అంకుశ—అవ. ౯౬.
అంకుశంబు—పం. ౧౩౬.
అంగ—ద్వి, ౫౯, చ. ౧౩౮.
అంగక—పం ౧౨౬.
అంగకలనా—అవ ౧౨.
అంగజ—ద్వి. ౭౮-౧౧౬, తృ. ౧౧౪-౧౪౫, చ. ౫౬-౨౨౮.
అంగజకేళి—చ ౧౪౮.

End:

హొంబట్టు—చ. ౨౦౨.
హొసన్నడాల్—చ. ౯౦.
హొయలు—తృ. ౮౨.
హోయలుగా—తృ. ౧౫.
హోమ—పం. ౧౬౧.
హోమం—పం. ౧౮౯.
హోత్రం—పం. ౨౦౬.
హోదు—చ. ౮౭.
హోసు—తృ. ౪౧, చ. ౭౦.

No. 824. శశాంకవిజయశబ్దసూచిక.

ŚAŚĀṄKAVIJAYAŚABDASŪCIKA.

Substance, paper. Size, $11\frac{3}{4} \times 7\frac{5}{8}$ inches. Pages, 258. Lines, 30 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, old.

Complete.

Same work as that described under the previous number. The handwriting is neat and good but not entirely free from mistakes.

(వి.వి.)—

సమగ్రము. వ్రాఁత మిక్కిలి చక్కఁగా నున్నది. తప్పులు మాత్రము బొత్తిగా లేకపోలేదు.

ఇది నె 822 రున వర్ణింపఁబడిన గ్రంథమే. దానికిది శుద్ధప్రతి.

No. 825. శివమృగయావిలాసము.

ŚIVAMṚGAYĀVILĀSAMU.

Substance, palm-leaf. Size, $15 \times 1\frac{5}{8}$ inches. Pages, 24. Lines, 6 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old.

Complete.

A Prabandha in one Āśvāsa describing the amours of Śiva in the course of his hunting expedition in the Dāruvana. The author Raṅgadhāmamantri was the son of Nārāyaṇapa and grandson of Śaṅkaramantri of Kāśyapagōtra and of Haryaparāju family.

Though the work is complete, the first canto only is readable ; the latter portion of the Ms. is injured and many leaves are eaten away by moths.

Beginning :

క. శ్రీరమణీ వాణీగిరి
జారమణీ కలితవత్స సమ్ముఖవపులన్
సారజగదవనభవలయ
కారణుల నుతింతుశౌరి కంబుజభవులన్.

* * * *

సీ. శ్రీఁజెఁదుహర్యపరాజవంశాంభోధి
చంద్రుఁడౌమల్లప సచివుఁ డనఘుఁ
డతనికిఁ గేశవాంబాంగన కతులిత
ప్రీతి జన్మించి విఖ్యాతులైరి

శంకరపామాత్యు చంద్రుండు విశ్వప
తియు నర్సపాఖ్యుండు ధీరుఁడైన
కామనమంత్రియు ఘనుఁడు కృష్ణపమంత్రి
వారిలోఁ బెద్ద వరగుణుండు
శంకరామాత్యుఁ డాతనిసతియు గుణక
దంబ సుజనాంబ నారాయణాంబ కాత్మ
జన్ములగు నారపాఖ్యుండు స్వామిలక్ష్మీ
నారప యనంగ వెలసిరి వారిలోన.

గీ. అగ్రభవుఁడగు నారాయణాఖ్యునకును
శాయమాంబకు సుతుఁడనై జగతిఁ బుట్టి
తదిమొదలు మంత్రియుండనై ధ్యానపరత
భక్తిఁ దగు రంగశాయి శ్రీ . . . యి.

End:

మాలిని. సరసిజదళనేత్రా స్వర్గరాడబ్జమిత్రా
శరదరనిభగాత్రా చంద్రసూర్యాగ్నినేత్రా
సురమునినుతిపాత్రా శుంభదైతేయజైత్రా
ద్విరసనకటిసూత్రా దివ్యగంగాకళత్రా !

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత చక్కనిది. తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథపాతములు గలవు.

శివుని దారువన విహారము, దానఁజేసి గౌరీదేవికి నీర్ష్య, మరల వారి యానుకూల్యము, నేకాశ్వాస ప్రబంధముగా నిట్లు హర్యపరాజు-రంగధామకవి రచియించెను. ఇతర విషయముల కుదాహృత పద్యములఁ జూడనగును.

Colophon:

ఇది శ్రీమద్ధరణీనందనీరమణీమణీరమణచరణాంభోజసేవాలబ్ధకవిత్వ పవిత్ర శ్రీమద్ధర్యపరాజవంశాంభోధిరాకైరవమిత్ర కాశ్యపగోత్ర శంకరమంత్రిరాట్పౌత్ర నారాయణపపుత్రాభిరామ శ్రీమద్రంగధామమంత్రి నామ ప్రణీతంబైన శివ (మృగయా) విలాసంబను మృగయావినోదార్థంబునందు సర్వంబు నేకాశ్వాసము.

No. **826.** శివలీలావిలాసము.

ŚIVALĪLĀVILĀSAMU.

Substance, paper. Size, $12\frac{5}{8} \times 7\frac{3}{4}$ inches. Pages, 63. Lines, 27 on a page. Character, Telugu. Condition, fair, written on only one side of the paper. Appearance, old. Mode of writing, good but full of mistakes.

Begins on fol. 120 *b*. The other work herein is Sāraṅgadhara caritra. Foll. 1 a-117 b.

Complete.

An original poem in 2 Āśvāsas describing the story of the marriage of Gaṅgā with Śiva. The author Timmakavi of Kūcimañci has dedicated this work to God Kukkuṭēśvara of Pithapuram as in the case of his ten other works, viz.,(1) Rukmiṇīpariṇaya, (2) Siṁhācalamāhātmyamu, (3) Nīlāsundarīpariṇayamu, (4) Rājaśēkharavilāsamu, (5) Accatenugurāmāyaṇamu, (6) Sāraṅgadharacaritra, (7) Saptasāgaramāhātmyamu, (8) Rasikajanamanōbhirāmamu, (9) Lakṣaṇasārasaṅgrahamu and (10) Sarpapuramāhātmyamu.

The author was the son of Gaṅganāmātya of Kauṇḍinyagōtra and pupil of Dendulūri Liṅganārādhya. The work is stated to have been written in 31 days in the year Dhātu corresponding to the Śaka year 1678. In a note of Mr. C. P. Brown the corresponding English year is given as 1756 A.D.

Beginning:

ఉ. శ్రీనగజాఘనస్తనవిస్ఫురత్వరసంకుమద్దైణనాభిపం
కానిశవాసితస్ఫుటభుజాంతరుఁ డిందు సుధాపయస్సదృ
గ్భాసుతకీర్తి పీఠపురకుక్కుట లింగమహాప్రభుం డశే
షానతభక్తపాలనపరాయణుఁ డిచ్చు మాకభీష్టముల్.

* * * *

సీ. కౌండిన్యగోత్ర విఖ్యాతుఁడఁ గూచిమం
చ్యన్వయాంభోధినీహారకరుఁడ
గంగనమంత్రి శేఖరునకు సంగనా
మణియగు లచ్చమాంబకును సుతుఁడ
బహు కావ్య నిర్మాణబంధురప్రతిభుఁడఁ
గుక్కుటేశ్వరకృపాంకూరలబ్ధ
సతటవిద్యామహాసామ్రాజ్యభారధౌ
రేయుఁడ బుధజనప్రియ చరితుఁడ

పండులురి లింగనారాధ్య దేశికేంద్ర
దత్త మాహేశ్వరాచారవృత్తిరతుండఁ
గందరాడఘు గ్రామ మందిరుండను
దిమ్మకవి చంద్రుండను జగద్వినుతయశుండ ॥

వ. మఱియును,

సీ. ప్రౌఢిమై రుక్మిణీ పరిణయంబును సింహా
శైలమహాత్మ్యంబు నీలపెండ్లి
కథయును రాజశేఖర విలాసంబును
నచ్చతెనుంగు రామాయణంబు
సారంగధరనరేశ్వర చరిత్రంబు స
ప్తార్ణవసంగ మాహాత్మ్యకంబు
రసికజనమనోభిరామంబు లక్ష్మణ
సార సంగ్రహము సర్వపురస
మంచిత క్షేత్రకథనంబు మఱియుఁ బెక్కు
శతకదండక సత్కృతుల్ ప్రతిభగూర్చి
యొల్లమలరారఁ బార్వతీవల్లభునకు
భక్తినర్పణచేసిన భవ్యమతిని.

వ. ఇట్టి నేను మదభీష్టదైవతంబైన కుక్కుటేశ్వర శ్రీమన్మహా దేవునకు నంకితంబుగా మఱియు నొకట ప్రబంధంబు రచియింపం దొడంగి.

* * * *

క. పురదైతేయస్మయసం
హరునకు హరునకు నిరంతరాత్యంతదయా
పరునకుఁ బీఠపురీ మం
దిరునకు శ్రీకుక్కుటేశ దేవవరునకున్.

వ. సమర్పణంబుగా నా రచియింపంబూనిన శివలీలావిలాసంబను శృంగారరసప్రబంధంబునకుం గథావిధానం బెట్టిదనిన.

End :

తే. అనుచు భీష్ముండు పాండుపుత్రునకు గంగ
కథ యెఱింగింపనలరి యాపృథుబలుండు

నిటలలోచనుఁ దలఁపున నిలిపి మ్రొక్కి
యతితరామోదహృదయుఁడై యలరుచుండె.

తే. శాలివాహనశకవర్షసంఖ్యవసున
గాంగ శశిసంజ్ఞ నలరు ధాత్రబ్దమునను
దగరచించిన యీకృతి ధరణియందు
నాసుధాకరతారార్కమగుచునుండు.

క. వినుఁ డీకృతి ముప్పదియొక
దినమునకుఁ జెప్పినాఁడ దేవునియానె(నన్)
జనులెన్నఁ గుక్కుటేశ్వరు
ఘనకరుణాదృష్టివలనఁ గవివరులారా.

* * * *

మాలిని. ప్రముదితమునిజాలా భక్తలోకానుపాలా
శమనమదవిభంగా చారుగంగోత్తమాంగా
ప్రమథగణసనాథా పార్వతీప్రాణనాథా
కుముదహితకలాపా కుక్కుటాధీశరూపా.

Colophon:

గద్య. ఇది శ్రీమత్కుక్కుటేశ్వర కరుణాకటాక్షనిరీక్షణసంలబ్ధ సరసకవితాసామ్రాజ్యధురంధర ఘనయశోబంధుర కౌండిన్యసగోత్ర పవిత్ర కూచిమంచి గంగనామాత్య పుత్ర సకల సంస్కృతాంధ్ర లక్షణ కళాకౌశలాభిరామ తిమ్మకవిసార్వభౌమ ప్రణీతంబైన శివలీలావిలాసం బను శృంగారరసప్రబంధంబునందు సర్వంబును ద్వితీయాశ్వాసము.

(వి-వి.)—

వ్రాఁత మంచిది. కాగిదమున కొక ప్రక్కమాత్రమే వ్రాఁతకలదు. తప్పులున్నవి. శైథిల్యము గలదు. గ్రంథపాతములు లేవు.

రెండాశ్వాసముల యీప్రబంధమున శివుఁడు గంగను బెండ్లాడు కథ వర్ణితమైనది. పీఠికాపుర కుక్కుటేశ్వరాంకితముగా కూచిమంచి తిమ్మకవి దీనిని ముప్పదియొక్క దినమునకు రచియించెను. దీని రచనా కాలము శక ౧౬౭౮ కి సరియగు ధాత సంవత్సరము. గ్రంథకర్తను గూర్చియు నాతని గ్రంథములఁగూర్చియు నుదాహృత గ్రంథభాగమున నుండి విశేషము లెఱుఁగనగును.

No. 827. శివలీలావిలాసము.

ŚIVALĪLĀVILĀSAMU.

Substance, palm-leaf. Size, 17$\frac{5}{8}$ × 1$\frac{3}{8}$ inches. Pages, 41. Lines, 7 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Complete.

Same work as the above.

The scribe adds—

"ప్రమోదూతనామ సంవ్వత్సర ఫాల్గుణ బ X శు సగ్ర పెదపిల్లి లింగప్పకు కుంద్దూరి పరవతాలు బోల్లాజు చిట్టాయ ప్రతినివుంన్న క్రమాసను . . వ్రాశియిచ్చెను."

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత చకగ్రనిది. తప్పు లున్నవి. శైథిల్యము గలదు. కొంచెము పురుగు తినినది.

పూర్వమువోలె.

No. 828. శివలీలావిలాసము.

ŚIVALĪLĀVILĀSAMU.

Substance, palm-leaf. Size, 13$\frac{1}{2}$ × 1$\frac{3}{8}$ inches. Pages, 7. Lines, 5 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, bad and full of mistakes.

Begins on fol. 1*a*. The other work here inis Basavapurāṇamu Foll. 5*a*—14*b*.

Fragmentary.

Same work as that described above.

(వి-వి.)—

అసమగ్రము. ఆదినుండియుఁ గలదుగాని అల్పభాగమే. వ్రాంత మంచిదిగాదు. తప్పు లున్నవి.

పూర్వమువోలె.

No. 829. శివలీలావిలాసము.

ŚIVALĪLĀVILĀSAMU.

Substance, palm-leaf. Size, 16 × 1$\frac{3}{8}$ inches. Pages, 68. Lines, 6 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Complete.

Same work as the above.

The scribe adds :—

"ప్రమోదూతనామ సం॥ మార్గశిర బ ౧౧ సోమవారాన గంగా పాత్రుని(భా ?) చాగంటి మాచెటి సర్వేశలింగానుకు వ్రాశియిచ్చిన గంగ్గావివాహము."

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత యొకమాదిరిగా నున్నదిగాని నిర్దుష్టముగాదు. శైథిల్యము గలదు.

పూర్వము వోలె.

No. **830.** శుకరంభాసంవాదము.

ŚUKARAMBHĀSAṀVĀDAMU.

Substance, palm-leaf. Size, 15⅓ × 1¼ inches. Pages, 30. Lines, 4 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, old. Mode of writing, fair but full of mistakes.

Wants the beginning and end.

A short Prabandha narrating the conversation that took place between the sage Śuka and Rambhā, a celestial nymph of surpassing beauty in the paradise of Indra when she was sent by him to spoil the penance of Śuka. The name of the author is not given.

Beginning:

వ. అనిన శుకరంభాసంవాదంబును మహాప్రబంధంబును బ్రహ్మ నారదునకుఁ జెప్పిన తెఱంగు సద్గురుండు ప్రియశిష్యునికి వినుపించు మనిన విన్నవించెద మఱియు శుకరంభాసంవాదమునకుం గథాక్రమం బెట్టిదనిన.

సీ. శ్రీగురుమూర్తి రాజీవాక్ష నా(యొ ?)క కథ
చెప్పెద వినవయ్య చిత్తగింపు(చి ?)
హరిమాయ నంటక ధరలోన నా (శు?) కయోగి
తపము చేసిన వజ్రధరుఁడు బెగడి
చెల్లఁబోయిని(యి?)ఁక నేమి సేయుదునని మది
పశ్చాత్తపంబునఁబడియె లెస్స
చింతించి మూర్ఛిల్లి యంతలో (న?) . . దెలిసి
యాత్మలోపల మాటలాడుకొనుచు

తెలివితెచ్చుకొ తలవన్న తోఁజెప్పి(?)
రంభ నిపుడు వేగ రమ్మటంచు
నవ్వనప్పుడేగ పరగున నేతెంచి
సకియఁ బిలిచిరపుడు సరభసమున.

End :

వ. మఱియు రంభ లేచి శుకయోగి దివ్యశ్రీపాదపద్మంబులకుఁ జేతులెత్తి మ్రొక్కి యంజలిచేసి రంభ ఖిన్నురాలై తమ బ్రహ్మపట్ట(ణ?)ంబునకు నేగెనపుడు.

క. ఈకథ చదివిన వ్రాసినఁ
ప్రాకటముగ విన్నఁ గన్న భావజ్ఞులకున్
ఏకమహోన్నత మొందుచు
శ్రీకంఠుని కరుణ గల్గి చిరజీవి తఁడౌ

The following note of the scribe appears at the close of the Ms.—

" . . . కాకరపర్తి ఆదినారాయణమూర్తి వ్రాశె వుప్పలపాటి పద్మనాభుడు కొమారుడు శిరంజీవులయిన శంకరరాజుకి యిస్తిని."

(వి-వి.)—

అవతారిక లేదు. గద్యము లేదు. వ్రాంతమంచిది. తప్పులు హెచ్చు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

ఈలఘు ప్రబంధమున నస్ఖలిత బ్రహ్మచారియగు శుకయోగికిని, అతని తపము భంగము చేయుటకై యింద్రుఁ డంపిన దేవవేశ్యయగు రంభకును జరగిన సంవాదము గలదు. కర్త యెవరో తెలియదు.

No. 831. శుకరంభాసంవాదము.
ŚUKARAMBHĀSAṀVĀDAMU.

Substance, palm-leaf. Size, 15 × 1⅜ inches. Pages, 12. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes. The leaves are not in order.

Incomplete and imperfect.

Same work as that described above.

(వి-వి.)—

అసమగ్రము అవతారికా గద్యములు లేవు. గ్రంథపాతములు గలవు. ఆకు లొకటికొకటి సంబంధము లేకుండ నున్నవి. మొదటి

యాంకులోని గ్రంథమే తిరిగి రెండవయాంకున నున్నది. వ్రాంత యొక తరబడిగా నున్నదిగాని నిర్దుష్టముగాదు.

పూర్వము వోలె.

No. **832**. శుకరంభాసంవాదము.

ŚUKARAMBHĀSAṀVĀDAMU.

Substance, palm-leaf. Size, 14¾ × 1⅜ inches. Pages, 21. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Wants the beginning and end.

Same work as that described under No. 831 *ante*.

The last three pages of the Ms. contain some stray verses both in Telugu and Sanskrit.

(వి-వి.)—

అవతరణిక లేదు. గద్యము లేదు. కథపట్టుమాత్రము, సమగ్రముగాం గలదు. వ్రాంత యొకమాదిరిగా నున్నది. తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథపాతములు కొలందిగాం గలవు.

పూర్వము వోలె.

కడపటి మూండు పుటలలో శ్రీరామస్తుతి శ్లోకములు తెల్గు విడిపద్యములు గలవు.

అవతారికయూ నంకనాదికములును గణింపవు ఫలశ్రుతి పద్యము కూడ నిందు లేదు. పుస్తకశైథిల్యమువలని గ్రంథపాతములు గలవు. వ్రాంత యొకతరబడిగా నున్నదిగాని నిర్దుష్టముగాదు.

కడపటి మూండుపుటలమీందను సంస్కృతాంధ్రభాషల విడి పద్యములు కొన్ని గలవు.

No. **833**. శుకసప్తతి.

ŚUKASAPTATI.

Substance, paper. Size, 115 × 7⅞ inches. Pages, 353. Lines, 23 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Wants the introductory portion and breaks off in the fourth Āśvāsa.

Seventy stories dealing with Nīti and Śṛṅgāra. The author Pālavēkari Kadirīpati was the son of Kariyamāṇikyanṛpa of Tāḍigōḷḷa and was a devotee of Nṛsiṁhasvāmi worshipped at Kadiri (Khādri) in the Anantapur district. The work is dedicated to God Rāmacandra.

As the Ms. under notice does not contain the introductory portion, it is not possible to give any further information about the author. At the end of the Ms. 27 pages give an index of the stories with their corresponding page number.

Beginning:

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నాయొనర్పం బూనిన శుక సప్తతియను మహాప్రబంధమునకుఁ గథాక్రమం బెట్టిదనిన

* * * *

క. శ్రీరామాంకధరాజా
తారామవసంత సంతతామితవిభవా
దారా మాధుర్యవచో
ధారామార్తాండధామ దశరథరామా.

తే. అవధరింపుము సకల రాజాధిరాజ
నతపదాంభోజుఁ డగు ధర్మనందనునకు
సకలవైదికలౌకికాచారవిహిత
హితకథారమ్యుఁ డగు ధౌమ్యుఁ డిట్లు లనియె.

(Canto 1 beginning.)

End:

తే. అప్పు డన్నాతి యేరీతి నాత్మమాన
భంగ మాచ్ఛాదితంబు సేయంగవలయు
ననఁ బ్రభావతి నన్నేమి యడిగె దవలి
కథ యొఱింగింపు మనిన శుకంబు పలికె.

* * * *

క. అని పలుకు దానిమాటలు
విని నిశ్చయ మని తలంచె విభుఁ డోపద్మా
నన యంత నేర్పుగలిగినఁ
జనవచ్చు నటంచుఁ గీరచంద్రుఁడు పలికెఁ.

Colophon:

(Taken from the end of the 3rd canto.)

గద్య. ఇది శ్రీమత్కాదిరి (ఖాద్రి)నృసింహకరుణాకటాక్షవీక్షణసమాగతకవితాధార(క)పాలవేకరికులకలశాంభోనిధిసుధాకరతాడిగోళ్ల క(ర్య)

రియమాణిక్యనృపహర్యక్ష పౌత్ర పవిత్రచరిత్ర కదురధరామండలాఖండల పుత్ర విద్వత్కవిరక్షణానుసంధాయక ఖదిరీపతినాయక ప్రణీతంబైన శుకసప్తతియను మహాప్రబంధమునందు ద్వితీయాశ్వాసము.

(వి.వి.)—

అసమగ్రము. మూఁడాశ్వాసములు సమగ్రముగాఁ గలవు. నాల్గవ యాశ్వాసమునఁ గొంతగలదు. అవతరణిక లేదు. వ్రాఁత చక్కనిది. తప్పు లంతగా లేవు. శైథిల్యము గలదు. పుస్తకమున సగపాలు కాగితములు పొట్టిపోయినవి. గ్రంథపాతములు లేవు.

నీతి శృంగారభరితములైన కథలు డెబ్బది యీ ప్రబంధమున వర్ణితములయి యుండును. ఈ ప్రతి యసమగ్రముగాన యిందుఁ గొన్నియే కలవు. భర్త ప్రవాస మరిగియుండఁగా, నొక వైశ్యకాంత పరపురుషాసక్తికై పోవఁజూచుటయు, పెంపుడు చిలుక యొక్కొక రాత్రి యొక్కొక కథ చెప్పి, భర్త తిరిగివచ్చుదాఁక నామె దుర్వాంఛను సాగనీయక నీతి గఱపుటయు నీకథలందుఁ గాననగును. కాని, కథలెల్ల శృంగారమయములు. రసోత్తరమయిన యీకథాప్రబంధమును రచించిన కవీశ్వరుఁడు పాలవేకరి కదిరీపతి. తాడిగోళ్ల కరియమాణిక్య నృపుని పౌత్రుఁడు. కదిరి నృపాలుని పుత్త్రుఁడు. కదిరి నృసింహస్వామి భక్తుఁడు. కదిరి నేఁడు అనంతపుర మండలమునఁ గలదు. ఈ గ్రంథము శ్రీరామచంద్రమూర్తి కంకితము. కృత్యవతరణిక లేదు గాన యింతకంటె విశేషము తెలియఁగరాదు.

గ్రంథాంతమున 27 పుటలలో కథల విషయసూచి, పుటసంఖ్యతోఁ గలదు.

No. **834.** శుకసప్తతి.

ŚUKAŚAPTATI.

Substance, palm-leaf. Size, $16\frac{7}{8} \times 1\frac{1}{8}$ inches. Pages, 346. Lines, 4 to 8 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Wants the introductory portion and a small portion at the end of the work ; otherwise complete.

Same work as the above.

The following note appears on a paper fastened on the outer leaf of the Ms.:—

"This contains stories that are not in the edition prepared in 1832, 1839."

End:

చ. అనుటయు సంతసించి వసుధాధిపునిఁ గని చిలుక వలుకు నో
యనుపమశౌర్య! నే శుకమహర్షివరేణ్యుఁడ నీ ప్రభావతీ
వనరుహగంధి ప్రాక్తన భవంబున మమ్ము భజించియుండె నా
నెనరున సంధిలంగ నఁగ నేఁ జనుదెంచితి నీశుకాకృతిన్.

ఉ. వచ్చి ప్రభావతీ వికచవారిజలోచన మమ్ముఁ గొల్వ నే
నిచ్చ రహించు వేళ జగతీశకులార్ణవపూర్ణచంద్ర! నీ
వచ్చుపుఁ బ్రేమ నన్ బిలువ నంపుట కెద్ది కతంబు తెల్పవే
మచ్చిక నన్న యన్నృప కుమారకుఁ డత్యనురాగవైఖరిన్.

* * * *

సీ. కాకుత్థ్సకులుఁడై సకల నృపుల్ తనుఁ గొల్వ
రఘుఁడే జగద్ధిత రచన నొందె.
పడరాని యిడుమలఁబడియుఁ బొంకు నెఱుంగ
కల హరిశ్చంద్రుండే . . . . .

* * * *

(వి-వి.)—

అవతరణిక, అవసాన భాగమునఁ గొంచెము భాగము కొఱంత గాఁ దక్కిన గ్రంథమెల్లఁ గలదు. ఇందు ఆశ్వాసబంధము గానరాదు. వ్రాఁత మంచిది. తప్పులు మెండు. శైథిల్యము గొంచెముగాఁ గలదు. గ్రంథపాతములు లేవు.

ఇది పూర్వవర్ణితమే. కాని, యిందు గ్రంథము సంపూర్ణముగా నున్నది. కడపట నిందు గ్రంథసమాప్తిభాగ మెక్కువగాఁ గలదు. పూర్వవర్ణితములగు ప్రతులలోనున్న కథలలోఁగూడ నిందుఁ గొన్నికొన్ని పద్యము లధికముగాఁ గలవు. దీనికిఁ దారాకాణగా పూర్వ వర్ణిత ప్రతులలోఁగల కడపటి రెండు కథలను జూడవచ్చును. వానిలోఁ బెక్కు పద్యము లిందెక్కువగాఁ గలవు. ఈ కథలు 59 రాత్రులు చెప్పినట్లున్నవి. ఉపకథలతో లెక్కింపఁగా నీ ప్రతినిబట్టి డెబ్బది కథలు నేర్పడును గాఁబోలును.

No. **835.** శుకసప్తతి.

ŚUKASAPTATI.

Substance, palm-leaf. $17\frac{7}{8} \times 1\frac{5}{8}$ inches. Pages, 118. Lines, 7 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Contains the first Āśvāsa (without the introductory stanzas) complete and a portion of the second Āśvāsa.

Same work as the above.

(వి-వి).—

అసమగ్రము. కృత్యవతరణిక లేదు. ద్వితీయాశ్వాసమునం గొంతదాంకం గలదు. ఇం దాశ్వాసబంధము గానరాదు. అవతారిక లేదు. వ్రాంతమంచిదే తప్పులున్నవి. శైథిల్య మించుక గలదు. గ్రంథ పాతములు లేవు.

పూర్వమువోలె.

No **836.** శుకసప్తతి.

ŚUKASAPTATI.

Substance, paper. Size, $12\frac{1}{4} \times 8$ inches. Pages, 356. Lines, 24 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Contains the chapters 1—3 complete and breaks off in the course of the 4th chapter.

Same work as the above. The following note of Mr. Brown appears in the b ginning of the Ms.:—

" . . . . A series of amorous tales—twenty in number, the book not having been completed.

"This edition was prepared under my directions in the year 1831."

(వి-వి).—

అవతారిక లేదు. చతుర్థాశ్వాస మధ్యమున గ్రంథము నిలిచిపోయినది. ఈయాశ్వాసారంభమున నుండవలసిన కృతిపతి సంబోధన పద్యమును గనిపింపదు. ఈ యాశ్వాసమిందుం జతుర్థాశ్వాస మనంబడి నప్పటికి నది యగునో కాదో తెలియదు. చిన్న చిన్న గ్రంథపాతము లకడకడ నున్నవి. వ్రాంత మొత్తముమీంద బాగుగానున్నది గాని యంతగా నిర్దుష్టముగాదు. ఈ ప్రతిని 1831 సం॥ బ్రౌను దొరగారు వ్రాయించినట్లున్నది.

గ్రంథాంతమున 28 పుటలలో గ్రంథకథా విషయసూచి కలదు.

No. 837. శుకసప్తతి.
ŚUKASAPTATI.

Substance, paper. Size, 10 × 6½ inches. Pages, 1,054. Lines, 18 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, good but not free from mistakes. Each volume contains one Āśvāsa only. Written on only one side of the paper. Different readings are interlined and also written on the other side of the paper.

Same as the above.

The following notes of Mr. Brown appear on fly-leaves in the beginning of the first volume :—

"The Sukasaptati

"A Series of Tales illustrating the various dialects of the Telugu language.

"This valuable work is very rare indeed, and I never met with a perfect copy. The present one has been collated with five Mss. procured with difficulty in various parts of the peninsula.

"Had it been composed in times when Telugu learning was patronized it would have been better preserved : but the compositions of a dark age however valuable, are seldom preserved with any care.

"This book 'The Seventy Tales of a Parrot' has the same title with the well-known Sanscrit composition, of which however it is not a translation, but an imitation. The work seems incomplete, the author not having finished the whole ; it is perfect as far as it goes.

"The discrepancies in the various Mss. of this book are very great indeed, whole lines being substituted one for another. It will therefore be very difficult to select a pure text.

"The Hamsavimsati is a work of the same description and the close resemblance in many passages show that one must have been borrowed from the other.

"Since writing the foregoing remarks I have persuaded Zuluri Appaya, a very eminent Telugu scholar, to revise and correct the work. He has done this very carefully and successfully. He considers it to be superior in style and in good taste to the Hamsavimsati, which however contains a greater variety of words and technical phrases.

"He objects however very justly to the title of the work, and proposes to say 'The *Thirty* Tales of the Parrot', *not* the *Seventy* Tales. For the book was never completed.

"I have since obtained another manuscript (1839) which contains some additional passages."

The following Telugu note also appears on a page before the beginning :

"ఆ ౧౮౩౦ సంవత్సరములో జూలూరు అప్పయ్య శాస్త్రి యేర్పరిచిన తర్వాత ౧౮౩౮ సం॥ దొరికిన పుస్తకమందు పైలుదేరిన భేదములు (. . . ?) అడ్డంగావుండే కాకితాలమీద వ్రాయడ మైనది."

(బి-బి.)—

అవతారిక దక్క మొదటి మూఁడాశ్వాసములు నాకొక్కటి యొక్కొక్క సంపుటములో వ్రాయఁబడియున్నవి. మొదట నీ సంపుటములు పత్రమున కొక ప్రక్కఁగాని పత్రమువిడిచి పత్రముమీఁదఁగాని వ్రాయఁబడియున్నవి. పాఠభేదములు తరువాత బంతుల నడుమ నిరికింపఁబడినప్పుడందులో నతి దీర్ఘములైనవి మున్నగునవి వ్రాయని ప్రక్కల వ్రాసినట్లున్నది. ఈప్రకారము వ్రాయఁబడిన ప్రక్కలు మిక్కిలి యరుదు. వ్రాఁత బాగుగానున్నదిగాని నిర్దుష్టముగాదు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ఇది నె 833 రున వర్ణించిన గ్రంథమే.

వాడుకపలుకు లిందు హెచ్చుగాఁ బ్రయోగింపఁబడియున్నవనియు, అతి కష్టముమీఁద నీ యపూర్వ గ్రంథమునకై దసంపూర్ణప్రతులు సంపాదించి వానిని సంప్రతించినమీఁద నీప్రతిని వ్రాయించితిమనియు, ఇది యుత్కృష్టకావ్య మైనప్పటికి నాంధ్రభాషాభిమానము తక్కువగానున్న కాలములో రచియింపఁబడుటచేత దీనికి మంచి ప్రతులు లేకపోయెననియు, ఇది సంస్కృత శుకసప్తతికి సరియైన భాషాంతరీకరణముగాక దాని ననుసరించి వ్రాయఁబడి యసమగ్రముగా వదలిపెట్టఁబడినప్పటికి నున్నంతవఱకు సంపూర్ణముగానున్నదనియు, పాదపాదములుగాఁ బాఠభేదములుండుటంజేసి సరియైన పాఠములు కనిపెట్టుట మిక్కిలి కష్టమనియు, హంసవింశతియు నిదియు ననేకసందర్భములం దెక్కుడు పోలికయుండుటచేత నేదోయొకటి రెండవ దాననుండి యపహరింపఁబడియుండవలెననియు, తమ బలాత్కారముమీఁద నీ ప్రతిని బరిష్కరించిన మహాపండితుఁడగు జూలూరి యప్పయ్య హంసవింశతియందు దీనికంటె నెక్కుడు పారిభాషికపదంబులును వాడుక పలుకులును నున్నప్పటికి దానికంటె నిది శైలియందును రుచియందు నుత్కృష్టతరమైనదని యభిప్రాయపడెననియు, అతఁడీ గ్రంథ మసమగ్రముగా వదలిపెట్టఁబడినది గనుక దీనికి సప్తతియను పేరుగాక త్రింశత్తు అను పేరు పెట్టవలెనని చక్కఁగాఁ జెప్పెననియు, ౧౮౩౯ వ సం॥న సంపాదించిన యొక ప్రతియందింతకన్న నెక్కుడు గ్రంథమున్నదనియు బ్రౌను దొరగారు ప్రథమ సంపుటారంభమందలి విడిపత్రములమీఁద వ్రాసియున్నారు.

No. 838. శుకసప్తతి.

ŚUKASAPTATI.

Substance, palm-leaf. Size, $1\frac{3}{8}$ × $1\frac{3}{8}$ inches. Pages, 148. Lines, 5—9 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes. The preface and the beginning of the introduction are wanting.

Incomplete.

Similar to the work described under No. 833 *ante*. The author Saṅgaya, the son of Tallayāmātya, has dedicated his work to God Nṛsiṁha worshipped in the Vaiṣṇava shrine at Ahōbala.

Beginning:

క. ఆసుమతియు హారదత్తుఁడు
భాసురముగ మదనకేళిఁ బాయరు రోఁతుం
జేసిననోములు (ల ?) చే జల
జాఁసనుఁడాత్మజులు(ల ?)ను(నీ ?) నియమలమటచేతన్.

Colophon:

గద్య. ఇది శ్రీమదహోబల శ్రీనృసింహావ (హోబాప ?) లబ్ధప్రసాదనిత్య తల్లనామాత్య తనూజ సరసకళాభోజ ఘనతరభాగధేయ సింగయ నామధేయ ప్రణీతంబైన శుకసప్తతియను విచిత్ర శృంగార నూత్న ప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము.

End:

క. శ్రీకరచక్రాయుధధర
రాకాత్రేయారఁ నయనరాజితశశ్వ
ల్లోకాస్తోకపరాయణ
శ్రీకంఠమనోవికాస శ్రీనరసింహా.

వ. దేవపరమేశ్వరికి నీశ్వరుండిట్లనియె నట్లుపన్యసింపుచుండం బ్రభాతంబగుటయుఁ బ్రభావతి పదియేడవనాఁటిరాత్రి ధాత్రీశుకడకుం బల్లకి సమేతంబుగా నరుగ నుద్యోగించు సమయంబున నుద్యత్ప్రీతివహించు నొకట యితిహాసంబు చెప్పెద నాకర్ణింపుమని చిలుక యిట్లనియె.

* * * *

క. తలవరులు వానిఁజంపం
బిలుతురుచోరునకుఁ బ్రాణభీతియుదోఁచఁగన్
వలసినపనియైయున్నది
కలకంఠీ తెల్పు

(వి-వి.)—

అసమగ్రము. కృత్యవతరణిక లేదు. తృతీయాశ్వాసము కొంత దాఁకఁగలదు. గ్రంథ మకరాడికి ౩౧। కథలో నున్నది. వ్రాఁత యస్పష్టమై తప్పులతో నిండియున్నది. శైథిల్య మించుకఁగలదు. గ్రంథపాతములు లేవు.

ఇది నెం 833 రు వర్ణితమగు గ్రంథమును బోలినదే. కాని యందలి కథల తీరును నిందలి కథల తీరును వేఱుపడునట్లున్నది. సంస్కృతమునఁగల శుకసప్తతికిని దీనికిని బొందిక కలదు వోలె నున్నది. నెం 833 రు గ్రంథమున కథలకంటె నిందలి కథలు చిన్నవి. ఈ గ్రంథమును తల్లయామాత్య పుత్త్రుఁడగు సింగయ రచియించెను. అహోబల నరసింహదేవున కంకితము చేసెను. కృత్యవతరణిక లేదుగాన గ్రంథకర్తను గూర్చి విశేషము తెలుఁగరావు.

No. **839.** శృంగారనైషధము.

ŚṚṄGĀRANAIṢADHAMU.

Substance, paper. Size, 9⅞ × 7¾ inches. Pages, 392. Lines, 19 on a page. Condition, good. Mode of writing, good but not free from mistakes. Appearance, old.

Complete.

Same work as that described under R. No. 69 of the Triennial Catalogue, Volume I.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

ఆర్. నెం 69 రు చూచునది.

No. **840.** శృంగారనైషధము.

ŚṚṄGĀRANAIṢADHAMU.

Substance, palm-leaf. Size, 16 × 1¼ inches. Pages, 201. Lines, 6 on a page. Mode of writing, good and free from mistakes. Condition, injured. Appearance, old.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత చక్కనిది. తప్పు లంతగా లేవు. శైథిల్యము గ్రంథపాతములు గలవు.

పూర్వము వోలె.

గ్రంథాంతమం దిట్లు గలదు:

కీలకాబ్దే నభోమాసే। ద్వాదశ్యా మిందువాసరే।
నైషధం సితపక్షేఽస్మిన్ హేమ . . కృష్ణ మాలిఖత్.

No. 841. శృంగారనైషధము.

ŚṚṄGĀRANAIṢADHAMU.

Substance, palm-leaf. Size, $14\frac{3}{4} \times 1\frac{3}{8}$ inches. Pages, 121. Lines, 7 on a page. Mode of writing, bad. Contains mistakes and breaks off in many places. Condition, much injured. Appearance, very old.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. ఆఱాశ్వాసములు మాత్రము గలవు. వ్రాంత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు నిక్కిలి హెచ్చుగాఁ గలవు.

పూర్వము వోలె.

గ్రంథాంతమున, 7 పత్రములలో నానార్థ పద్యములు, సులక్షణ సార పద్యములు, గలవు.

No. 842. శృంగారనైషధము.

ŚṚṄGĀRANAIṢADHAMU.

Substance, palm-leaf. Size, $18 \times 1\frac{1}{4}$ inches. Pages, 175. Lines, 8 on a page. Character, Telugu. Condition, injured and partly worm-eaten Appearance, old. Mode of writing, fair but full of mistakes.

Complete, but very imperfect.

Foll. 2 and 38—57 are wanting.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిదే. తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథ పాతములు గలవు. 4, 5 ఆశ్వాసము లుండవలసినవి. 38 నుండి 57 వఱకు పత్రములు పోయినవి.

పూర్వము వోలె.

గ్రంథాంతమున నిట్లు గలదు :—

సుకుృలనామసంవత్సర మార్గశిర శుద్ధ ౫ ఆదిత్యావారం మూడు జాములవరకు శేకుహమ్మదుసాహెబు నైషధకావ్యం అష్టమాశ్వాసము లును సంపూర్ణంగా వ్రాసెను.

No. 843. శృంగారనైషధము.
ŚṚṄGĀRANAIṢADHAMU.

Substance, palm-leaf. Size, 14 × 1½ inches. Pages, 382. Lines, 6 on a page. Mode of writing, good and free from mistakes. Condition, much injured. Appearance, old.

Complete but imperfect.

Same work as that described above.

(వి-వి.)—

సమగ్రమేకాని పుస్తకశైథిల్యమువలని గ్రంథపాతము లెక్కువ గనే యున్నవి. వ్రాంత బాగుగా నున్నది. దోషములు నంతగాఁ గనిపింపవు.

పూర్వమువోలె.

గ్రంథాంతమున నిట్లు గలదు :—

"సర్వధారినామసంవత్సర భాద్రపద బ ౩౦ బుధవారంసంపూర్ణ ముగా పోలయ్య."

No. 844. శృంగారనైషధము.
ŚṚṄGĀRANAIṢADHAMU.

Substance, palm-leaf. Size, 18½ × 1¼ inches. Pages, 98. Lines, 7 on a page. Mode of writing, not bad, free from mistakes and omissions. Condition, fair. Appearance, old.

Contains the Āśvāsas 1—4 complete.

Same work as above.

(వి-వి.)—

అసమగ్రము. తొలినుండి నాల్గవ యాశ్వాసము కడదాఁకఁ గలదు. వ్రాఁత కన్నడ మోడి గలది. తప్పు లంతగా లేవు. శైథిల్యము, గ్రంథపాతములు లేవు.

పూర్వము వోలె.

ఇందు 1a గణపవరపు వెంకటకవి నిఘంటువు, 31a ద్వ్యర్థకోశము, 40a అలంకారాదుల లక్షణము, 55a కావ్యాలంకారచూడామణి, 66a రాధామాధవ సంవాదము, 111a ఛందోవ్యాకరణాది విషయములు, గలవు.

No. **845.** శృంగారనైషధము.

ŚṚṄGĀRANAIṢADHAMU.

Substance, palm-leaf. Size, 18 × $1\frac{3}{8}$ inches. Pages, 194. Lines, 6 on a page. Mode of writing, good but not free from mistakes. Condition, much injured. Appearance, very old.

Complete, but wants some leaves here and there.

Same work as the above.

(వి-వి.)—

మొదట సమగ్రమయినదే కాని యిప్పుడు నడుమనడుమ ననేకపత్రములు పోవుటయేగాక యంతమం దనేకపత్రములు వరుసగాఁ బోయినవి. అందువలన గ్రంథ మష్టమాశ్వాస మధ్యమున విరిగిపోయినది. పుస్తకశైథిల్యమువలని గ్రంథపాతములు విశేషము. పోఁ యున యాకులటుండఁగా ననేకపత్రములు సగము చినిఁగియున్నవి. వ్రాఁత యొక మాదిరిగా నున్నదిగాని నిర్దుష్టముగాదు.

పూర్వము వోలె.

No. **846.** శృంగారనైషధము.

ŚṚṄGĀRANAIṢADHAMU.

Substance, palm-leaf. Size, $16\frac{1}{4}$ × $1\frac{1}{4}$ inches. Pages, 46. Lines, 8 on a page. Mode of writing, fair but not free from mistakes. Condition, much injured. Appearance, very old.

Breaks off in the beginning of the third Āśvâsa.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. తొలినుండి తృతీయాశ్వాసారంభ పత్రముతోనే గ్రంథము నిలిచిపోయినది. పుస్తక శైథిల్యమువలని గ్రంథపాతములు విశేషము. సగము చినిగిన యాకులటుండ ౧౦, ౧౨, ౧౭ సంఖ్యల తో నుండవలసిన యాకులు మొదలే కనుపింపవు. వ్రాఁత యొకమాదిరిగాని నిర్దుష్టముగాదు.

పూర్వము వలె.

గ్రంథాంతమం దిట్లుగలదు :—

"జయనామ సంవ్వత్సర ఆషాఢ బ ౧౦ మ . . . ."

No. 847. శృంగారరాఘవము.

ŚṚṄGĀRARĀGHAVAMU.

Substance, palm-leaf. Size, $14\frac{1}{2} \times 1\frac{1}{2}$ inches. Pages, 100. Lines, 8 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, good. Not free from mistakes and breaks off in many places.

Incomplete.

A Prabandha in Telugu narrating the story of the Rāmāyaṇa. The author Cerukumūḍi Kṛṣṇayāmātya was the son of Vēṅkaṭādri and has dedicated his work to one Nārāyaṇamantri who was the son of Ayyanārya of Kāṭēpalli.

Beginning :

శా. శ్రీదక్షప్రభవావివాహమున లక్ష్మీనాథ . . . . చం।
ద్రాదిత్యప్రముఖామర . . . మూహోసక్తిఁ గ్రేగంటి నేం।

*   *   *   *

సీ. గురుతరశ్రీవత్స గోత్రు నాపస్తంబ
సూత్రు నిత్యార్చిత సోమగాత్రు।
పాకనాటార్వేల వారలలో మేటి
ధూర్జటిదౌహిత్రు దురితదూరు।
నలరువేదామాత్యు వలనను సాధ్వియౌ
నకమాంబాగర్భమందు జనితుఁ।
డగువానికల వెంకటాద్రికి పుత్రుండౌ
చెఱుకుమూడి కులేంద్రు వరకవీంద్రు.

౯. దక్షిణామూర్తికరుణాకటాక్షలబ్ధ।
చారుసామర్థ్యనిర్మితభూరికావ్య।
నందితాశేషబుధకోటి నన్ను వేడ్క।
దనరఁ బిలిపించి పలికె మన్ననదలిర్ప.

* * * *

వ. శ్రీమదమితకల్యాణపరంపరాభివృద్ధిగా నాయొనర్పఁబూనిన శృంగారరాఘవంబను మహాప్రబంధంబునకు కథావిధానం బెట్టిదనిన.

End:

కం. అనుటయు వాల్మీకిమహా
మునియుర్వ్ పంకేజభవుని పుత్రుని నెంతే
వినుతించి యవలికథమా
కనఘాత్మక తెలుపవలయు ననియడుగుటయున్.

స్రగ్ధర. శ్రీరాజత్కీర్తిధామా జితసుకవి . . . శైవాలజాలా।
క్షీరాంభోరాశికన్యాం చితహిమశిఖ . . . శ్వరాంక।
. . . గ్లాబింబలక్ష్మీ భవనపడిశిరః ఫణ్యధీశాధరిత్రీ
భారాధారాం సకాశేపలికులజఃజబ్రహ్మనారాయణార్య.

Colophon:

శ్రీదక్షిణామూర్తికటాక్షవీక్షణనిర్మితప్రబంధగ్రథిత శృంగారజ్ఞాన వైరాగ్యరచనాతోషిత సకలసుకవికోటి ధూర్జటిదౌహిత్ర వేదయార్య ప్రదత్త వేంకటాద్రి సుపుత్ర చెఱకుమూఁడికులపవిత్ర సరసపాండిత్య కృష్ణయామాత్య ప్రణీతంబైన శృంగారరాఘవం బను మహాప్రబంధం బునందు తృతీయాశ్వాసము.

(వి-వి.)—

అసమగ్రము. మూఁడాశ్వాసములు మాత్రముగలవు. వ్రాఁతచక్కనిది. తప్పు లంతగా లేవు. శైథిల్యము గ్రంథపాతములు మిక్కిలి గలవు.

ఈ హృద్యప్రబంధ మెన్ని యాశ్వాసములుగలదో యెఱుఁగరాదు. ఇందుఁగల మూఁడవయాశ్వాసము సీతాపహరణకథతో ముగియుచున్నది. గ్రంథకర్త చెఱకుమూఁడి కృష్ణయామాత్యుఁడు, వెంకటాద్రిపుత్త్రుఁడు. కాశేపల్లి యయ్యనార్యుని పుత్త్రుఁడగు నారాయణమంత్రికిది యంకితము.

No. 848. శృంగారసుధాసముద్రపూర్ణచంద్రోదయము.
ŚṚṄGĀRAŚUDHĀSAMUDRAPŪRṆACANDRŌDAYAMU.

Substance, paper. Size, $11\frac{5}{8} \times 7$ inches. Pages, 115. Lines, 21 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, good but full of mistakes.

Complete.

An original poem in four Āśvāsas describing the love and marriage of Bilhaṇa, a Sanskrit poet, with Yāminīpūrṇatilaka, the daughter of Madanābhirāma, who was the king of Lakṣmīnivāsapura in the Pāñcāladēśa. The author Cennūri Sōbhanādrikavi, son of Rāmacandrakavi, wrote this work at the instance of Pāpayāmātya son of Jagganaprabhu of Padmanāyaka family and of Māruṭlagōtra, chieftain of Gullapāḍu and dedicated it to Pāpayāmātya. For other particulars regarding the genealogy of the dedicatee see the extracts given below For a similar work of this name, see under R. No. 158(*b*).

Beginning:

శ్రీరమణీస్థలంబులను జెకుఁగల నాకరుట నాల్గుచేతులఁ
గూరిమి హెచ్చఁ గస్తురిని గోమలపత్రికల సచించు ల
క్ష్మీగమణుండు నందనసమీహితరాజ్యచిరాయురిష్టసం
భారములిచ్చి గుమ్మర(డ)పు పాపయనుంగ్నపతోడఁ బ్రోవుతఁ॥

*　　*　　*　　*

ఉ॥ పన్నగసార్వభౌమపరిభాషితభాష్యపరిష్వ(?)దార్థవి
ద్వన్నుతవాగ్ధురీణు బహుధా పరిశీలితకావ్యనాటకా
ఖ్యన్నతసాహితీనవగసోజ్జ్వలు నూత్ననవప్రబంధకుం
జెన్నూరి రామచంద్రకవిశేఖరు మజ్జనకుం దలంచెదఁ॥

*　　*　　*　　*

క. అవియిష్టదేవతావం
దనముం బ్రాచీనకవి పదద్వితయశ్లా
ఘనముం గవిమఃస్యవినిం
దనముం గావించియున్న తదవసరమునఁ॥

సీ. . . . .
ధీరజయపటుపటహాభాంకారనీర
దారవాసారవారితాద్రాపరాధ
విద్విషద్రాజహంసుండు వితరణస్వ
భావుఁడగు గుమ్మడంపు పాపయ్యనృపతి ॥

వ. . . . . పద్మనాయకవంశపయఃపారావారసుధాకరుండును, గుమ్మడపు గృహాభిధానుండును, గుళ్లపాటిపురవరాధీశ్వరుండును, మారుట్లగోత్రపవిత్రుండును, జగ్గన్నప్రభుమణికుమారశేఖరుండును, కిచ్చన్నగర్భశుక్తిముక్తామణియగు పాపయ్యనరనాయకశిరోమణి యొకనాఁడు సకలజనాభీష్టసంధాయక పరిహృతజగదంహుండగు మట్టపల్లి శ్రీనృసింహుని మంటపంబున . . . . బంధుమిత్రానుజజనసమేతుండై సమున్నతోచితకనకాసనంబునఁ గూర్చుండి చిరంతనపుణ్యశ్లోకచరిత్రశ్రవణప్రసంగసంగతాంతరంగుండైన కతంబున॥

మ. నను శ్రీజానిపదారవిందయుగవందారుస్వభావుం జిరం
తనవిద్వన్మణిభవ్యకావ్యరచనానానాచమత్కారబో
ధనధౌరేయు నవీనచిత్రకవితాధాటీనిరాఘాటవ
ర్ణనమాధుర్యవచోధురంధరుని భారద్వాజగోత్రోద్భవున్॥

* * * *

క. ననుఁ గనుఁగొని కనుఁగొనలం
దనుపమకరుణారసామృతౌఘ మెనయ ని
ట్లనియె మృదుమధురవాగ్ధో
రణిసభ్యస్వాంతములను రంజిలఁ జేయన్॥

ఉ. చెన్నూరి శోభనాద్రికవిసింహమ చిత్రకవిత్వధోరణీ
సన్నుతవాక్యవైఖరికి సజ్జనవర్యులు పిచ్చలింపసం
పన్న నవీన సత్కథ ప్రబంధముగా రచియించి ధాత్రిలో
వన్నియ కెక్క నంకిత మవశ్యముగా నొనరింపు మింపునన్

తే. సుకవికంఠీరవుఁడవు విశుద్ధమతివి
ఘనమదాస్థానపండితాఖండలుఁడవు
సకలరాజన్యమాన్యవిశాలకీర్తి
శోభనుఁడ వీవె చెన్నూరి శోభనాద్రి

క. చాటువచోధాటీపర
పాటితనవకృతివిధానభావనసుమణీ
పేటీముఖునీ కెనయగు
మేటి కవీశ్వరులు గలరె మేదినియందున్

ఉ. నీజనకుండు పూర్వమవనీపతి సత్సభలందుఁ బ్రౌఢిమ
భ్రాజితుఁడాఁబురాణకవిరాజుల సామ్యమునంది వందితా
వ్యాజనవప్రబంధములువన్నియకెక్కఁగఁ జెప్పియొప్పె శ్రీ
రాజిల రామచంద్రకవి రాజితసత్కనకాభిషిక్తుఁడై॥

క. ఆరామచంద్రకవికం
ఠీరవసుతుఁడవు వచఃపటిష్ఠకవిత్వ
శ్రీరంజితవిద్వన్మణి
వారుండవు శోభనాద్రివరకవిచంద్రా ॥

వ. అని యిట్లు సబహుమానంబుగా జాంబూనదాంబరాభరణపూర్వక కర్పూరతాంబూలం బొసంగిన నేనును సానందకందళితహృదయారవిందుండనగుచుఁ గృహగృహాప్రవేశుండనై మంగళస్థానాలంకారపూర్వకంబుగా శుభముహూర్తంబున వాగ్దేవతార్చనంబు చేసి ప్రారబ్ధమాన మాననీయంబగు మత్కృతికన్యామణికి నాయకరత్నంబననొప్పు గుమ్మడ పాపయ్యప్రభు వంశావతారంబభి వర్ణించెద ॥

*　　*　　*　　*

క. ఆచరణజాతవర్ణం
బాచారవిశేషభాసియై త్రివిధంబై
వేచెలువొందును సుగుణ
శ్రీచయమున వెలమకమ్మరెడ్లను పేరన్ ॥

క. ఆ వెలమకులమునను దే
జోవిఃసితుఁ డభ్యుదయవిశోభితచక్రుం
డావిర్భవించె సూర్యుఁడ
నా విఖ్యాతుండు పద్మనాయకుఁ డెలమిన్ ॥

*　　*　　*　　*

క. ఆ పద్మనాయకాన్వయ
దీపకుఁడై గుమ్మడపు విదితవంశమునన్
శ్రీపతిపదాబ్జభక్తుఁడు
పాపన్న జనించె సకలభాగ్యుండగుచున్ ॥

*　　*　　*　　*

తే. పుండరీకాక్షునకు రమాభూములట్లు
గుమ్మడపు పాపనప్రభు కుంజరునకు
భార్యలిరువురు గలరు సంపన్నశీల
లగుచుఁ జెన్నమ్మ వెంగమ్మ యనెడువారు ॥

*　　*　　*　　*

క. సన్నుతసద్గుణుఁ డాపా
పన్నధరాధీశుఁ డగ్రభార్యామణియౌ
చెన్నమ్మయందు సంతా
నోన్నతిగనియొప్పె బుధమహోదయుఁడగుచున్ ॥

వ. వారెవ్వరంటేని పురంధ్రీమణియగు మల్లమ్మయు వితరణరణ పాండిత్యసనాథుండగు జగన్నాథుండును బతిభక్తియుక్తయగు తిరుమలమ్మయును ॥

* * * *

క. ఆ జగపతి పతిరత్నం
బౌ జగ్గన్నకుఁ బ్రియాంగనాగ్రణి సుగుణ
భ్రాజిత కిచ్చమ్మయనన్
రాజిలుఁ బతిభక్తియుక్తిరమణీమణియై ॥

తే. మహితుఁడైనట్టి జగ్గయ్యమాన్యరీతి
ననఘురయైనట్టి కిచ్చమ్మయం దపత్య
ఫలము చెందెను మువ్వుర నలఘుమతుల
సుగుణసౌభాగ్యధౌరేయశుభచరితుల ॥

వ. వారెవ్వరంటేని ॥

తే॥ సుగుణఖనియైన పాపమ్మ శుభచరితయు
భవ్యసతీమూర్తియైన పాపయ్యనృపుఁడు
ననఘసౌందర్యవిజితస్మరామృతాంశుఁ
డైన వేంకటరాయభూజానిమౌళి ॥

* * * *

సీ. అంగసౌష్ఠవమున హరిసూనుఁడనవచ్చు
నతిధనుఃపాండితి నట్టివాఁడు
అతిదానధుర్యత హరిసూనుఁడనవచ్చు
నతిధర్మనిర్ణీతి నట్టివాఁడు
అతిభుజాబలశక్తి హరిసూనుఁడనవచ్చు
హరిపదాంబుజభక్తి నట్టివాఁడు
అతివయస్సంపత్తి హరిసూనుఁడనవచ్చు
నతిబుద్ధివిశదత నట్టివాఁడు
నృపతిమాత్రుండె బిరుదమన్నియవిభాళ
మన్నెహంవీరకుమతిదుర్మత్తశత్రు
మన్నెవేశ్యాభుజంగుఁడై మహిని వెలయు
గుమ్మడపు పాపయప్రభు కుంజరుండు.

* * * *

క. ఆపాపయ్యాసహోదరుఁ
డై పొలుపువహించినట్టి యనఘుని సుగుణ
శ్రీపతి వేంకటరాయని
నాపద్మోద్భవునికైన నలవియె పొగడన్.

* * * *

క. ఆవేంకటరాయఁడు హృద
యావిర్భూతప్రమోద మతిశయమొందం
గా వింపఁగఁ బాపయ్యధ
రావరుఁ డానందమొంది రంజిల్లు ధరన్.

క. రాజన్యవతంసుం డన
రాజిలు పాపయ్యభార్య రమణీరత్నం
బీజగతినొప్పుసుగుణ
భ్రాజిత యచ్చమ్మకాంత భావలసితయై.

* * * *

క. నిరతాన్నదానకలనా
పరతాతంతన్యమానభాసురకీర్తి
స్ఫురణునకుఁ బ్రజాక్షేమం
కరునకుఁ బాపయ్య రాజకందర్పునకున్.

వ. అంకితంబుగా నాయొనర్పంబూనిన శృంగారసుధాసముద్ర పూర్ణచంద్రోదయంబను మహాప్రబంధంబునకుఁ గథాక్రమం బెట్టిదనిన.

* * * *

ఉ అంధుఁడు బిడ్డాణుండు తనయా! తెరచాటుననుండి నీవుస
ద్గ్రంథములన్నియుం జదువఁగావలె నీతఁడు బుద్ధిధూతవా
తంధయసార్వభౌముఁడని తండ్రివిధించిన నమ్మియుంటి జా
త్యంధుడయేని యీతఁడు సుధాంశునిఁగాంచఁగశక్యుఁడెట్టులా.

End :

కందగర్భితమణిగణనికరము.—

గురుతరవితరణగుణవర
పరభూవరకరితురగజ వరదభటభయం
కరనిరువ (మ)కరకలితన
దరటల్వైరిదృఢదసురతి దరహాసలసితా.

Colophon :

ఇది శ్రీమదరవిందనాభపదారవిందమిళిందాయమానమానసభాగద్వాజపవిత్రగోత్ర చెన్నూరిరామచంద్రకవీంద్రపుత్రాంధ్రగీర్వాణభాషాకవితాసుమనోద్రి శోభనాద్రి ప్రణీతంబైన శృంగారసుధాసముద్రపూర్ణచంద్రోదయంబను మహాప్రబంధంబునందు సర్వంబును జతుర్థాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత చక్కనిది. తప్పు లంతగా లేవు. శైథిల్యము గలదు. గ్రంథపాతములు లేవు. ఈ ప్రతిలో 1*b* శృంగారదామము, 49*b* ఈ గ్రంథము, 170*a* వైజయంతీవిలాసము గలవు.

ఇది బిల్హణీయమని పేరుగల సంస్కృతగ్రంథము ననుసరించి చేయఁబడిన నాల్గాశ్వాసముల శృంగారప్రబంధము. చోరపంచాశిక (పూర్వపంచాశత్తు, ఉత్తరపంచాశత్తు అని రెండు గలవు) లిందు తెల్గింపఁబడినవి. మదనాభిరాముఁడను రాజుకూఁతురు యామినీపూర్ణతిలకకు బిల్హణుఁడను కవీశ్వరుఁడు తొలుతగురుఁడు, తరువాత వరుఁడు నైనకథ యిందు వర్ణితము. ఆర్. నె 158(*b*) రు వర్ణితమగుగ్రంథము వేఱు, ఇది వేఱు. చెన్నూరి శోభనాద్రికవి దీనికి కర్త. ఈతని తండ్రి రామచంద్రకవి. గుళ్లపాడు పురాధీశ్వరుఁడును, పద్మనాయక కులుఁడును, మారుట్ల గోత్రుఁడును, జగ్గన్నప్రభుని పుత్త్రుఁడునునగు పాపయ్యప్రభుని ప్రేరణమున నీకవి తదంకితముగా నీప్రబంధమును రచించెను. పాపయ్యప్రభుని వంశవృత్తాంత ముదాహృతపద్యములఁబట్టి కనుఁగొననగును.

No. 849 శృంగారసుధాసముద్రపూర్ణచంద్రోదయము.

ŚṚṄGĀRASUDHĀSAMUDRAPŪRṆACANDRŌDAYAMU.

Substance, paper. Size, 12 × 9½ inches. Pages, 73. Lines, 20 on a page. Character, Telugu. Condition, good. Appearance, new. Mode of writing, good but full of mistakes.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పు లంతగా లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

పూర్వమువోలె.

No. **850.** శ్రీకృష్ణలీలావిలాసము.

ŚRĪKṚṢṆALĪLĀVILĀSAMU.

Substance, palm-leaf. Size, 16 × $1\frac{1}{2}$ inches. Pages, 64. Lines, 7 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, good, but not free from mistakes.

Incomplete.

Same work as that described under R. No. 456(*a*) of the Triennial Catalogue of Telugu Mss., Vol. III, and under No. 469 *ante*: By Kumārācyutarāmarāju.

(వి-వి.)—

అసమగ్రము. ప్రథమాశ్వాసము లేదు. వ్రాత మంచిది. తప్పు లున్నవి. శైథిల్యముగలదు. గ్రంథపాతములు లేవు.

ఇది ఆర్. నె 456(*a*), డి. 469 రు వర్ణితమైనదే.

No. **851.** షట్చక్రవర్తిచరిత్ర.

ṢAṬCAKRAVARTICARITRA.

Substance, paper. Size, $11\frac{3}{4}$ × $8\frac{1}{4}$ inches. Pages, 220. Lines, 23 on a page. Condition, fair. Appearance, old. Mode of writing, very good but not free from mistakes.

Wants the beginning and the Ms is not perfect.

A Prabandha in six Āśvāsas narrating the story of six emperors, who ruled in India in ancient times, i.e., Nala, Hariścandra, Purukutsa, Purūravas, Sagara and Kārtavīryārjuna. The author Rāmacandrakavi was the son of Kōdaṇḍarāmakavi. As the Ms. wants the introductory portion, it is not possible to give further details about the author.

Beginning:

వ. . . . ద్రులై కుండినపురమార్గంబునఁ జనుచున్న సమయంబున.—

తే. వినుము ఆదిత్యగణములో విష్ణుంబోలి
నరసనక్షత్రగణములోఁ జంద్రుబోలి
సకలరాజులలో నలచక్రవర్తిఁ
జనఁగఁగాంచిరి దిక్పాలసమితియపుడు.

* * * *

శా. శ్రీవిద్యాలలితాభిధానములచేఁ జెన్నొందు కాంతామణీ
భావాంభోజము సంతసింపఁగ హరిబ్రహ్మేశ్వరాకారముల్
ఠీవిం దాలిచి విష్ణువే విపులసృష్టిప్రాభవాయాశివా
దేవిశ్రాయ యటన్నభక్తులఁ గృపం దేల్చేవిభుంగొల్చెదన్.

వ. అనుటయు నమ్మహాత్ములకు హర్షోత్కర్షతరంగితాంతరంగుం డగుచు హరికథాసుధాస్వాదనామోదవిధేయుండగు శుకయోగీంద్రుండు పరీక్షిన్మహారాజేంద్రునకుం జెప్పినట్లు పరమహర్షులైన ఋషులకుఁ జతురవాక్యవిశారదవిఖ్యాతుండగు సూతుండిట్లనియె.

End :

తే. అతులితంబైన కార్తవీర్యార్జునాఖ్యు
చరితమెవ్వరు సద్భక్తిఁ జదువ వ్రాయ
వినఁగఁ గోరినవారికి వివిధఘోర
బాధలెల్లను బాయును బరముగల్గు.

Colophon:

As there is no colophon at the end of the last canto, the following is given from the end of the story of "Nala."

గద్య. ఇది శ్రీమన్నారాయణకరుణాకటాక్షలబ్ధ కవితావిచిత్ర కాశ్యపసగోత్ర పవిత్ర భగవత్కథాసుధానుభవవైభవానఘ(?) కోదండరామ తనూభవ సకలసుకవిజనవిధేయ రామచంద్రనామధేయ ప్రణీతంబైన షట్చక్రవర్తి చరిత్రంబను మహాప్రబంధంబునందు నలోపాఖ్యానము సంపూర్ణము.

(వి-వి.)—

అసమగ్రము. నల, పురుకుత్స, పురూరవ, (సగర) భగీరథ, కార్తవీర్యార్జునుల చరిత్రములు మాత్రమిందుఁగలవు. నలచరిత్రముగూడ సగమునుండియేకలదు. కడపటిముగ్గురు చక్రవర్తుల చరిత్రల యంతమందును, ఆశ్వాసాంత పద్యాదులు లేవు. చిన్నిచిన్ని గ్రంథపాతములనేకముగాఁ బుస్తకమెల్ల నక్కడక్కడఁగలవు. వ్రాఁత మిక్కిలి చక్కఁగా నున్నదిగాని నిర్దుష్టము గాదు.

షట్చక్రవర్తులని ప్రసిద్ధినొందిన హరిశ్చంద్ర, నల, పురుకుత్స, పురూరవ, సగర, కార్తవీర్యార్జునుల చరిత్రమిం దాఱాశ్వాసములలో వరుసగా వర్ణింపఁబడియున్నది. గ్రంథకర్తయగు రామచంద్రకవి కోదండరాముని పుత్రుడు; అవతారికాదులు లేమిచే నితనినిగుఱించి మఱియేమియుఁ దెలియదు.

ఆర్. నె 51 రున వర్ణితమైన గ్రంథము వేఱు, ఇది వేఱు.

114*a* సారంగధరనాటకము, 136*a* నలనాటకము, 187 వ్యవసాయ క్రమము, 194 నెల్లూరి కలెక్టరుకు అమీను వ్రాసికొన్న అర్జి, 200*a* కృష్ణ వేషకథ, 222*a* కాళింగ మర్దనము, 234*a* గొల్లవేషకథ, 256*a* అదే వేఱు రచన, 263 సముద్రమథనము, 270*b* దాదినీవేషకథ, 274 ఏగంటి వారి వచనాలు, 369*a* ఏగంటివారి వచనాలు, గలవు.

No. 852. చట్చక్రవర్తిచరిత్ర.

ṢAṬCAKRAVARTICARITRA.

Substance, palm-leaf. Size, 16¾ × 1¼ inches. Pages, 352. Lines, 6 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, very old. Mode of writing, good but not free from mistakes.

Incomplete and imperfect.

Same work as that described under R. No. 51 of the Tril. Cat. of Telugu Mss., Vol. I, which copy is a transcript of this Ms.

నల, పురుకుత్స, పురూరవ, (సగర) భగీరథ, కార్తవీర్యార్జునుల చరిత్రములు మాత్ర మిందుగలవు. ఇందు నలచరిత్రయందలి యంత్యభాగ మమాత్రమేగలదు. కడపటి ముగ్గురు చక్రవర్తుల చరిత్రలయంతమందును ఆశ్వాసాంత గద్యపద్యాదికములు కొఱఁగానున్నవి. గ్రంథపాతములు నకరాడకరాడఁ గలవు. వ్రాఁత చకరాఁగా నున్నది గాని నిర్దుష్టము గాదు.

ఇది ఆర్. నె 51 రున వర్ణించిన గ్రంథమగుటయే గాక దానికి మాతృకగాఁగూడనున్నది.

No. 853. షట్చక్రవర్తిచరిత్ర.

ṢAṬCAKRAVARTICARITRA.

Substance, palm-leaf. Size, 16½ × 1⅝ inches. Pages, 317. Lines, 5 on a page. Character, Telugu. Condition, much injured and many leaves are eaten by worms. Appearance, very old. Mode of writing, good but not free from mistakes.

Complete, but wants the introductory portion.

Same work as that described under R. No. 51 of the Triennial Catalogue of Telugu Mss., Vol. I. The author Mallāreḍḍi, son of Kācabhūpāla of Rācuḻḻagōtra, has dedicated this work to God Siddharāmēśvara worshipped at Bikkanavol in the Godavari district.

Date of transcription—Friday, the second day of the bright fortnight of the lunar month Bhādrapada in the year Āṅgīrasa. Name of the scribe—Kaḻḻūri Cinajaggarāju.

The author Mallāreḍḍi has also composed a Purāṇic work called Śivadharmōttarakhaṇḍa in eight chapters. In the preface of this work it is stated that Mallāreḍḍi had two brothers called Kāmāreḍḍi and Ellāreḍḍi and both of them were honoured by Akbar, the Emperor of Delhi. Paṭṭameṭṭa Sōmanāthakavi has dedicated his work Sūtasaṁhitā to Kāmāreḍḍi referred to above.

(వి-వి.)—

అవతరణిక తక్కఁ దక్కిన గ్రంథమెల్లఁగలదు. వ్రాఁత తిన్ననిదే. తప్పులు గలవు. శైథిల్యము గ్రంథపాతములు కొలఁదిగాఁగలవు.

ఇది ఆర్. నె 51 రున వర్ణితమైనదే.

గ్రంథాంతమున నిట్లుగలదు:—

"మోదుకూరి కేశవస్వామీ నీవేదికుర. అంగీరసనామసంవత్సర భాద్రపద శు ౨ శు సరికి కాళ్లూరి చిన జగ్గరాజు వ్రాశిన షట్చక్రవర్తి చరిత్ర సంపూర్ణంగా వ్రాసెను."

No. 854, షట్చక్రవర్తిచరిత్ర.

ṢAṬCAKRAVARTICARITRA.

Substance, paper. Size, 11⅝ × 8¾ inches. Pages, 20. Lines, 20 on a page. Character, Telugu. Condition, very much injured. Appearance, very old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 88*a*. The other works herein are Acalātmajāpariṇayamu 1*a*, and Madhuravāṇīvilāsamu 26*a*. Fragmentary.

Same work as that described under R. No. 51 of the Triennial Catalogue of Telugu Mss., Vol. I.

Contains the first 107 stanzas relating to the story of Nala.

(వి-వి.)—

నలచక్రవర్తి చరిత్రారంభమందలి యించుమించు 107 పద్యగద్యములుమాత్ర మిందుఁ గలవు గాని యందుఁగూడ గ్రంథపాతము లక్కడక్కడనున్నవి. వ్రాఁత యొక తరబడిగా బాగుగానున్నదిగాని నిర్దుష్టముగాదు.

1*a* అచలాత్మజాపరిణయము, 26*a* మధురవాణీవిలాసము, అను నితర గ్రంథములిందుఁ గలవు.

పూర్వము వోలె.

No. 855. సకలకథాసారసంగ్రహము.

SAKALAKATHĀSĀRASAṄGRAHAMU.

Substance, paper. Size, 12 × 8¼ inches. Pages, 534. Lines, 20 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good but not free from mistakes. Good.

Contains the Āśvāsas 1—8 complete and 599 stanzas in the 9th Āśvāsa.

A Prabandha in Telugu narrating the purāṇic stories relating to Naḷa, Hariścandra, Purukutsa, Purūravas, Sagara, Kārtavīrya (the six emperors) and other kings. The author Puttēṭi Rāmabhadrakavi of Kauṇḍinyagōtra and Āpastambasūtra wrote this work at the instance of Śrī-Kṛṣṇadēvarāya of the Karṇāṭaka country and dedicated it to Lord Śrī-Kṛṣṇa.

The following note of Mr. C. P. Brown appears at the beginning of the Ms :—

"This is transcribed for me from a Ms. in the Mackenzie library at the College, Madras—the original is on country paper and is much injured by worms."

Sd. C. P. Brown,
Oct. 1840.

"This is an illiterate poem of no merit-whatever parts are superior are stolen from better authors."

July 1843.

Beginning :

శా. శ్రీలీలావతియైన రుక్మిణియు రాజీవాస్యయైనట్టి స
త్యాలోలాక్షియు నిర్వ్వ రెప్పుడతివేలాసక్తి నిర్వ్వంకలన్
హాళి న్నిల్వఁదటిద్ద్వయీలలితనీలాభ్రాకృతింబొల్చు గో
పాలస్వామి దయాసుధారసము నాపైఁజిలుకన్ నెల్లప్పుడున్.

*　　*　　*　　*

సీ. . . . .

ఐనహనుమంతుఁడతిదాంతుఁ డతులమృదుర
సాతిశయసుకవిత్వ మహత్త్వమొసఁగి

ఖ్యాతిగా నన్గటాక్షించి కరుణతోడ
గ్రంథమును సాంగ మొనరించుఁ గవులు నెన్న.

* * * *

తే. సోమనిభుఁడగు తిక్కనసోమయాజి
నిత్యసత్కీర్తిఁ బోతనామాత్యసుకవిఁ
బట్టభద్రుఁడౌ నన్నయ భట్టుఁ గాంతి
భాస్కరుని భాస్కరుని వేడ్కఁ బ్రస్తుతింతు.

* * * *

వ. అని . . . పురాతనచక్రవర్తిప్రముఖపుణ్య పురుషకథాసంబంధబంధురంబగు నొక్క ప్రబంధంబు రచియింపంబూనియున్న సమయంబున.

సీ. . . . .

గాడుపూరినిగాంచిన కన్నతల్లి
తల్లిబిడ్డలఁ బెండ్లాడు గొల్లమనికి
మనికితమదీర్పు విలుకానిజనకువిందు
విందునీకీర్తి నరసింహవిభుని కృష్ణ.

వ. ఇట్లు కీర్తివిస్తారధురంధరుండగు కృష్ణరాయనరపాలాఖండలుండు నన్నుఁబిలిచి శ్రీమత్సీతారమణచరణకమల పరిచరణాయమానమానసుండవు బహువిధకవితా చమత్కారధుర్యుండవు సకలపురాణేతిహాస ప్రబంధరచనాధ్యక్షుండవు. మన్మనోరథకార్యనిర్వాహకుండవగుటంజేసి పురాతనమహాకవివిరచిత ప్రబంధంబు లన్వేషించి భగవద్భక్తినిష్ఠాగరిష్ఠులగు రాజశ్రేష్ఠులవృత్తంబులు ప్రసిద్ధంబులగునట్టుగాఁ బ్రశస్తకథలు విన్యస్తంబుగా యెలుకూచి సాహిత్యలక్షణచిత్రకవిత్వప్రభావంబు లొక్కొక్కచోటం గనుపడ రచియింపవలయునని ప్రార్థించి మఱియు నిట్లనియె.

* * * *

వ. . . . అతిమధురరసాయనద్రాక్షాపాకంబుగా శృంగారరసయుక్తంబగునట్లు సకలకథాసారసంగ్రహంబు గ్రంథవిస్తారంబుగాకుండునట్లుగా రచియింపుమని యుపన్యసించిన సంతోషితస్వాంతతరంగితాంతరంగుండనగుచు నున్న సమయంబున.

* * * *

సీ. . . . .

కనకవస్త్రంబుగల మృదుతనువువాఁడు
భర్మనూపురయుతపదాబ్జములవాఁడు
మించివేదాంతముల సంచరించువాఁడు
ప్రౌఢిశ్రీకృష్ణుఁడను పేరఁ బరగువాఁడు.

వ. మదీయభాగ్యవశంబున స్వప్నకాలంబునఁ బ్రసన్నుండై పరమ మంత్రోపదేశపూర్వకంబుగా సకలకథాసారసంగ్రహంబునకుఁ గృతినాయకునిఁ దన్నుం గావింపుమని హితోపదేశంబుచేసి యంతర్హితుండైన నేనంతటమేలుకాంచి . . కన్నడమహీమండలాఖండలుండును బ్రచండపరాక్రమపరరాజశుండాలకంఠీరవుండును నగు నగకంఠీరవరాయసూతిప్రేరిత సకలకథాసారసంగ్రహనామక ప్రబంధంబు రచియింపంజాలుటకు నిప్పుడగదా సమర్థుండనైతినని . . . స్వప్నవృత్తాంతంబంతయు నమ్మహీకాంతునకు నెఱింగించినఁ గుతూహలియగుచు నారాజముఖ్యుం డిట్లనియె.

ఉ. నీవును బాలకృష్ణపదనీరజభక్తుఁడ వార్యచిత్తమో
దావహసద్గుణుండవు రమాధిపునింగలలోనఁగాంచియ
ద్దేవుహితోపదేశమునఁ దేజమునొందినవాఁడ విన్నిటన్
గావున నీప్రబంధము ప్రకాశముగా హరికిమ్ము నావుడున్.

* * * *

క. ఏవంవిధగుణతతికిని
దేవాచలనిభధృతికి నతిదయామతికిన్
సేవితనాగధిపతికిని
భూవినుతోన్నతికి భోజపుత్రీపతికిన్.

వ. సమర్పణంబుగా నాయొనర్పంబూనిన సకలకథాసారసంగ్రహంబను మహాప్రబంధంబునకుఁ గథాక్రమం బెట్టిదనిన.

End:

చ. కడువచియింపరాని ఘనకష్టము లెల్లను గృష్ణుసత్కృపన్
గడచితి మింకమీఁదను ఘనస్ఫుటరాజ్యరమాభివృద్ధి చొ
ప్పడు నని మీరుగోరుటలు బాపురె వ్యర్థములాయె నింక నే
నుడువఁగనేల మృత్యువెడ నూలొకని కానఁగవచ్చుచోటులన్.

చ. . . . .

As the 9th canto is incomplete, the following colophon is taken from the end of canto 8 :—

గద్య. ఇది శ్రీమద్రామభద్ర భద్రప్రసాదలబ్ధ కవిత్వవిశారదశారద సత్కవిమిత్ర యాపస్తంబసూత్రపాత్ర కాశ్యపసగోత్రపవిత్ర రామభద్రాది (ద్రధీ?)ముద్రాభద్ర రామభద్ర ప్రణీతంబైన సకలకథాసార సంగ్రహంబునందు . . . . . అష్టమాశ్వాసము.

(వి-వి.)—

అసమగ్రము. తొలినుండి నవమాశ్వాసమున 599 వ పద్యము వఱకుఁగలదు. వ్రాఁత చక్కనిది. దోషములు గలవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ఇది కర్ణాటాధీశ్వరుఁడగు శ్రీకృష్ణదేవరాయని ప్రేరణమున, షట్చక్రవర్తులు మొదలగు పురాణపురుషుల కథలఁ గూర్చి రచియింపఁబడిన గొప్ప ప్రబంధము. తొమ్మిదవయాశ్వాసముతో ముగియునో మఱికొన్ని యాశ్వాసము లింకను గలవో తెలియదు. దీనికిఁ గర్త ఆపస్తంబసూత్రుఁడు, కౌండిన్యగోత్రుఁడు నగు రామభద్రకవి. రామాభ్యుదయ కర్త యీతఁడేయగును. వీరి యింటిపేరు పుత్తేటివారని లక్షణగ్రంథము లందుఁగలదు.

1840 వ సం॥ అక్టోబరు నెల ప్రాంతములందు బ్రౌను దొరగారు మెకంజీ లైబ్రరీనుండి దీని వ్రాయించిరట ! ఇది పనికిమాలిన గ్రంథమని వారు దలచిరి.

No. **856.** సకలకథాసారసంగ్రహము.

SAKALAKATHĀSĀRASAṄGRAHAMU.

Substance, paper. Size, $12\frac{1}{8} \times 8\frac{7}{8}$ inches. Pages, 591. **Lines, 16** on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, fair but full of mistakes.

The first volume contains the first four Āśvāsas and the second volume contains the Āśvāsas five to eight complete and the ninth Āśvāsa incomplete.

Same work as the above which was transcribed from this Ms.

(వి-వి.)—

అసమగ్రము. ఇది రెండు సంపుటములుగా నున్నది. మొదటి సంపుటమున నాల్గాశ్వాసములును, రెండవ సంపుటమున తర్వాతి దైదా

శ్వాసములును గలవు. రెండవ సంపుటమున నవమాశ్వాసము మాత్రము సమగ్రము. వ్రాంత మంచిది. తప్పు లెక్కువ.

ఇది నె 855 రు ప్రతి మాతృక.

పూర్వమువ్రాలె.

No. 857. సకలనీతికథానిధానము.

SAKALANĪTIKATHĀNIDHĀNAMU.

Substance, paper. Size, $12\frac{3}{4} \times 8$ inches. Pages, 191. Lines, 20 in a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good but full of mistakes.

Breaks off in the fourth Āśvāsa.

A Prabandha in five Āśvāsas narrating the stories of the kings who ruled in the Kaliyuga. The author Erraya, was the son of Kūcanāmātya of Śrīvatsagōtra. It is stated that the author also wrote Kokkōkam and Purāṇasāramu. This work has been dedicated to Tirumala Vēṅkaṭēśvarasvāmin and was written at the instance of Kuṇṭamukkula Pinabhairavamantri, chieftain of Koṇḍapalli and son of Saṅganāmātya younger brother of Mallamantri. The dedicatee of Kokkōkamu was the paternal uncle of this Pinabhairavamantri. For other particulars see the extracts given below.

Beginning :

ఉ. శ్రీలలనాధినాథుఁ డతసీకుసుమాంచితమూర్తి యష్టది
క్పాలకిరీటరత్న రుచిభాసిపదాబ్జుఁడు మిత్రసర్వభూ
పాలునిఁ గుంటముక్లనటభైరవపాత్రుని నేలు సత్కృపా
లోలుఁడు వేంకటేశ్వరుఁడు లోకములెప్పుడుఁ బ్రోచుగావుత౯.

* * * *

చ. వినుతియొనర్తు నాంధ్రసుకవీంద్రుల నన్నయభట్టుఁదిక్కయ
జ్వను నమరేశ్వరుం జెదలువాడ మహాత్ముని మాక(ర?)నార్యునా
[భౌమునిఁ
చనసుతుసోముభాస్కరుని జెన్నయునిం (జక్కయనుం) గవిసార్వ
వనరుహాపుత్రసన్నిభుల వర్ణితకావ్యకళావిధిజ్ఞుల౯.

* * * *

వ. అని . . యొక్క విచిత్రకథాప్రబంధంబు విరచింపఁ దలఁచి తన్మాతృకార్చనాపరాయణుండనైయున్న సమయంబున.

సీ. ప్రభవించె నేపీటి పర్వతాగ్రంబున
    నరిగిరీశ్వరుఁడు శ్రీనాయకుండు
వసియించె నేపీటి పర్ణితసాలాంత
    రమున మూలస్థాన రాజమౌళి
యుదయించె నేపీటి యుత్తరాశాతటీ
    భూషణీకృతనింబ పుట్టలమ్మ
పరియించె నేపీటి వలదిశాకోణంబు
    నందుగుబ్బటలశైలారమూర్తి
వినుతిగాంచిరి యేపీట విప్రరాజ
వైశ్యశూద్రాది బహువిధవర్ణసమితి
యట్టిపురరత్న మొప్పు భవ్యా(ంబు)జాత
మండితామరతమ(రు)వల్లి కొండపల్లి.

క. ఇటువంటి కొండపల్లీ
పుటభేదనమంత్రిమకుట భూషణమరిచ(రా)
కర(టక)టకవిభేదనఘుటనో
ద్భటుఁడగుకుంటముక్లపిన్న భైరవుఁడొప్పున్.

క. వనితాజన కందర్పుఁడు
ఘనదానఘనాఘనంబు కమనీయవిభా
దినకరుఁడు కుంటముకుల
పినభైరయ(వ)మల్లమంత్రి పృథుతరకీర్తిన్.

క. గురుశేఖరప్రభావుఁడు
తిరుమలయాచార్యుఁ డాత్మదేశికుఁ డన సు
స్థిరకీర్తి సప్తసంతతి
పరుఁడగుచినభైరవుండు ప్రతిదివసమునన్.

*   *   *   *

క. ఏనును దన్మంత్రీశ్వరు
నానతి నాస్థానమునకు నరిగి మనోజ్ఞా
సీనుఁడనై యున్నను బహు
మానముతోఁ జూచి మంత్రిమణి యిట్లనియెన్.

సీ. శ్రీవత్సగోత్రవారిధిపూర్ణశీతాంశుఁ
    డగుకూచిమంత్రికి నాత్మజుఁడవు

వివిధాష్టభాషాకవిత్వ వాచాప్రౌఢిఁ
పూర్వకవీంద్రులఁ బోలినాఁడ
వఖిలపురాణేతిహాసకావ్యస్మృతి
చయము రచించిన చారుమతివి
మాపినతండ్రైన మల్లమంత్రికిని గో
కోటకంబు చెప్పిన కోవిదుఁడవు
రసికులభినుతి సేయఁ బురాణసార
మనుపమంబుగ నాకిచ్చినట్టిప్రౌఢ
వట్లుగావున నొకటి నిన్నడుగఁ దలఁచి
యిచ్చుటికిఁ బిల్వఁ బంచితి నెట్టినార్య.

క. భావమునఁ దోఁచెఁ గలియుగ
పావనభూపాలకథలు బంధురకావ్య
శ్రీవెలయ నాంధ్రభాషను
గావింపఁగవలయు సుప్రకాశిత నాకున్.

* * * *

వ. అని కర్పూరతాంబూల కనకాభరణాంబరాదు లొసంగి యని
పిన . . .

* * * *

క. పాపవినాశనతీర్థ
వ్యాపారనిదర్శితాఘ వారణలీలా
టోపఘనగండశైల
స్థాపితవేంకటగిరీంద్ర సదనస్థితికిన్.

* * * *

వ. దండప్రణామంబులు సమర్పించి యేను రచింపంబూనిన సకల
నీతికథానిధానంబునకు నుపక్రమం బెట్టిదనిన.

* * * *

వ-మ. శ్రీమహితరూపపదసేవితసురేంద్రా
క్షేమకరతల్పగత శేషగతశోభా
భామహిత గంగవిభుభైరవసుధీహృ
ద్ధామతిరువేంకటనిధానజగదీశా.

* * * *

క. శ్రీకలితకుంటముక్కుల
శ్రీకరపినబయ్యామంత్రి శేఖరహృదయ
వ్యాకల్పకభూరుహ యు
ర్వీకమలాహృదయనాథ వేంకటనాథా.

(At the beginning of canto II.)

For the extract from the end of the work and for the colophon see under the next No. 858.

(వి-వి.)—

అసమగ్రమము. ఆదినుండి చతుర్థాశ్వాసమున కొంతదాఁకఁ గలదు. దీనితర్వాతి నె 859 రు ప్రతి దీనిమాతృక నె 858 రు ప్రతిలో దీనితర్వాతిభాగము గలదు. దీనిమాతృకలో నేర్పడిన గ్రంథపాతము లిందు మిక్కిలి హెచ్చుగాఁజేరినవి. వ్రాఁత చక్కనిది. శైథిల్య మించుక గలదు.

ఇది యైదాశ్వాసముల హృద్యప్రబంధము. ఇందు కలియుగపు రాజుల చరిత్రములు గొన్ని వర్ణింపఁబడినవి. విక్రమార్కుని కథలు ప్రధానముగాఁగలవు. బేతాళకథలున్నవి. అను ప్రసక్తములుగా చిన్నచిన్న నీతికథ లనేకము లున్నవి. అనేక నీతిశ్లోకముల కిందుఁ దెలుఁగుసేఁత గలదు. శ్రీవత్సగోత్రుఁడును కూచనామాత్యుని పుత్త్రుఁడును నగు నెల్లూరియ దీనికిఁగర్త. ఈతఁడే కొక్కోకపండితకృతమగు రతిరహస్యమును దెలిఁగించెను పురాణసారమని వేఱొకకృతినిగూడ నీతఁడు రచించెనట! అది గానరాదు. ఈకృతి గంగనామాత్యుని కొమారుఁడును, కొండపల్లి ప్రభువునునగు కుంటముక్కుల పినభైరవమంత్రి ప్రేరణమున నాతని యిష్టదైవమగు తిరుమలవేంకటేశ్వరస్వామి కంకితము సేయఁబడినది. కొక్కోకమును గృతిగొన్న మల్లమంత్రి యీ భైరవమంత్రికిఁ బిన్నతండ్రి. ఈ కృతిప్రేరకునకు 'పాత్రుఁడు' అని బిరుదు గలదు. ఓఢ్రరాజులపాలనము నది తెలుపుచున్నది. విశేషముల కుదాహృతపద్యములఁ జూచునది.

No. 858. సకలనీతికథానిధానము.

SAKALANĪTIKATHĀNIDHĀNAMU.

Substance, paper. Size, $13\frac{1}{2} \times 8\frac{3}{8}$ inches. Pages, 48. Lines, 25 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, fair but full of mistakes.

Incomplete.
Same work as the above.
For the beginning see under the previous number.

End:

వ. అంతను జ్జైనిపురవరాధీశ్వరుండు తనకూఁతురగు శశిప్రభయను దానిఁదెచ్చి మృగాంకదత్తునకు వివాహంబొనరించెనని ఋషీశ్వరుండు కథచెప్పి యన్నరవాహనదత్తునకుఁ దనమంత్రసామర్థ్యంబున వియచ్చరుండెత్తుకొనిపోయిన మదనమంజరికందెచ్చియిచ్చినఁ దనపురంబునకరిగి సుఖంబుండెనని వజ్రప్రభుండను విద్యాధరుండు వత్సేశ్వరునకుఁ జెప్పి సుఖంబుండెనని బలీంద్రునకు నారదుం డెఱింగించుటయును.

ఉ. గంధకరీంద్రశిక్షణ . . ఖండమహోజ్జ్వలపింఛమాలికా
బంధురకుంటముక్క పినభైరవపాత్రమనోజ్ఞనీజగ
ద్బాంధవతొండమాభిధనృపాలక సన్నుతిపాత్రపాత్రసా
గంధికవెంకటాద్రి మణికందరశాశ్వతనీలకంధరా.

క. భిల్లస్త్రీమందస్మిత
గల్లస్థలరచితమకరికామృదువల్లీ
వేల్లితకపోలమహితల
వల్లభపినభైరవేంద్ర వరహృదయేశా.

* * * *

Colophon:

గద్య. ఇది యష్టభాషాకవితాప్రవీణ నవఘంటసురత్రాణ కూచనామాత్యపుత్ర సుకవిమిత్ర వినయవిద్యావిధేయ యెఱ్ఱయనామధేయప్రణీతంబైన సకలనీతికథానిధానంబునందు సర్వంబును బంచమాశ్వాసము.

(వి-వి.)—

అసమగ్రము. చతుర్థాశ్వాసము నడుమనుండి కడముట్టఁ గలదు. వ్రాఁత తిన్ననిది. తప్పులు లేవు. శైథిల్యము లేదుగాని గ్రంథపాతము లెక్కువగాఁగలవు. అవి దీని మాతృకలోనివి.

No. 859. సకలనీతికథానిధానము.

SAKALANĪTIKATHĀNIDHĀNAMU

Substance, palm-leaf. Size, 9¾ × 1½ inches. Pages, 553. Lines, 5 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, old. Mode of writing, fair but full of mistakes.

Complete but breaks off in many places.

Same as the above.

Date of transcription :—The 14th day of the dark fortnight of the lunar month Śrāvaṇa in the year Rudhirōdgārin. Name of the scribe— Indupalli Bhavānīśaṅkara who copied from a Ms. of Basavarāju.

(వి-వి.)—

సమగ్రమే. కాని గ్రంథపాతములు పెక్కు లున్నవి. పెక్కు పత్రములు చినిఁగిపోయినవి. కొన్ని గానరావు. వ్రాత మంచిదే కాని తప్పులున్నవి.

ఇది పూర్వవర్ణితమగు పుస్తకమునకు మాతృక. గ్రంథాంతమందిట్లు గలదు.

"రుధిరోద్గారి నామసంవ్వత్సర శ్రావణ బ ౧౪ శే॥ సరికి సకల నీతికథానిధానం దినవహిబసవరాజు గారి ప్రతినున్న క్రమానను సంపూర్ణ ముగాను యిాందులపల్లి భవాని శంకరుడు వ్రాశెను."

No. 860. సత్యభామాసాంత్వనము.
SATYABHĀMĀSĀNTVANAMU.

Substance, paper. Size, $9\frac{1}{2} \times 7\frac{1}{2}$ inches. Pages, 285. Lines, 15 in a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Complete in four Āśvāsas.

A rare poem describing the amours of Lord Kṛṣṇa and Satyabhāma. The author Kāmēśvara Kavi *alias* Tirukāmakavi was the son of Kāmākṣi and Nāganakavi of Vēṅganāmātya family. The author, flourished in the court of Mūḍalagiri Nāyaka, of Madura in 1650 A.D. The author Kāmēśvarakavi was a great musician and wrote also several other works.

Beginning :

క. తొలుత నెయ విఘ్నమస్తని
పలుకక హరిహరులకైన బ్రహ్మకునైనన్
దలఁపొనగూడదు గావున
నలినోద్భవువిఘ్ననాథు నామదిఁదలఁతున్.

ఉ. శ్రీమహికన్యయాత్మకర చిన్మయముద్రికఁజూచె(చి?) దేమినా
నీమొనగుబ్బ లేనలము నీటిది మానఁగ లేనటంచుఁ దా

నామెయిదెచ్చి కల్మి వినతాళికొసంగుదునంట చెల్పుశ్రీ
రాముఁడు ముద్దులక్ష్మిధరారమణుం గరుణించుఁగావుతన్.

*　　*　　*　　*

మ. మునుగర్వంబున నాంధ్రభారతమహాంభోరాశి నన్న్యల్ కవుల్
మునుగందామ సముద్ధరించు వగ నింపు ల్మింపు సందర్భముల్
దనరంగా నొక రెండుతేపలఁ బ్రబంధశ్రేణి నిర్మించు న
న్ననసెట్టార్యునిఁదికళానాధ్వరిని హృద్యస్ఫూర్తిఁ గీర్తించెదన్.

*　　*　　*　　*

వ. అని . . . యేనభంగుర శృంగారరస తరంగిత వచన రచనానుబంధంబగు నొకకృ ప్రబంధంబు నిర్మించ నెంచియున్న సమయంబున.

క. లక్షణ లక్షిత కమలా
వీక్షణ పుంఖానుపుంఖ విభవోన్మేషా
నుక్షణ తతవిశ్రుతియై
దక్షిణమధురాపురంబు తనరు ధరిత్రిన్.

శా. ఆ వీటన్ . . . .

మ. జనులంజల్లనిమాపులందనుపుచున్ శంపాలతాంగుల్ నయం
బున వేవేల్ తనచెంతఁజేరి యుడిగంబు ల్సేయనంతంతకున్
ఘనతన్ దిక్కులరాజులెల్లఁబొగడన్ గర్ణాటరాజ్యేందిరన్
గనుసన్నన్ వరియించె ముద్దళఘురిక్ష్మా జాని రంజిల్లుచున్.

ఉ. అంతిపురంబునందగు సహస్రనిజాకృతి భావచిత్రలీ
లాంతరకైతవంబున మృగాక్షులకందఱ కన్ని రూపులై
యెంతయు ముద్దులక్ష్మి నర్వేశ్వరుఁడేలుఁ బదారువేలసీ
మంతినుల న్నిరంతరము మన్ననసేయుమురారి కైవడిన్.

*　　*　　*　　*

సీ. ఏవేళ నడిగిన హేరాళముగనిచ్చు
నేపాటి కవినైన నెలమిమెచ్చు
గుణమింత గలిగిన గణుతించిజను నేలుఁ
దప్పులన్నియుఁదాళి తలఁచుమేలు

నాయంబు గూర్చుచో నాయంబు పచరించు
నాశ్రితావళిఁ జాల నాదరించు
నిరసించు నెట్టి భూవరునైన ననిఁజెండు
సాధుగోష్ఠిని బ్రొద్దుజరపుచుండు
నిలనుగావునఁ జక్రవర్తులును రాజు
లార్గురు పదార్గురును గాని యన్యు లెనయె
యనఁగ సుగుణసమష్టిచే నతిశయిల్లు
సరససులభుండు ముద్దుళఘురి విభుండు.

* * * *

వ. వెండియు . . . . పంచ తిరువళి
రాజ సప్తాంగ హారణుండును, . . . నారుహాన్నిబ్బర గండుం
డును, ... కుంతూరిదుర్గనాయకుండును, ...
దక్షిణసింహాసనాధ్యక్షుండును, తిరుమలనృపాలకలశాంభోధి పూర్ణి
మాశశాంకుండును, ధరణీవరాహాంకుండును, కళ్యాణపరంపరోదార
కుమారముద్దు వీరనృపకల్పతరు తపఃఫలంబును, కమనీయగుణతగంగలిం
గాంబికా శుక్తిముక్తాఫలంబును . . . అగుముద్దళఘురి భూపాలుండు
నీరజబాంధవుం డుదయింప నొకనాఁడు . . . . .

మ. హితులున్ రాజుల మాత్యు లూడిగములున్ హేజీబు లార్యుల్ పురో
హితులున్ జ్యౌతిషికుల్ నటుల్ భటులు సాహిత్యప్రవీణుల్ కవుల్
మతిమంతుల్ బయకాండ్లు పాఠకజనుల్ మాష్కీలు వజ్రీలు నూ
ర్జితభక్తిన్ గొలువన్ మహావిభవముల్ చెల్వొంద నందంబుగాన్.

* * * *

శా. ఆరీతిన్ సభముద్దుళఘురి ధరాధ్యక్షుండు గొల్వుండితా
హేరాళంబుగ నయ్యెడ న్నడచుసాహిత్య ప్రసంగంబు గం
భీరప్రౌఢిమమించునన్ బిలిచి నెమ్మింబల్కె వీణాకన
ద్గౌరీపాణి సువర్ణకంకణ ఝుణత్కారానుబంధోక్తులన్.

చ. అనువుగ రుక్మిణీపరిణయంబును మున్ హవణించియార్యు లౌ
ననఁ దనియించినావు మము నప్రతిమంబుగ నవ్యకావ్య మిం
పునరచియించుమీ సొగసుపొడిమిమీఱఁగ సత్యభామసాం
త్వనమనఁ గప్పురంపు జలువం గెలువందిరుకామసత్కవీ.

* * * *

వ. అనిన విని తదాజ్ఞానుమతి నే నంగీకరించిన నతండు సబహుమానంబుగాఁ గర్పూరతాంబూల కనకచేలకమనీయ రత్నాభరణ స్తోమ గ్రామ ప్రదానంబుల నానందంబు డెందంబునఁ గ్రందుకొన నొనరించిన.

* * * *

వ. . . . . . తదీయవంశావతారం బభివర్ణించెద.

సీ. . . . .
రహిఁ జెలఁగుసారరుచిపూరరత్నహార
సహితవక్షోజకాఠిన్య సహనగణ్య
నవనవారుణ్యనటితాబ్ధి నందనార
సారసంబు ముకుందాంఘ్రి సారసంబు.

తే. దాన నొకజాతి జనియించి తనర నాత్మ
వాసనలు ఘుమ్మమన శుద్ధభావ మమర
నందుఁ దాఁ జెంది యుదయంబు నంచె జగతి
దీప్రభోగప్రభుండు నాగప్రభుండు.

క. ఆనాగవిభుఁడు గంగా
స్నానముగావించి విశ్వనాథుని కృప యెం
తేనిఁదగ విశ్వనాథ
క్ష్మానాథునిఁ గాంచె వేడుకలు సలువొందన్.

* * * *

ఉ. డెబ్బదిరెండు రాజులఁ గడిందితనంబునఁ గొట్టిపోరిలో
డెబ్బదిరెండు గెల్పులు వడింగయికొంచుసమగ్ర కీర్తిచే
నుబ్బుచు విశ్వనాథవసుధోత్పలబాంధవుఁ డొప్పునారుహ
న్నిబ్బరగండడంచుఁ దనునిద్ధరనందరు సన్నుతింపఁగన్.

శా. విద్యారణ్యతపోవిపాకవిభవావిర్భూత సింహాసన
ప్రోద్యద్దుర్గమభార్గవీ విజయలీలోన్నిద్రభద్రార్చనా
హృద్యప్రక్రియ నింటఁ జేర్చుకరణిన్ శ్రీవిశ్వనాథుండు చం
చదోగ్యగంబునఁ జెంచెఁదతఁరుణహెచ్చున్ శాశ్వతైశ్వర్యముల్.

క. ఆ విశ్వనాథనృపతికి
శ్రీపీరాజమకుఁ బెద్దకృష్ణనృపాలుం
డావిర్భవించెఁ ద్రిభువన
కోవిదసంస్తూయమాన గుణమణిఖనియై.

* * * *

ఉ. ఆ పెదకృష్ణభూవరకులాగ్రణికిన్ జనియించె సంతత
ప్రాపితకీర్తిహారి సుకృతై కవిహారి తతప్రతాపవ
ద్ధ్యాపవతం స ముక్తిపరిపోషణతోషిత శేషభోగి వా
ణీపతి పెద్ద వీరధరణీపతి కోప తిరస్కృతారియై.

* * * *

క. ఆ వీరవిభుఁడు తిరుమల
దేవి రమణీయ లీలఁ దేలుచువిశ్వ
ర్వీవిభుఁగుమార కృష్ణ
క్ష్మావరుఁ గస్తూరిరంగ జనపతిఁగాంచెన్.

* * * *

క. ఆ విస్స(శ్వ)నరపతివలన
నావిర్భూతంబుచెంది యఖిలప్రభుసం
భావితనిజవిజయప్ర
స్తావుఁడు శ్రీముద్దుకృష్ణజనపతి వెలసెన్.

* * * *

చ. కలుపుగ ముద్దుకృష్ణనరనాథశిఖామణిగాంచె వేడ్కతో
నిలపయిఁ జంద్రసూర్యు లుదయించి రొకో యనిలోకులెన్న ని
శ్చలగతి ముద్దువీరనృపచంద్రుని శాశ్వతకీర్తిసాంద్రు ని
ర్మలతరధీరతావిజితమందరుఁ దిర్మలభూపురందరున్.

* * * *

క. అల తిరుమల నరనాథుం
డలమేలమయందుఁగాంచె ననఘచరిత్రో
జ్జ్వలవిభవసాంద్రకీర్తులు
వెలయంగఁ గుమారముద్దువీరనరేంద్రున్.

* * * *

క. లలితహారభాషణ కుతూ
హల విజయవచస్సమంచితాత్మయునై తాఁ
గలితసుభద్రాభిధయై
యలరారున్ మధురనాయికాంబగణింపన్.

సీ. తిరుమలమేదినీవరుముద్దువీరధ
రాధినాథుండు మీనాక్షమాంబ
యందల చొక్కనాథావనీపాలు లిం

గాంబికయందుముద్దళఘరీంద్రు
నాజమాంబికయందు నచ్యుతేంద్రునిఁజిన్న
యచ్యుతు మధురనాయకమయందు
నారసింహాక్షమానాథశిఖామణి
నెనలేని వేడుకల్ హెచ్చిలంగఁ
గాంచె నెంతయుఁ గల్పద్రుపంచకంబుఁ
బాలమున్నీటిచందానఁ బ్రథితదాన
వర్తనంబునుగీర్తివిస్ఫూర్తిమెఱయ
సరససుమనోమనో విలాసంబుమె(నె)ఱయ.

*　　*　　*　　*

సీ. చోళంబు పగులనాభీలకరామర్ద
గాఢాగ్నిశిఖగీతి రూఢిపఱచి
మత్స్యంబు సుడివడ మండువేసవిఫ్రాఁట
గాటంపుఁబేరెండకడఁక నెఱపి
సింధుపుశోషింపసీమారవద్ఘోర
బాహుబజ్వలదర్పిపటిమఁబేర్పి
వంగంబుపై పైఁగరంగబంధురగంధ
వాహబాంధవకీల వైపుఁజూపి
పంపులకురాకదొరలు గర్వింపఁగినుక
వివిధ దేశమ్ములను దండు విడియునపుడు
తనరు వీరయ చొక్కనాథక్షితీంద్రు
చంద్రహాసనటద్ధామచండిమంబు.

*　　*　　*　　*

సీ. ఘనుఁడితండని మొనసిన కాందిశీక
పారసీకశకాంగబర్బర కళింగ
వంగ బంగాళ చోళ నేపాళ భయద
ఘనవిజయధాటి ముద్దులళ్ఘరికిరీటి.

*　　*　　*　　*

మ. జలవంశంబునఁ బుట్టురట్టు నతిచాంచల్యాయశంబుంజనన్
మెలఁగఁగోరి విశుద్ధవంశమున లక్ష్మీదేవి లక్ష్మీసతీ
తిలకంబై జనియించి సుస్థిరగుణాధిక్యంబుఁ జెందం దదా
కలనస్ ముద్దళఘేంద్రుఁడర్థిలిఁగనున్ గార్హస్థ్యధర్మోన్నతుల్ :

మ. సరసీజాక్షుఁడు చక్రధారియయి నిచ్చల్ హెచ్చు శ్రీముద్దుల
ళ్ఘరిశౌరిన్ మఱపించు నాత్మజునిలీలన్ శ్రీయనంబొల్చు బం
గరుసొమ్మైయది రుక్మిణీత్వము తగంగా ధారుణిన్ రుక్మిణీ
హారిణీలాంచన నన్నెగాంచెను సముద్యల్లోకముఖ్యస్థితిన్.

మ. అనఘుండైన కుమారుఁగాంచి శుభవిద్యామూర్తియానన్న కీ
ర్తినినల్వొందిరమావిలాసమమఱుస్ రీతిన్ విజృంభించి చ
ల్లనివేఁజూపులనందరిన్మనుపులీలంబొల్చె నాఢ్యత్వమా
నన ముద్దళ్ఘరి రాజమౌళిసతి మీనాక్ష్యంబ భాగ్యోన్నతిన్.

ఉ. ఆనృపచంద్రుతమ్ముఁడనిశార్చితనీలగళుండు సర్వవి
ద్యానిపుణుండు ధన్యుఁడువదాన్యశిఖామణి దివ్యకీర్తికాం
తానవమన్మథుండు కవితాచతురుండు చెలంగుజన్యసీ
మానటితోరుశౌర్యఖని యచ్యుతశౌరియశోవిహారియై.

* * * *

ఉ. బుద్ధులతావు మేలములప్రోవు గోనమ్ముల రేవు బొంట్లకున్
ముద్దులతావుచెండిదొరమూకలకున్ బలుగావు నర్థులా
పెద్దలవేల్పుటావు చినవీరనృపాలుతపంబులావు నా
ముద్దుల యచ్యుతాధిపుఁడు మోహనమూర్తి చెలంగునిమ్మహిన్.

ఉ. అన్నలుతమ్ము లీకరణి నందరు నొద్దికరై యశోరమన్
జెన్నువహించి రాముకృపచే నృపచేళిమరాజ్య సంపద
భ్యున్నతభోగభాగ్యుఁడయి యుర్విని సర్వనృపాలకోటిలో
నెన్నికకెక్కె ముద్దళఘురీంద్రుఁడు దివ్యమహామహోన్నతిన్.

శా. జాతైయింపుగఁబలుకుకులుకునునుపుల్ జగ్గుల్త గన్నిత్య క
ళ్యాణస్ఫూర్తి నెసంగ గాజతులు చాలా మించిరాణించఁగా
నేణాక్షీతతి ముద్దులళ్ఘరిధరిత్రీశుండు లాలించి తా
వీణావాద్యము నేర్పుమీటువగనొ వింతందనంతన్ రహిన్.

సీ. . . . .

చల్లఁదనముల్లసిల్లంగ నెల్లవారు
నౌర శాబాసు మేలు మఝ్ఝారె యనఁగఁ
బ్రౌఢి మెఱయంగ సాహిత్యరచనసేయు
నెపుడు ముద్దళఘురిశౌరి రిపువిదారి.

సీ. . . . .
భావరసములుతగహృద్యభరతవిద్య
నలవరచుఁ దాను బాలలనతనులీల
విదితరణకేలి శాత్రవవిపినకీలి
కవికమలహేళి ముద్దళ్ళవిరి భుమాళి.

* * * *

క. ఏవంవిధ సద్గుణమణి
కావలయాంచద్ధరావరాంగీహార
గ్రైవేయకాభిశోభియ
శోవిలసితధవళఘృణికి శూరాగ్రణికిన్.

* * * *

వ. అభ్యుదయపరంపరాభి వృద్ధిగానా యొనరింపంబూని నసత్యాభామా సాంత్వనంబను మహా ప్రబంధంబునకుఁ గథాక్రమంబెట్టిదనిన.

శా. శ్రీశుం డానరకాసురుం గెలిచి రాఁ జెల్వ ల్ప దార్వేలు తా
రాశం గూడఁగ నల్లుసత్య నెటులూరార్చెరనాసత్కథన్
ధీశక్తిఁ జనమేజయుండడుగఁ దా నెకొంన్న మోదంబుతో
వైశంపాయనుఁ డిట్లనెన్ మధుసుధావాద ప్రవీణోక్తులన్.

End:

కవి. వినుతకృపావన రమ్యకృపావన విభ్రమపావన దృకమలా
తనురుచిమానస సంభవమానసదాసనమాన సమగ్రయ శా
వననిధిసారవ(స) నాధిపసారస వక్రమసారస ఘనవిభవా
వనజభవాసనవారిజగద్యుతివారిజసారజయాభ్యుదయా.

Colophon:

గద్య. ఇది శ్రీకాళహస్తీశ్వర చరణారవింద మిళిందాయమానాంతరంగ జ్ఞానప్రసూనాంబికా కృపావలంబవిజృంభమాణ సారసారస్వత సుధాంతరంగ వెంగనామాత్యలింగన మఖివంశపావన విరచిత విద్యాధిదేవతాసంభావన దక్షిణ సింహాసనాధ్యక్ష తిరుమలకుమారాంతకరుణాకటాక్షలక్షిత స్వచ్ఛముక్తాగుళుచ్ఛసితచ్ఛత్ర చామరకళాచికాకనకాందోళికాది రాజోపచార ధీరజనహృదయ రంజకవచో విహారవల్లకీవాద నధురీణవర్ణ గీతాదిగాంధర్వ స్వరనవీనకల్పనాప్రవీణ కామాక్ష్యంబికానాగనకవిరాజనందనకలిత సకలబాంధవ హృదయానందకర సుకవిజనవిధేయ శ్రీకామేశ్వరనామధేయ ప్రణీతంబైన సత్యభామాసాంత్వనంబను మహా ప్రబంధంబునందు సర్వంబును జతుర్థాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పు లంతగా లేవు. శైథిల్యము. గ్రంథపాతములు లేవు.

నాల్గాశ్వాసముల యీ యపూర్వ ప్రబంధమున సత్యభామానునయకథ హృద్యముగా వర్ణితమయినది. గ్రంథకర్త శ్రీ కామేశ్వరకవి. తిరుకామకవియనియుఁ గలదు. దక్షిణ మధురాపురము రాజధానిగాఁ బాండ్యదేశము నేలిన ముద్దళఘుప్రభుని కీ ప్రబంధము కృతి సేయఁబడినది. గ్రంథకర్తయగు కామేశ్వరకవి శ్రీ కాళహస్తీశ్వర స్వామి భక్తుఁడు. మధుర దీశ్వరుఁడగు తిరుమలనాయకునిచే రాజాజ్ఞా సమ్మానములఁబడసినవాఁడు. కామాక్షి నాగనకవుల పుత్త్రుఁడు. సంగీతవిద్యావిశారదుఁడు. వీణావాదన చతురుఁడు.

No. 861. సత్యభామాసాంత్వనము.

SATYABHĀMĀSĀNTVANAMU.

Substance, palm-leaf. Size, 16½ × 1¼ inches. Pages, 188. Lines, 8 on a page. Character, Telugu. Condition, Slightly injured. Appearnce, old. Mode of writing, good but not free from mistakes and breaks off here and there.

Complete.

Same work as the above.

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పు లున్నవి. శైథిల్యమించుక కలదు. గ్రంథపాతములును గొలఁదిగాఁ గలవు.

పూర్వము వోలె.

No. 862. సత్యభామాసాంత్వనము.

SATYABHĀMĀSĀNTVANAMU.

Substance, paper. Size, 12½ × 7½ inches. Pages, 392. Lines, 24 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, good but not free from mistakes. Written on only one side of the paper. Different readings are interlined and the correct readings are given on the opposite blank pages.

Complete but pages 173—184 are wrongly bound.

Same work as the above.

The following note of Mr. Brown appears on fol. *2a*.

"The great theme of this book is Purusha Viraham on the part of Satyabhama and Stri Viraham (see 3–12) on the part of Cristna."

(వి-వి.)—

సమగ్రమే కాని 173 మొదలు 184 వఱకుఁగల పత్రములు 197 వ పత్రము తరువాత నుండవలసినవి. ఇది సంపుటీకరణమునఁదలి లోపము. పత్రము లొకవైపుమాత్రమే వ్రాయఁబడినవి. పాఠభేదములు పంక్తులనడుమ నిరికింపఁబడినవి; వానిలోని నిర్దుష్టపాఠము లెదురుగానుండు వ్రాయని పుటలమీఁద వ్రాయఁబడియున్నవి. వ్రాఁత చక్కనిది గాని నిర్దుష్టముగాదు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వమువోలె.

No. **863.** సత్యభామాసాంత్వనము.

SATYABHĀMĀSĀNTVANAMU.

Substance, palm-leaf. Size, 17 × $1\frac{3}{8}$ inches. Pages, 153. Lines, 7 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Complete.

Same work as the above.

సమగ్రము. కడపటి యాశ్వాసము తుదిపట్టు వదలిపెట్టఁబడినది. వ్రాఁత బాగుగానున్నదిగాని నిర్దుష్టముగాదు.

పూర్వమువోలె.

గ్రంథాంతపు తాటియాకు లోతట్టున నిట్టి వ్రాఁత కాగిత మొకటియున్నది :—

"రాజమండ్రి మకాం చిత్రాడ కాపరస్తులయిన చెలికాని ధర్మారాయునింగారివద్దినుంచ్చి మనుచరిత్ర సత్యభామాస్వాంతం కలవక పుస్తకం భాసం(నుం)బైల కొండ్డలరావు తెప్పించి మెస్తరు శి. పి. బ్రౌన్ ధోరగారి స్వంత్తముకుయిచ్చినాడు. ౧౮౩౮ వ సం॥ యేప్రిలు ౧౮ వ తేది రోజు జయ సం॥ చైత్ర శు ౭ శుక్రవారం. .... Condulrow inhabitant of Cocanada."

No. **864.** సమీరకుమారవిజయము.

SAMĪRAKUMĀRAVIJAYAMU.

Substance, paper. Size, $12\frac{1}{4}$ × 8 inches. Pages, 327. Lines, 20 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Complete.

A poem in five Āśvāsas describing the story of Hanūmat; the author Puṣpagiri Timmanna, was the son of Ōbaḷāmba, and Appayārya of Viśvāmitragōtra and Āśvalāyana sūtra. The author had two elder brothers named Vēṅkaṭakṛṣṇakavi and Vēṅkaṭakavi. The work under notice was dedicated to God Rāma. The author also translated into Telugu, the Subhāṣitatriśatī of Bhartṛhari and helped Kaṅkanṭ[1] Pāparāju and Ṭēkumaḷḷa Raṅgaśāyikavi in writing certain works. For other particulars see the extracts given below.

Beginning:

శా. శ్రీలీలం దిలకంబు కస్తురిని జిత్రించంగ నీచెక్కుట
ద్దాలం జూచెదని . . నానగదదుద్యతాఱంతికర్పూరరే
ఖాలక్ష్మింగన వింతయొంచమది చకఱంజూడు నాఁ జూచిపీ
ఠాళిన్నల్పుగమెచ్చుసీతనగు రామాధీశుఁజింతించెదన్.

* * * *

సీ. . . . .

స్వప్నమునమున్నునాకు సాక్షాతఱించి
తత్వమస్యాదివాక్య సంతతికి నర్థ
మెఱుకచేసినగురుఁడ నే నే యటంచు
నానతిచ్చినహనుమంతు నభినుతింతు.

* * * *

వ. అని . . . .

సీ. శ్రీగురూత్తమపాద సేవాగతాధ్యాత్మ
తత్త్వకవిత్వ మహత్త్వవిదుఁడ
నాశ్వలాయనసూత్ర హారివిశ్వామిత్ర
గోత్రాబ్ధిచంద్రుండఁ గుశలమతిని
నలపుష్పగిరియప్ప నార్యున కోబలాం
బకునుసుపుత్రుండ బ్రహ్మవేత్త
యైనవేంకటకృష్ణ యాగ్రణికిని వేంక
టాఖ్యకవీంద్రున కవరజుండ
సరసగుణయుతుండ వరకవితిమ్మనా
హ్వయుఁడ నేను జననమంది మనుట
కెల్ల ఫలముగల్గఁ గృతియొకఱటి రచింప
నూహసేయుచున్న నొకఱనాఁడు.

సీ. మాయన్నకృష్ణధీ మణియును మత్సఖుల్
ధన్యులంతర్ముఖుల్ తాడిపర్తి

పాపనార్యుని చెట్టఁ బట్టనోచినయ(యె ?) ల్ల
మాగర్భశుక్తిని మౌక్తికంబు
క్రియ నుదయించిన కేశవ పెరుమాళ్లు
ప్రబలవంశాబ్ధి తారాకళత్రుఁ
డగు చెన్న(న్న?) భట్టార కాగ్రకుమారుండు
రాజయోగవిదుండు రఘుపతియును
ఇష్టగోష్ఠినుండి హితులు గావుననాఁడు (దు ?)
నెమ్మదిని బ్రబంధ నిర్మితీప
గ్రమ్మి యునికి యెఱిఁగి నెమ్మియు సమ్మోద
మినుమడింపఁ బలికె రిట్టులనుచు ॥

*   *   *   *

మత్త. ధారతప్పక చెప్ప నేర్తు వుదారవాక్ప్రచురత్వమో
హోహారనాఁగఁ బ్రబంధ మొకట్టి యొకట్ట నాఁటనే సన్నుతా
చారముం బరతత్త్వ మార్గవిచారముం గల పేటి వా
కౌర తిమ్మనసత్కవీ రసనార్ధ గౌరవభారవీ ॥

*   *   *   *

ఉ. "నీవు కవిత్వతత్త్వముల నేర్పరివౌటకు సత్ఫలంబుగాఁ
బావని నీకు సద్గురుఁడు ప్రాణవిభుండు నభీష్టదైవముం
గావునఁ దచ్చరిత్ర లోఁడికంబుగఁ గూరిచి సేయుమా జగ
త్పావనమై ప్రవర్తిలఁ బ్రబంధము దుపకృతబంధముక్తికిన్" ॥

*   *   *   *

ఉ. వారి నుతించి మంచి మతి వాయుజుపుణ్య చరిత్ర లన్నియున్
గూరిచి తత్ప్రబంధమునకుం బతి నెవ్వరి సేతు నంచు లోఁ
గూరినజాలి నొండొకరిఁ గూడి వచింపక యొకనాఁడు గా
రీరమణాలయంబుకడ రేపటివేళ వసించి నిష్ఠతోన్ ॥

*   *   *   *

చ. రవిశశిమండలంబుల స్థిరత్వము మానక కొంతలోపలన్
దవిలినగాఢ్పవీడ కమనస్థితికై గురియందుడిందు బిం
దువు వెలిగ్రమ్మ నీక యటఁదోఁచిన రూపులు ద్రోయఁ గ్రమ్మరన్
దివిరిన నన్ను లేనగవు దేరఁగనుం గొనియా ఘనుండనన్ ॥

ఉ. ఓయిసుధీంద్ర నీవిమలయోగవిరోధము సేఁచురాము మే
మీయెలనాగ సీత వినుమే రఘురాముఁడ మామరుత్సుతుం

బాయకకొల్చితతత్కథ ప్రబంధముచే సెద వంకితంబుగాఁ
జేయుముమాకు నీకెఱుక చెల్వగునంచు నదృశ్యమాటయున్ ॥

* * * *

క. నూతన ఝుషకేతన సమ
చేతనమోహన మహావిశేషాకృతికిన్
శ్రీ తారుణ్యవతీసమ
సీతాలావణ్య రతికి శ్రీరఘుపతికిన్ ॥

వ. సమర్పితంబుగా నాయొనర్పంబూనిన సమీరకుమార విజయం బను మహా ప్రబంధంబునకు శ్రవణక్రియాప్రవణ జనామిత జనుపకృతా యత దుష్కృతలతాల (వి)చిత్రంబగు కథా సూత్రంబు బెట్టిదనిన.

End :

క. ఈ సామీరి చరిత్రం
బేసుజనుఁడు చదువుకొన్న హితమతివిన్నన్
వ్రాసిన మఱి వ్రాయించిన
నాసాత్వికుఁ డిహపరంబులందు సుఖయగున్.

తే. అనిసకల భూతజాతదయా గరిష్ఠుఁ
డగువశిష్ఠ మునిశ్రేష్ఠుఁ డాత్మనిష్ఠుఁ
డానతిచ్చిన హనుమన్న హత్త్వమెల్ల
వినితానందుఁ డానందమునఁ జెలంగె.

* * * *

ఉత్సా. దారుణప్రయోగ బాణధారణా నివారణా
వారణాభియాతి శౌర్యవైభవాదికారణా
కారణాత్మచిన్మ నోలగత్తమోనికారణా
కారణాతి దూరదైత్యగర్వహృన్మహారణా.

Colophon :

గద్య. ఇది శ్రీమదంజనాతనయ దయారస లసత్కటాక్ష వీక్షా మహత్త్వ సంప్రాప్తకవిత్వ విద్యావధానసుగుణ నిర్గుణధ్యాన వాసనా నిధాన మానసబిసపుష్ప పుష్పగిర్యప్పనార్య కుమారసమాశ్రిత బుధాచార గురుజనవిధేయ తిమ్మన నామధేయ ప్రణీతంబైన సమీర కుమారవిజయం బను మహా ప్రబంధంబునందు అర్జున శరసేతు భంగంబును, భీమునకు వరంబొసంగుటయు, పురుష మృగాగమనంబును, కింపురుష వర్షవర్ణనం బును నన్నది సర్వంబును సప్తమాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత చక్కనిది. తప్పులంతగా లేవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

అయి దాశ్వాసముల యీ యబ్బురపుం బ్రబంధమున బహు పురాణములనుండి హనుమంతుని కథ లెల్లనేర్చి కూర్చఁబడినవి. గ్రంథకర్తను ప్రఖ్యాతుఁడగు పుష్పగిరి తిమ్మకవి. ఆశ్వలాయన సూత్రుఁడు. విశ్వామిత్ర గోత్రుఁడు. అప్పనార్యుని కుమారుఁడు. వేంకటకృష్ణ వేంకట కవుల తమ్ముఁడు. ఈ కృతి శ్రీగామంకితము. ఈతఁడు భర్తృహరి సుభాషితత్రిశతిని దెనిఁగించెను. కంకంటి పాపరాజు, తేకుమళ్ల రంగశాయికవి, యీతనితోడ్పాటున గంథముల రచియించిరి. విశేషములకు దాహృత గ్రంథభాగములఁ గాంచునది.

No. **865.** సమీరకుమారవిజయము.

SAMĪRAKUMĀRAVIJAYAMU.

Substance, palm-leaf. Size, $18\frac{7}{8} \times 1\frac{1}{2}$ inches. Pages, 315. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Complete.

Same work as the above, which was transcribed from this Ms.

సమగ్రము. వ్రాత యొకమాదిరిగా నున్నదిగాని నిర్దుష్టము గాదు.

ఇది నెం 864 రున వర్ణితమగు గ్రంథమగుటయే కాక - యీ ప్రతికి మాతృకగాఁ గూడనున్నది.

పూర్వమువోలె.

No. **866.** సానందగణేశ్వరవిలాసము.

SĀNANDAGAṆĒŚVARAVILĀSAMU.

Substance, paper. Size, $7\frac{7}{8} \times 6\frac{1}{2}$ inches. Pages, 301. Lines, 14 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, good but not free from mistakes and breaks off here and there.

Incomplete.

A Prabandha in three Āśvāsas describing the greatness of Śivapañcākṣara, as found in the Skāndapurāṇa. The author Koṇḍamaḍugu Puruṣōttamakavi was the son of Veṅgamma and Giriyappa of Bhāradvāja gōtra. The author had a title "Kavigandhasindhura" and was a devotee of God Nṛsiṁha worshipped at Kaṁbagiri. The work was written at the instance of a Vaiśya sage Kiccaghana (of Kuñjēṭi family) who was the son of Vēṅgamāmba and Nāgiśeṭṭi of Mithunakula gōtra. For other particulars see the extracts gi\en below.

Beginning:

ఉ. శ్రీశుకవాణిమై కళలచేఁ జెలువందిన గౌరి భూరిలీ
లాశుభ లక్షణంబుల నలంకృతిగాఁ బరమేశునర్ధదే
హాశకు నెగ్గి కాంచిన మహామహిమాఢ్యుఁడు దూబగుంట్లవీ
రేశుఁ డశేషవాక్యముఖరీకృత సత్కృతి నేలుఁగావుతన్.

*   *   *   *

సీ. లోకసుశ్లోకి వాల్మీకిని గొనియాడి
యావ్యాసుపదయుగం బర్థిఁదలఁచి
తగుభక్తితోఁ గాళిదాసుఁ బ్రశంసించి
తతవాక్యములదండి దండిఁబొగడి
ప్రకటభాషాభూతి భవభూతినుతియించి
పాండితీయధురీణు బాణునుడివి
నిగమాగమవిహారుని మయూరు భజియించి
భజితార్య నయ్యన్నపార్యుఁ దిక్క-
కవిని నాచనసోము భీమవరభీము
రంగనాథాగ్రగణ్యు భారవిని వీర
భద్రశివభద్ర భాస్కరప్రకట సంస్కృ
తాంధ్రకవులనుఁ గై మోడ్పు లాచరింతు.

*   *   *   *

వ. అని యభీష్ట దేవతాప్రార్థనంబుఁ జేసి సుకవి సముదయ హృదయానందం బొనర్చి కుకవినికర నింద లందంద కావించి యనంతరంబు నిదురించినయెడ.

సీ. . . . .
దివ్యతేజంబుతోడ సంభావ్యలీల
గలిగి నాస్వప్నమునను సాక్షాత్కరించి

బాలకయటంచుఁబిలిచి నాపాల నిలిచి
పరమగుణభద్రుఁ డ వీరభద్రుఁడనియె.

*   *   *   *

క. సానందగణేశ్వరకథ
మానితమతిసత్ప్రబంధమణిరాయదివా
నానిగమవచనములవలె
నైనది నాకంకితముగ నర్పింపుమనా.

*   *   *   *

క. ఏతత్కృతిపతివంశము
చేతోముద మొదవ వినుతి చేసెద భూవి
ఖ్యాతిగ సుమహాత్కవితా
పూతమతిస్ఫురితవితతభూషణ మనుచున్.

శా. సాలంకాయనమౌని పూర్వమున భాస్వద్దివ్యతేజోధనుం
డాలీలానిధివంశసంభవులలో నత్యుజ్జ్వలాచారవా
గ్జాలుల్స (ర్స) త్కథను లుకుబేరసదృశుల్సౌభాగ్యభాగ్యోదయుల్
మేలింపొందిన వైశ్యవర్ధనులు గాంభీర్యామితౌదార్యులుఁ.

క. ఆ పుణ్యపురుషు లమిత
వ్యాపారు లనంగఁబ్రబలి వాసవకన్యా
దీపితకృపచే వర్ధిలి
రాపరమదయాళు లాత్మలందొకవీకఁ.

సీ. శ్రీ నగేశ్వర (. . .) శ్రీపాదపద్మసే
వారంభసంభ్రమోదారులగుచు
వింధ్యవాసిని గంగ వెలయుంగ నుతిఋంచి
నారు సంతతకళాధారులగుచు
ధరజనార్దనమూర్తివరముచే విస్ఫూర్తి
సరసంబుగన్నారు సభ్యులగుచుఁ
గమనీయముగఁగోనకమలా ప్రసాదంబు
వహిగాంచినారిలావాసులగుచు
గరిమఁ బదునెన్మిదిపురంబు లురుతరముగ
నపుడుగల్పించినారు సత్యాత్ములగుచు
ధన్యులనమించినారు మూర్ధన్యులగుచు
భాసురార్యాంఘ్రిసేవాప్రభావులగుచు.

*   *   *   *

క. కుఁజేటికులశిఖామణి
రంజితసాద్గుణ్యగణవిరాజితతేజః
పుంజనభోమణి యనఁదగు
మంజులఘృణి నాగిసెట్టి మహిమోన్నతుఁడై.

సుగంధి. మిథునకులగోత్రమున మేటియన మించెఁ
మధురవాక్తతి వెంగమాంబను వరించెఁ
బుధవినుతసుమతియనుపోణిమిరహించెం
గధితవైఖరిఁగిచ్చఘనసుతునిఁగాంచెఁ.

చ. అతనిసహోదరుండు వినయాభినయాతిమతిప్రతీతశా
శ్వతశుభలక్షణుండు విలసత్ఫలసత్కృతిభారతీచమ
త్కృతినతిమేధబోధగపరించిచరించిన నిత్యసత్యశో
భితకుతుకాభిరాముఁడు గభీరగుణాఢ్యుఁడుబుచ్చనాఖ్యుఁడుఁ.

* * * *

మ. మునునేఁజెప్పినబుచ్చనాహ్వయునిసత్పుత్రులు చారిత్రకీ
ర్త్యనవద్యప్రియులాశ్రితామరతరుల్ హర్యంఘ్రిపంకేజపూ
జనదీక్షాసువిచక్షణేక్షణకళాంచచ్చారు గంభీరభా
జనులౌ నాగయరామధీమణులు భాషాభూషణు ల్వారిలోఁ.

ఉ. నాగఘనుండు పండితజనస్తుతిమేధ దలంచిచూడఁబు
న్నాగఘనుండు సజ్జనమనఃప్రమదాతి సమాఖ్యయందుఁబు
న్నాగఘనుండు భూసురగణంబులపాలిటి కోనదేవసే
నాగఘనుఁడు వైశ్యకులనవ్యసుధాకరుఁడెంచిచూడఁగఁ.

ఉ. రాముఁడుతమ్ముఁడాతనికిరాట్సభలందుఁదలంపసత్కృపా
రాముఁడు సాత్వికంబుననె రాముదమీనెలకొన్న భార్గవీ
రాముఁడుచాకచక్యమునరాజిలు మోజులరాజరాజులో
రాముఁడు తోడునీడనుధురంబువహించెను నాగిశెట్టికిఁ.

సీ. ఆకిచ్చఘనకుమారాగ్రేసరుఁడు చిద్వి
లాసంబుమీసంబు గాసహించి
సలలితాశాపాశములు మనోవీథిలో
పలఁ బోవనాడిసంభ్రమముగూడి
లక్ష్యలక్షణకళాలంకారనిశ్శంక
భిరుదాంకుఁడనుదారిఁ బేర్మిగోరి

వాచామగోచరంబై చెల్వొగను పర
బ్రహ్మప్రభావంబు భావనంబు
గా మెలంగించి వృజినసంఘముఁగలంచి
పంచవింశతితత్వప్రపంచసత్వ
మాత్మ నూహించి సాత్వికం బభినయించి
యలరె విఖ్యాతిచేత నయ్యావధూత

(Here are wrongly written four passages that ought to have been written after the stanza marked 43; but in this extract, the passages are given in their right place.

దీని తరువాతి 14 బంతులును 43 వ సంఖ్యగల పద్యము తరువాత నుండవలసినవి. ఇకక్కడనుండుట తప్పు. ఇందు ఎత్తి వ్రాయుటలో ననుక్రమముగానే వ్రాయఁబడినవి.)

* * * *

శా. ఆ పుణ్యాత్ముఁడు దూబగుంట్లనగరార్యానందనవ్యాపక
త్వాపోజ్యోతికి వీరభద్రపతి కేతణార్యసద్రత్నమా
లావల్యంకిక నియ్యనెయ్యమునఁజాలాచిత్తపద్మంబులో
దీపింపన్నుఁబిల్వఁబంచిలలితోక్తి స్నతత్కృతిం జేయఁగన్.

వ. ఇట్లనియె.

శా. ఆపస్తంబసుసూత్రకొండమడుగూద్యద్వంశజాగిర్యప
శ్రీపార్వత్యుపమాంగవెంగమసుతాశేషాహిభాషాగభీ
రా పాండిత్యధురంధరప్రబల భారద్వాజగోత్రోద్భవా
నీపేర్మిం బురుషోత్తమాఖ్యసుకవీనిర్మింపు మేతత్కృతిన్.

మ. అని తాంబూల సుగంధవస్త్రములు నెయ్యంబొప్ప నిప్పించి ప
ల్కినచో నామదినొయ్యనియ్యకొని మే ల్మేలంచు సానందస
న్మనిలో కేశు చరిత్ర మేనుడువ సమ్మోదంబుతోఁ దేనెత్రా
వనుజీతంబడుగంగ నేల యని తేవంబూనినానీక్రియన్.

క. మదవద్రిపునాశనునకుఁ
గదనజయాటోపవిపులఖడ్గద్యుతిసం
పదకుటిలకేశునకు స
ద్విదితచిదాకాశునకును వీరేశునకున్.

* * * *

వ. సమర్పితంబుగా నాయొనర్పంబూనిన సానందగణేశ్వర విలాసంబనుమహాప్రబంధంబునకుఁ గథాక్రమం బెట్టిదనిన.

End:

క. అని శౌనకాదిమునులకు
ఘనుఁడగుసూతుండు శివునికరుణాకలనా
ననమున నీకథ వినుపిం
చిన నిది విని వారు ముదముఁ జెందిరి గరిమన్.

* * * *

మాలిని. పరహితగుణముద్రా భద్రకాళీవినిద్రా
చిరతరవరరౌద్రా చిత్కళాలోలనిద్రా
సరసరుచిసముద్రా సన్నుమద్రామభద్రా
విరుచిరమతిభద్రా విశ్వభృద్వీరభద్రా.

Colophon:

గద్య. ఇది శ్రీమత్కంబగిరి నరసింహపదారవిందవందన సదానంద కందళితాంతరంగసముత్తుంగ సాద్గుణ్యాసకలకళా ప్రవీణతాఖండపాండిత్యకొండమడుగన్వయ విరాజద్భారద్వాజసగోత్రపవిత్ర ప్రభావిభాసమానమహనీ యాయ్యలూర్య గ్రహారాదికానేక శాశ్వతైశ్వర్య భరణ గిరియప సుధీవరేణ్యానంద నాంధ్రభాషా విశేష పురుషోత్తమకవి గంధసింధుర ప్రణీతంబైన సానందగణేశ్వరమునిచరిత్రంబను మహాప్రబంధంబునందు సర్వంబును దృతీయాశ్వాసము సంపూర్ణము.

(వి-వి.)—

సమగ్రము. కొన్ని స్థలములందు పద్యము లనుక్రమముగా లేవు. వ్రాఁత బాగుగానున్నది గాని దోషములు హెచ్చు. శైథిల్యము లేదు. అక్కడక్కడ గ్రంథపాతములును గలవు.

శివపంచాక్షరీమంత్ర మాహాత్మ్యముం బ్రకటించు నీకథ స్కాంద పురాణముననుండి గ్రహింపఁబడినది. భద్రదత్త పూర్ణవిత్తుల కుమారుఁడగు సానందుఁడు నరకబాధలను వినఁజాలక జాలిపడి యమలోకమునకుఁబోయి శివ పంచాక్షరీ మంత్రోచ్చారణచే నచటి పాపులనునరకబాధా విముక్తులఁజేసి శివుని దర్శించి తదనుగ్రహమున గణేశుఁడయి మోక్షమందుట యిందలి కథ.

గ్రంథకర్తయగు కొండమడుగు పురుషోత్తమ కవి భారద్వాజ సగోత్రుఁడు; వెంగమ్మయు గిరియప్పయు నితని తలిదండ్రులు. ఇతఁడ య్యలూరగ్రహారమున్నగు సొత్తులుగలిగి శ్రీమంతుఁడై యుండెనట. కంబగిరి నృసింహస్వామి భక్తుఁడగు నీ గ్రంథకర్త కవి గంధ సింధుర

బిరుదముగలవాఁడు. వైశ్యజాతుఁడై యవధూతచర్యవహించిన కుంజేటి కిచ్చఘునుని ప్రోత్సాహముచేత నీగ్రంథము రచియింపఁబడి దూబగుంట్లలో నున్న వీరభద్రస్వామికంకితము చేయఁబడినది. మిధునకులగోత్రులగు వెంగమాంబయు నాగిసెట్టియు నీకిచ్చఘునుని తలిదండ్రులు. ఇతని వంశవిషయము నుదాహృతపద్యములఁబట్టి తెలిసికొననగును.

No. 867. సానందగణేశ్వరవిలాసము.

SĀNANDAGAṆĒŚVARAVILĀSAMU.

Substance, paper. Size, $12\frac{3}{8} \times 8\frac{1}{4}$ inches. Pages, 121. Lines, 23 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, new. Mode of writing, good, but not free from mistakes.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. కొన్నిచోట్ల పద్యములవరుస సరిగా లేదు. వ్రాఁత తిన్ననిదే. తప్పులున్నవి. గ్రంథపాతము లకటడకటడ కలవు. పూర్వమువోలె.

గ్రంథాంతమందిట్లు గలదు.—

"మొకాబిలా చాయడమయినది. వారణాశి రామస్వామివ్రాలు. కొఱ్ఱిపాటి చెన్నప్పవ్రాలు."

No. 868. సానందోపాఖ్యానము.

SĀNANDŌPĀKHYĀNAMU.

Substance, paper. Size, $12\frac{3}{4} \times 8$ inches. Pages, 226. Lines, 20 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, good but full of mistakes.

The variations in the readings are interlined. Breaks off here and there.

Complete.

Similar to the work described under No. 865 *ante*. The author Kōṭa Śivarāmakavi, son of Alamēlmaṅga and Bāpanayya, says that he wrote this work at the instance of his preceptor Sadāśivaguru and has dedicated it to God Śiva worshipped at the śaiva shrine Śri Kāḷahasti-kṣētra. It is said that the author was a devotee of Kāḷī. For other particulars see the extracts given below.

Beginning :

శా. శ్రీకాళీరమణీమణీపరిణయ శ్రీవేళఁ గౌతూహలా
స్తోకుండైతుహినాచలేంద్రుఁడు భవద్గోత్రాన్వయాధిక్యముల్
మాకుం దెల్పుమటన్న నొండనక లీలామందహాసాంకుర
వ్యాకోచాననుఁడైనధూర్జటిమదీయాభీష్టము ల్సల్పెడున్.

*   *   *   *

సీ. . . . .
భర్మమంజీరమంజులార్భటులు చెలఁగఁ
జారుశృంగార మోహనాకారలీల
లెసఁగ సాక్షాత్కరించి మదీప్సితంబు
లిచ్చు శ్రీకాళికాదేవి నిచ్చఁ గొలుతు.

*   *   *   *

వ. ఇవ్విధంబున నిష్టదేవతాభివందనంబును శిష్టకవివందనంబును దుష్టకవినిందనంబునుం గావించి యొకమహాపుణ్యకృతి సేయందలంచి యున్న సమయంబున.

సీ. ఏమహాత్ముఁడు దక్షిణామూర్తిగతి శిష్య
తతికి బోధించె నద్వైతబోధ
యే రాజమాన్యుండు సారచిత్రకవిత్వ
గరిమఁ బ్రబంధసంఘములు సేసె
నేరమ్యగుణశాలి శ్రీరాజయోగసం
యోగవిజ్ఞానైక యుక్తి వెలసె
నేసంతతానందుఁ డీశ్వరచరణాబ్జ
సేవామహాద్భుత సిద్ధిఁ గాంచె
నట్టియభినవధూర్జటి యస్మదీయ
దేశికస్వామి కరుణానిధేయుఁ డగుచు
వచ్చి నాచేయుపూజల కిచ్చ మెచ్చి
పలికె నిట్లని మధురవాక్పటిమ మెఱయ.

*   *   *   *

క. సానందోపాఖ్యానము
పూని వచింపంగఁ గలుగుఁ బురుషార్థము పు
ణ్యానూనకీర్తి శోభలు
మానితముగ వెలసెదీవు మహిలో ననినన్.

చ. గురుచరణాంబుజాతములు గొల్చి తదీయకటాక్షవీక్షణాం
కురితవిభూతి పెంపెసఁగ గోరి వచింపఁగఁ బూనినట్టి సుం
దరతరకావ్యసుందరికి నాథుఁ డెవండని చింత సేయ న
ప్పరమశివుండు నాహృదయ పద్మమునందు వెలింగెనత్తఱిన్.

శా. శ్రీకాళద్విపనాథుఁడీశ్వరుఁడు మా చేతోంబుజాతంబునం
దా కళ్యాణము గాఁగఁ దోఁచునని భద్రానందయుక్తుండనై
యీ కావ్యాధిపుఁ డమ్మహాత్ముఁడు నిజంబిట్లౌట మద్భాగ్యరే
ఖాకౌశల్యవిశాలభూతి కవిలోకంబర్థిఁ గీర్తింపదే.

* * * *

సీ. తత్క్షణంబున సర్వ ధర్మస్వభావుండు
సమయవిశేష దీక్షాప్రవీణుఁ
డుత్తమగుణశాలి యోగైకవిజ్ఞాని
యాగమతత్త్వ రహస్యవేది
శివపాదపంకజ సేవానురక్తుండు
చిన్మయాత్ముఁడు సదాశివగురుండు
వేదాచలస్థాన విహరణోన్నిద్రుండు
కరుణాకటాక్షసం కలితుఁడగుచు
రమ్ము శివరామ నీకు యశమ్ముగలుగు
నిమ్మహాకృతికాళహస్తీశుపేర
నంకితము సేయు మన్న దేహంబుపొంగి
యటులె చేసెద నన్న లెస్సాయె ననిన.

క: శ్రీకాళహస్తినాయకుఁ
డీకవితాకన్యకకు నధీశ్వరుఁ డనుచున్
జేకొని మద్వంశక్రమ
మేకొంతనుతింతుఁ జిత్తమిగురొత్తంగన్.

* * * *

ఉ. మేనక మోవితేనెలకు మిక్కిలిఁ జొక్కిన వశిష్ఠుతోఁ జలం
బూని యెదిర్చి బ్రహ్మఋషి యౌననిపించుకొ నెంద్రిశంకుభూ
జానికొసంగెఁ దాబదులు స్వర్గము స్రష్టయొనర్చు సృష్టికిన్
బూని సృజించె సృష్టిమునిపుంగవుఁ గౌశికు నెన్నశక్యమే.

క. ఆకాశికగోత్రాబ్ధిసు
ధాకరుఁ డఖిలైకదానధర్మవిలాసు
శ్లోకుఁడు చెంగనయనం
గాకీర్తివహించెఁ గోటకరణంబగుచున్.

తే. అతఁడు కాళమ్మవలనఁ గృతార్థుఁడైన
పొట్టినాయనిఁ బడసె నాపుణ్యశాలి
రూపరేఖాగుణశ్రీల రూఢిగన్న
పరమసాధ్విని సూరమాంబను వరించె.

సీ. అనఘూవరులకుఁ బావనచారిత్రుఁ
డగు వేంకటాద్రి నిత్యాన్న దాన
పరుఁడైనయన్నాంచి (ణచిన్న)పద్మయగురువయ
యనగుణవంతులై నట్టిసుతులు
పొడమిరి నలుగురు పొలుపొంద వారిలో
నారీజనైక కందర్పమూర్తి
మహితాత్ము డన్నాంచిఁ మానవేంద్రులసభా
స్థలిఁ బ్రసిద్ధివహించె ధన్యుఁడనఁగ
కోటసీమకుఁగరణమై గురువిలాస
పరమసద్గుణమణి గణాభరణబిందు
భరణశరణాగతత్రాణ కరుణయగుచుఁ
జెలఁగు కామాక్షమాం బను జెట్టపట్టె.

క. కామాక్షమాంబయందు మ
హామహుఁడన్నాంచి గాంచె నతులితతేజో
ధాముల వినయోద్దాముల
భూమానితనాములైన పుత్రాగ్రణులన్.

క. అందగ్రజుఁడై విభవము
లందెను బెదబాపనయ్య యాతనిగారా
బుందమ్ములు మనిరి కళా
విందులు చినబాపనయ్య వేంకటపతియున్.

ఉ. వారలలో మహాగణకవర్యుఁడు శాంతుఁడు [illegible] నవైభవో
దారుఁడు బాపనయ్య వసుధాస్థలిలో వెలసె న్సమస్తథా

శ్రీరమణాగ్రగణ్యులు సుధీమణు లార్యులుబంధువర్గముల్
గూరిమి సన్నుతింప ననుకూలనిజస్థిర ధర్మమార్గుఁడై.

*   *   *   *

ఆ. బాపనయ్య యొసఁగు బాపనయ్యల కగ్ర
హారమౌక్తికాగ్ర హారవార
సారభూరిగంధ సారరత్నాంబర
మాన్యమాన్యతతులు మహిమ వెలయ.

తే. అతనియర్ధాంగ లక్ష్మమ్మయతిశయిల్లుఁ
గళలుగలబొమ్మ పతిభక్తిగలుగుకొమ్మ
భాగ్యములతీవి సకల సంపదలదీవి
మహితగుణపేటి యల మేలమావధూటి.

*   *   *   *

క. ఆ దంపతుల పురాసం
పాదితపుణ్యప్రభూత భాగ్యం బనఁగా
నాఁది జనించెఁ గురువయ
యాదటఁ బాపన్నరామనాఖ్యులుపొడమన్.

క. అందగ్రజుండు గురువయ
మందారశతారతార మహనీయయశ
స్సుందరుఁడై పుణ్యకళా
బృందంబుల వెలసెఁ బ్రజలుప్రేమ నుతింపన్.

క. అతని సహోదరుఁడు నిజా
శ్రితజనపరిపాలనైకశీలుఁడు నిరత
క్షితిధరకార్ముకపూజో
న్నతుఁ డతనినుతింపఁ దరమె నరమాత్రులకున్.

సీ. ఏధన్యుఁ డఖిల రాజాధిరాజులచెంత
నఘటనఘటన సామర్థ్యమెసఁగ
నేధీరుఁ డుద్యద్విరోధి సంఘంబుల
మెదలంగనీయక మదమణంచె
నేమహాచతురుఁ డుద్దామమేధాశక్తి
వరుస లెక్కలుగూడి వ్రాయఁదొణఁగె
నేఘనుం డీశజటాఘుమంఘుమితధు
న్యారవోక్తుల భాషలాడ నేర్చె

నతఁడుసామాన్యుఁడే సమస్తావనీశ
మంత్రతంత్రకళా శ్రీసమంజసైక
మూలభావక్రియా లోలశీలశాలి
కవనవాక్కేళి పాపయ గణకమౌళి.

వ. అతనికిఁ దస్మూఁడన్మధుర సాధికనవ్యవిచిత్ర సాహసీ
కృతిరచనాచమత్క్రియలఁ గీర్తివహించిన రామనాఖ్యుఁడన్
సతతముఁ గాళికాంబపద సారసయుగ్మముఁ గొల్చి తత్కృపా
ప్రతిభవహించి దివ్యతరభవ్య తరాత్మగురుః ప్రసాదినై.

వ. కృతిపతియగు కాళహస్తిపతికిఁ బునఃపునః ప్రణామంబులుగావించి యమ్మహాదేవుం డవాఙ్మానసగోచరుండయ్యును భక్తసంరక్షణ విచక్షణాక్షీణదీక్షాదక్ష సగుణస్వభావుండగుటఁ నానేర్చువిధంబునఁ దదీయ మహిమం బభివర్ణించెద.

* * * *

సీ. . . . .
సౌఖ్యసంభూతియై సదాశాంతుఁడగుచు
భూతముల కెల్ల నాధారభూతుఁడగుచు
వెలయుదక్షిణకైలాస నిలయుఁడీశ్వ
రేశ్వరుండైన కాళహస్తీశ్వరుండు.

క. ఏవంవిధగుణలీలా
పావనపుణ్యప్రభావ బంధురమతికిన్
దేవప్రదత్త వాగ్రే
ఖావిశ్రుతకృతికి దక్షకన్యాపతికిన్.

* * * *

వ. సమర్పితంబుగా నాయొనర్పంబూనిన సానందోపాఖ్యానంబునకుఁ గథాసంవిధానం బెట్టిదనిన.

End:

వ. అని చెప్పి కౌతూహలోపేతుండై సూతుండు మౌని వ్రాతంబున కిట్లనియె.

శా. ఆచంద్రాంబుజమిత్రసప్తనగతారాంబోధియై నిల్చుఁగా
కీచ్చారిత్రమిచెవ్వరేనివినినన్ హేలాగతిన్ వ్రాసినన్
ప్రాచుర్యంబుగ వారికబ్బు ధనలాభక్షేమసౌభాగ్యలీ
లాచంచద్విభవంబు లీశ్వరకృపాలాలిత్యవీక్షోన్నతిన్.

* * * *

క. సానందచరిత్రం బిది
యానందము మీఱ వినినయంతనె కలుగున్
శ్రీనందనమదహారిచి
దానందపురంబు సంతతానందంబై.

* * * *

పం. హారిత్పటీపటీరహీరహారజిద్విభాధరా
ధరాధరాప్రదీప్తరత్న ధామచత్వరోదరా
చరాచర దిసర్వభూత జాతజీవనాకరా
కరాంతరస్ఫులింగకీలి కాదవానలాశిరా.

Colophon:

గద్య. ఇది శ్రీమత్కాళికాంబావరప్రసాదలబ్ధసాహిత్యవైభవసదా శివస్వరూప సద్గురుచరణారుణరాజీవసేవాసమాసాదిత ద్వైతానుభవ కౌశికగోత్రసుధార్ణవపరిపూర్ణకైరవబాంధవకోటి బాపనయ్యతనూభవసవి నయగుణవిధేయ శివరామనామధేయప్రణీతంబైన సానందోపాఖ్యానం బను మహాప్రబంధంబునందు సర్వంబును బంచమాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత చక్కనిది. తప్పులు చాలఁగలవు. పాఠభేదములు బంతులనడుమ నిఱికింపఁబడినవి. గ్రంథపాతము లక్కడక్కడఁ గలవు.

ఇది నె 865 రున వర్ణితమైన గ్రంథమువంటిదే. అదేకథ యిందు వర్ణితమైనది. కాని యిది దానికంటె విస్తృతమై యుపకథలతోనున్నది. కోట శివరామకవి యేతద్గ్రంథకర్త కౌశికగోత్రుఁడు, కాళీభక్తుఁడు. అలవేలమ్మ బాపనయ్యలకొడుకు. సదాశివగురుని శిష్యుఁడు. ఈతని వంశమున పూర్వు లనేకులు గణకశ్రేష్ఠులట! మఱికొన్ని విశేషములు దాహృతపద్యములఁబట్టి తెలిసికొనునది.

No. 869. సానందోపాఖ్యానము.

SĀNANDŌPĀKHYĀNAMU.

Substance, paper. Size, 11¾ × 7 inches. Pages, 131. Lines, 23 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, good, but full of mistakes.

Wants the last portion of the fifth Āśvāsa; otherwise complete.
Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. పంచమాశ్వాసము లేదు. వ్రాతచక్కనిది. తప్పు లున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు గలవు.

పూర్వమువలె.

No. **870.** సానందోపాఖ్యానము.

SĀNANDŌPĀKHYĀNAMU.

Substance, palm-leaf. Size, $13\frac{3}{4} \times 1\frac{1}{4}$ inches. Pages, 122. Lines, 6 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, old. Mode of writing, bad and contains mistakes.

Complete.

Same as the above.

(వి-వి.)—

సమగ్రము వ్రాత చక్కనిదిగాదు తప్పులు గలవు. అతిశిథిలము. గ్రంథపాతములు గలవు.

పూర్వము వలె.

No. **871.** సానందోపాఖ్యానము.

SĀNANDŌPĀKHYĀNAMU.

Substance, palm-leaf. Size, $18\frac{5}{8} \times 1\frac{3}{4}$ inches Pages, 124. Lines, 9 on a page. Character, Telugu. Condition, very much injured. Appearance, very old. Mode of writing, good but full of mistakes.

Complete in five Āśvāsas.

Same as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాత బాగుగా నున్నదిగాని దోషలు హెచ్చు.

పూర్వము వలె.

ఆశ్వాసాంతములం దిట్లుగలదు :—

"శ్రీరావపేట రావరాయనమః. శ్రీ యిందుకూరిపేట విశ్వేశ్వరాయనమః. కొండూరి వేదేశ్వరాయనమః. శ్రీ మంగల్లి భీమేశ్వరాయనమః. శ్రీ చెన్నవరప్పాటు నళసాని సాంబశివాయనమః. శ్రీగురు సారంగమఠ నీలకంఠేశ్వరాయనమః."

No. 872. సానందోపాఖ్యానము.

SĀNANDŌPĀKHYĀNAMU.

Substance, palm-leaf. Size, $15\frac{3}{4} \times 1\frac{1}{4}$ inches. Pages, 96. Lines, 7 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, good but contains some mistakes.

Incomplete.

Similar to the work described under No. 867 *ante*; the author Telikapalli Rāmaliṅgabhaṭṭāraka of Kauśikagōtra was the son of Subbamāmba and Liṅgadhīmaṇi, and was the disciple of Saṅgara Nṛsiṁhānandasvāmi. The work is dedicated to God Śiva.

Beginning:

ఉ. శ్రీపృథివీధ్రకన్య మదిఁ బ్రేమభరాలసయయ్యెనంచుఁ బు
ష్పాపచయంబుసేయుతన హస్తమునం దనరైన మేనియం
దేపవళించు నద్దుతన దేయిడఁజాచునుముందుముందుగా
నాపరమేశ్వరుం డతిదయామతినీకృతినిర్వహించుతన్.

* * * *

శా. ఆర్యాదివ్యపదారవిందయుగళ ధ్యానస్తవారాధన
స్థైర్యస్వాంతునిఁ జిన్మయాత్మకుఁ బర జ్ఞానాశ్రయుం గిల్బిషా
హార్యాఖండలు శఙ్గరాన్వయ నృసింహానందనాథాస్మదా
చార్యస్వామిని సన్నుతించెద మనీషాయోగ్యతాసిద్ధికిన్.

* * * *

చ. సరసకవిత్వలక్షణ నిషక్తఘనాంధ్రమయప్రబంధభా
సురులఁబ్రశాంతచిత్త పరిశుద్ధులఁ దికన సోమయాజి భా
స్కరకవి నన్నపాహ్వయముఖ ప్రథితాదిమసత్కవీంద్రులన్
నిరుపమకీర్తిశోభితుల నెమ్మది నెప్పుడు సన్నుతించెదన్.

* * * *

తే. పరగ నిటు లిష్టదేవతా ప్రార్థనంబు
గురునిసంస్తుతి సత్కవీశ్వరులవినుతి
కుకవినిందయుఁ గావించి సుకరముగను
వాసిగా మామకాన్వయావళివచింతు.

వ. అదియెట్లనిన.

సీ. పరతెల్కపలివంశ వార్ధిసుధాంశుండు
కాశ్యపగోత్రప్రకాశకుండు

వేదవేదాంతప్రవీణాగ్రగణ్యుండు
సురుచిరాపస్తంబసూత్రఘనుఁడు
పరశివధ్యానాను భవమహాత్మ్యవహుండు
హారహీరపటీర గౌరయశుఁడు
ప్రథితవనీవకా రామవసంతుండు
కల్మషధ్వాంతవి కర్తనుండు
సత్యసంధుండు సజ్జన సంగతుండు
ఘనసదాచారమార్గసంకలితుఁడగుచు
సిరులఁ జెన్నొందు లింగార్య శేఖరుండు
మరలనతనికి లింగార్యమణి జనించె.

మ. కమనీయంబుగఁ గశ్యపర్షికదితీ గర్భంబున న్వేడ్కతోఁ
గమలాప్తుం డుదయించుచందమున విఖ్యాతోదయుండై త్రివి
క్రమసాధ్వీమణియందు లింగసుధికి న్గల్గెం గులోద్దీపకుం
డమితప్రాభవుఁ డక్కనార్యమణి న్యాయామ్నాయశాస్త్రజ్ఞుఁడై.

ఉ. ధీవరులక్కనార్యునకుఁ దిర్మలదేవికిఁ గల్గి రాత్మజుల్
పావనుఁడప్పకొండ శివభక్తిధురీణుఁడు లింగసూరి పృ
థ్వీవరమాననీయులగు వేంకటరామత్రివిక్రమాహ్వయుల్
వావిరిఁ గీర్తిశాలి భగవానులనన్ జగతిం బ్రసిద్ధులై.

*   *   *   *

క. ధర నాలింగసుధీమణి
కరుదుగఁ బుట్టిరిమి సుబ్బమాంబికయందున్
వరవేంకటనారాయణ
పురుషోత్తము లనుజులైరి భూరిగుణాఢ్యుల్.

ఉ. వారల కగ్రజుండ ననివారితశాంకర తత్త్వమార్గసం
చారవిలోలుఁడన్ గణిత శాస్త్రవిధిజ్ఞుఁడ సజ్జనాప్తుఁడన్
ధారుణిఁ జెల్కపల్లికుల ధాముఁడఁ గశ్యపగోత్రుఁడన్ యశో
గారుఁడ రామలింగమను ఖ్యాతివహించినవాఁడ వేడుకన్.

తే. వేదవేదాంతవేద్యుండు విమలచరితుఁ
డాశ్రితావనతత్పరుం డైనశివున
కంకితమొనర్ప సంకల్పమాత్మఁ బొడమెఁ
గాన షష్ఠ్యంత పద్యషట్కము రచింతు.

క. భర్గునకు వినితదివిష
ద్వర్గున శాహార్యరాట్సుతామానసనం
సర్గునకు భక్తలసదప
వర్గునకుఁ గరేణుదానవవిసర్గునకున్.

* * * *

వ. ఇట్లంకితంబుగా నాయొనర్పంబూనిన సానందోపాఖ్యానంబు నకుఁ గథాక్రమం బెట్టిదనిన.

Colophon:

గద్య. ఇది శ్రీ మదుమామహేశ్వర కరుణాకటాక్ష సంజనిత కవితాపాండిత్య పరతత్వజ్ఞాన సమాశ్రిత సజ్జనసాంగత్య తెలికెపలి లింగనార్య కుమారక రామలింగభట్టారక ప్రణీతంబైన సానందోపాఖ్యానంబు నందుఁ బ్రథమాశ్వాసము.

End:

మ. కరుణాహీనుఁడు ప్రాణిహింసకుఁడు దుష్కర్ముండు పాపక్రియా
నిరతుం డుద్ధతకోపసంగతుఁడు సన్నిందాపరుం డుగ్రని [డున్
ష్ఠురవాక్యుండు ఖలుండు నాస్తికుఁడు హృద్యూన్యుండు మూర్ఖాత్ముఁ
నిరయావాసులు సుమ్ము నిక్కముగ మౌనివ్రాతచూడామణీ.

క. యమివర్య బ్రహ్మహత్యా
ప్రముఖమహాపాతక ప్రపంచమునకు నె
య్యమన నొక జాడ నిష్కృతి
యమరును విప్రునితోఁబోరు నతనికిఁ దక్కన్.

క. పైతృక క్రియలవియెల్లను
పీతసుకృతియగుచు సడల విడిచినవాఁడే
పాతకుఁడు సుమ్ము నారక
యాతనలను జెందునతఁడు యతిశార్దూలా.

క. ఆరయఁ గృతఘ్నమతులగు
వారికి విశ్వసితమానవప్రతతిపయిం
గూరిమిపాడమకయుండెడి
వారికి నిష్కృతులు లేవు వసుమతిలోనన్.

(వి-వి.)—

అసమగ్రము. మొదటనుండి తృతీయాశ్వాసము కొంతదాఁకఁ గలదు. వ్రాఁత తిన్ననిదే. తప్పు లెక్కువగాఁ గలవు. శైథిల్యము గ్రంథపాతములు గలవు.

ఇది నెం 868 రున వర్ణితమైన గ్రంథమువంటిదే. తెలికపల్లి రామలింగ భట్టారకుడు దీనికిఁ గర్త. ఆతఁడు కౌశికగోత్రుఁడు. సుబ్బమాంబకు లింగధీమణికిఁ గుమారుఁడు. శన్గర ? నృసింహానందనాథస్వామికి శిష్యుఁడు. ఈ గ్రంథ మెన్ని యాశ్వాసములుగలదో యెఱుఁగరాదు. ఉదాహృత పద్యములఁబట్టి గ్రంథకర్తనుగూర్చి విశేషము లెఱుఁగనగును.

No. 873. సారంగధరోపాఖ్యానము.

SĀRAṄGADHARŌPĀKHYĀNAMU.

Substance, paper. Size, $12\frac{5}{8} \times 7\frac{3}{4}$ inches. Pages, 234. Lines, 33 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, good but not free from mistakes. Written on only one side of the paper and the different readings are noted on the other side.

Wants the introductory portion ; otherwise complete.

Similar to the work described under R. No. 166 of the Triennial Catalogue of Telugu Mss., Vol. II, Part III.

The plot of this poem is the well-known story of Sāraṅgadhara. His hands and legs were cruelly cut off at the command of his father Rājanarēndra on account of the misrepresentations made to him by his second wife Citrāṅgi that Sāraṅgadhara compelled her to accept his love, though the fact was quite the reverse. Sāraṅgadhara, by the powers of a Siddha, got back his hands and legs ; meanwhile the king also came to know the truth, punished Citrāṅgi and repented for his folly. Rājanarēndra is said to have been the king of Rajahmundry and some of the places mentioned in the story are even now identified.

The author Cēmakūra Vēṅkaṭarājakavi, known as Vēṅkaṭakavi is made out from the colophon and dedicatory stanza, to be the author of Vijayavilāsa. For other particulars see under the next No.

చ. అనిగణుతింప నగ్గురుకులాగ్రణి సేవలు చాలఁ జేసి దీ
వనళ్లు వహించి పుణ్యులగు వారలకుం దన దివ్యమూర్తి కుం
భినిఁ గనిపింపుచుం దనదు పేరు దలంచిన వారికిన్ యశో
ధనములు గల్గఁ జేయుచు సదా నుతుఁడయ్యెఁ జిరాయురున్నతిన్.

క. సారంగధరచరిత మె
వ్వారలు చదివినను వినిన వారికి సౌఖ్యా
గ్యారోగ్య పుత్రపౌత్ర
శ్రీరత్నధనాదివస్తు సిద్ధులుగలుగున్.

* * * *

అరాతిక్షమాభృద్భిదాం చక్రపాణా
నరాధీశ్వరాకారనాళీకబాణా
స్థిరానందనా రామసేవాధురీణా
విరాజచ్చతుష్షష్టి విద్యాప్రవీణా.

Colophon:

గద్య. ఇది శ్రీ సూర్యనారాయణ వరప్రసాదలబ్ధ వాగ్వైభవచా (చే) మకూర లక్ష్మణామాత్య తనూభవ సదారాధిత బుధసమాజ వేంకట రాజ ప్రణీతంబైన సారంగధరోపాఖ్యానంబునందుఁ దృతీయాశ్వాసము సర్వము సంపూర్ణము.

(వి-వి.)—

పీఠిక తరుచుఁ దక్కినచెల్లఁ గలదు. వ్రాఁత చక్కనిది. అది పత్రమున కొకవైపుననే కలదు. ఎదిరి పుటలలో పాఠాంతరములు చూపఁబడినవి. తప్పు లంతగా లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

మాళవదేశాధిపతియగు రాజనరేంద్రుని కుమారుఁడు సారంగధరుఁడు సవతితల్లియగు చిత్రాంగి మేడమీఁదవ్రాలిన తన పావురమును దెచ్చుకొఁబోఁగా నామె యాతనివలచి పైఁబడుటయు, నాతఁడు గర్హించి వెలికివచ్చుటయు నాచిత్రాంగి తన పెనిమిటియగు రాజనరేంద్రునితో సారంగధరునిమీఁదనే దోష మారోపించి చెప్పుటయు, దానిపై నాతఁడు కుమారుని కాళ్లు దెగనఱకించుటయు మీననాథుఁడను సిద్ధుని యనుగ్రహమున నాతఁడు చక్కఁబడి సిద్ధుఁడగుటయు మొదలగు కథ యిందు వర్ణితము. గ్రంథకర్త చేమకూర వెంకటకవి. విజయవిలాస మీతనికృత్యంతరము. తంజావూరి నేలిన తెలుఁగు నాయకరాజగు రఘునాథరాయల కిది యంకితము. అవతరణిక లేదుగాన విశేషవిషయము లిందు వివరింపఁగాదు. మఱికొన్ని విషయములకు నె 874 రు చూచునది.

No. 874. సారంగధరోపాఖ్యానము.

SĀRAṄGADHARŌPĀKHYĀNAMU.

Substance, paper. Size, $10\frac{1}{4} \times 6\frac{1}{2}$ inches. Pages, 83. Lines, 19 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, good but full of mistakes. Short notes are found throughout the Ms. in Mr. C. P. Brown's handwriting.

Incomplete and imperfect.

Same work as the above.

Beginning :

ఉ. శ్రీసతివక్షుఁడైన సరసీరుహనేత్రుఁడు విశ్వగాత్రుఁ డ
బ్జాసనపాకశాసన హుతాశనముఖ్య సురేంద్రరక్షితో
ద్భాసదయాసముద్రుఁడు సదానతరుద్రుఁడు భద్రుఁ డర్మిలిన్
భాసుర లీల లోకములఁ బ్రస్తుతికెక్కఁగఁ బ్రోచుఁగా వుతన్.

* * * *

సీ. వరవేదశాస్త్రార్థ వల్మీకు వాల్మీకు
వాసుదేవస్తుతోల్లాసువ్యాసు
రమణీయగాత్ర ప్రభా(?)రవి భారవిఁ
గళికంఠహృద్భాసుఁ గాళిదాసుఁ
బద్మాకటాక్ష సంభవభూతి భవభూతిఁ
దారికకచర్చితో ద్దండిదండిఁ
గలితశబ్దార్థ సంఘట్టు నన్నయభట్టు
భీమలబ్ధ కవిత్వ ధాముభీము
సుజననుతిరాజిఁ దిక్కనసోమయాజి
భూరి కవిరాజు బమ్మెరపోతరాజు
మొదలుగాఁగల సుకవుల సదమలముగఁ
దలఁచి యు జలిగావించి తగ నుతించి.

వ. అని యిష్టదేవతా ప్రార్థనంబును సుకవిజన వందనంబునుం గావించి యే నొనర్పంబూనిన సారంగధరోపాఖ్యానంబునకుఁ గథాప్రారంభం బెట్టిదనిన.

పా. అం. ("అభ్యుదయ పరంపరాభివృద్ధిగా నాయొనర్పంబూనిన సారంగధర చరిత్రంబను మహాప్రబంధంబునకుఁ గథాప్రారంభం బెట్టిదనిన" ఈ వచనమే సరియైనయెడల నవతారికలో గ్రంథము కొంత కొఱంతగాఁ గనిపించును.)

సీ. ద్విజరాజవిలస నోత్తేజమై యుండియు
నక్షత్రశూన్య వన్యాశ్రయంబు
చక్రేశ్వరానంద సంయోగమయ్యును
బంకజవిధ్వస్త భానుగంబు
ఆర్యసంశ్రయధామమై యొప్పుచుండియు
విగతవిగాపాక విమలతలము
శూద్రసత్తమ వర శోభితంబయ్యును
శూద్రకరహిత విశోకయుతము
భండదిశదండచండ దోర్దండపాలి
మలయమాళవదేశ సన్మధ్యమంబు

* * * *

సాంద్రవిభవంబు రాజమహేంద్రపురము.

క. రాజనరేంద్రుఁడు రిపుఫణి
రాజనరేంద్రుఁడు కళా పరాక్రమరేఖా
రాజిత భోగపరాజిత
రాజనరేంద్రుఁడు సుధాకరకులుం డలరున్.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత చకరునిది. తప్పు లున్నవి. ప్రథమద్వితీయాశ్వాసాంతములందుఁ గొంతగ్రంథము కొఱఁత గాఁ గలదు. బ్రౌను దొరగారి టిప్పణి గ్రంథమున బహుస్థలములఁగలవు. కృత్యవతరణిక యింకేకాగితపుఁబుస్తకమునను లేదుగాన యిందది యసమగ్రముగనే యున్నను జూపఁబడినది. కథారంభవచనములు రెండు తెలుఁగులవి గలవు. ఇందుఁగల యవతరణిక యొక తెలుఁగు వచనమునకే సరిపడును.

పూర్వము వోలె.

No. **875.** సారంగధరోపాఖ్యానము.

SĀRAṄGADHARŌPĀKHYĀNAMU.

Substance, palm-leaf. Size, $17\frac{1}{4} \times 1\frac{3}{8}$ inches. Pages, 51. Lines, 7 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, good but full of mistakes and breaks off in many places.

Incomplete.

This manuscript seems to be the original of the Ms. described under No. 874.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. గ్రంథపాతములును గలవు. ద్వితీయాశ్వాసాంతమందలి యించుమించు ౭౦ పద్యములును దక్కువగా మొదటి రెండాశ్వాసములును గలవు. ఈ రెండాశ్వాసములకును నడుమఁగొంత గ్రంథము గనిపింపదు. గ్రంథ మాశ్వాస విభాగరహితమై యున్నది. వ్రాఁతయొక తరబడిగా నున్నదిగాని దోషభూయిష్ఠమైయున్నది.

ఇది నెం 873 రున వర్ణించిన గ్రంథమే. అంతేగాక యిది నెం 874 రున వర్ణించిన ప్రతికి మాతృకవలె నున్నది.

No. **876**. సారంగధరోపాఖ్యానము.

SĀRAṄGADHARŌPĀKHYĀNAMU.

Substance, palm-leaf. Size, $13\frac{1}{2} \times 1\frac{1}{4}$ inches. Pages, 174. Lines, 5 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, good but contains mistakes and breaks off in many places.

Wants the introduction, and 78 stanzas at the end; otherwise complete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. అవతరణిక లేదు. కడపట, ౭౮, పద్యములు లేవు. వ్రాఁత చక్కనిది. తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథపాతములు గలవు.

పూర్వము వోలె.

No. **877**. సారంగధరోపాఖ్యానము.

SĀRAṄGADHARŌPĀKHYĀNAMU.

Substance, palm-leaf. Size, $16 \times 1\frac{1}{8}$ inches. Pages, 114. Lines, 6 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, bad, contains mistakes and breaks off in many places.

Wants the introductory portion ; otherwise complete.

Same work as the above.

(వి-వి.)—

అవతరణిక సరియైనది లేదు. తక్కిన గ్రంథమెల్లఁగలదు. వ్రాఁత చక్కనిదిగాదు. తప్పులున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు అమితముగాఁగలవు.

పూర్వము వోలె.

No. **878.** సారంగధరోపాఖ్యానము.

SĀRAṄGADHAROPĀKHYĀNAMU.

Substance, palm-leaf. Size, $14\frac{3}{4} \times 1\frac{1}{4}$ inches. Pages, 249. Lines, 4 on a page. Character, Telugu. Condition, very much injured. Appearance, very old. Mode of writing, fair but full of mistakes.

Contains portions of the first and second Āśvāsa without the beginning and end.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. ప్రథమాశ్వాసమునఁ గొంచెమును, ద్వితీయతృతీయాశ్వాసములునుగలవు. ఆశ్వాసాద్యంతములును లేవు. వ్రాఁత తిన్ననిదే. తప్పులుచాలఁ గలవు. శైథిల్యము మిక్కిలి హెచ్చు. గ్రంథపాతములు పెక్కులు.

పూర్వము వోలె.

No. **879.** సారంగధరోపాఖ్యానము.

SĀRAṄGADHAROPĀKHYĀNAMU.

Substance, paper. Size, $9\frac{3}{4} \times 6$ inches. Pages, 137. Lines, 26 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, good but full of mistakes and breaks off in many places.

Wants the introductory portion, otherwise complete.

Same work as the above.

A note apparently in the hand of Mr. C. P. Brown appears at the beginning of the work.

"This volume contains three poems. Sarangadhara Padya Cavyam, Ratnavali Parinayam in Telugu. Ratirahasyam in Sanskrit."

All these are transcribed from old manuscripts that were very imperfect and the copies were taken only for the sake of comparing the text. Of the Saranga Dhara I have a separate critical edition.

Of the other two books . . . . . my only copy. At the end of the work it is stated in Telugu language that the Ms. under notice was compared by Kṛṣṇayya and Koṇḍalrāyaḍu on the 26th day of September 1829 A.D.

(వి-వి.)—

అవతారిక తక్కఁదక్కిన గ్రంథ మెల్లఁగలదు. గ్రంథపాతములు నక్కడక్కడఁగలవు. వ్రాఁతబాగుగా నున్నదిగాని దోషములు హెచ్చు.

మిక్కిలి శిథిల మగుటచేత కాగితములు ముక్కలుగాఁ బడిపోకుండుటకై సన్నని కాగిత మందలి ప్రతి పత్రమునకు నతికింపఁబడియున్నది.

పూర్వము వోలె.

No. **880**. సారంగధరోపాఖ్యానము.

SĀRAṄGADHARŌPĀKHYĀNAMU.

Substance, palm-leaf. Size, 16¼ × 1⅝ inches. Pages, 16. Lines, 5 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, fair but full of mistakes.

Incomplete and imperfect.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. గ్రంథపాతములకు లెక్కయే లేదు. ప్రథమాశ్వాసమందు 106 మొదలు 163 వఱకు నుండు పద్యములు మాత్రము గలవు. వ్రాఁత యొక మాదిరిగా నున్నదిగాని తప్పులకుప్ప.

పూర్వము వోలె.

No. **881**. సారంగధరోపాఖ్యానము (సటీకము).

SĀRAṄGADHARŌPĀKHYĀNAMU (with commentary).

Substance, paper. Size, 12¾ × 9⅛ inches. Pages, 358. Lines, 20 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Wants the introductory portion; otherwise complete.

Same work as the above, but contains also the commentary, which has been written in a peculiar sort of colloquial language.

It is stated that the transcription of the Ms. under notice was finished on the 29th day of May 1843.

Beginning :
Text:—

వ. అభ్యుదయ పరంపరాభివృద్ధిగా నా యొనర్పంబూనిన సారంగ ధర చరిత్రంబను మహా ప్రబంధంబునకుఁ గథాప్రారంభం బెట్టిదనిన.

Comment:—

టీ. అభ్యుదయ । అధిక శ్రేయస్సులయొక్క । పరంపరా । సముదాయమునకు । అభివృద్ధిగా । అతివృద్ధియగునట్లుగాను । నాయొనర్పంబూనిన । నేను చేయనుద్దేశించినటువంటి । సారంగధరచరిత్రంబను । సారంగధరుని కథారూపమనె । మహా । గొప్పదైన । ప్రబంధంబునకు । కల్పించిన కథలు గల గ్రంథమునకు । కథాప్రారంభంబు । కథారంభము । ఎట్టిదనిన । ఎటు వలెనంటేను.

End :
Text:—

క. సారంగధర చరిత మె
వ్వారలు చదివినను వినిన వారికి సౌభా
గ్యారోగ్యపుత్రపాత్ర
శ్రీరత్నధనాదివస్తు సిద్ధియుఁ గలుగున్.

Comment:—

టీ సారంగధరచరితము । సారంగధరునియొక్క కథను । ఎవ్వారలుచదివినను । ఎవ్వరు పఠించినను । వినిన । ఆకర్ణించినను । వారికి । ఆ చదివిన విన్నవార్లకు । సౌభా . . . ద్ధియు । సౌభాగ్య । ఐశ్వర్యమున్ను । ఆరోగ్య । నిరోగత్వమున్ను । పుత్ర । సుతులున్ను । పౌత్ర । మనమలున్ను । శ్రీ । సంపత్తున్ను । రత్న । రత్నములున్ను । ధనాదివస్తు సిద్ధియు । ద్రవ్యము మొదలైన వస్తుప్రాప్తియు । కలుగును । సిద్ధించును.

Text:—

భు. అరాతిక్ష్మాభృద్భి దాంచత్కృపాణా
నరాధీశ్వరాకార నాళీకబాణా
స్థిరానందనారామ సేవాధురీణా
విరాజచ్చతుష్షష్టి విద్యాప్రవీణా.

Colophon :
Text:—

గద్య. ఇది శ్రీ సూర్యనారాయణ వరప్రసాదల . . . . . భవ చేమకూర లక్ష్మణామాత్యతనూభవ సద్బుధసమాజ వేంకటరాజప్రణీతంబైన సారంగధరోపాఖ్యానంబునందుఁ ద్వితీయాశ్వాసము.

(వి-వి.)—

అసమగ్రము. అవతారిక కొంతగా గ్రంథమెల్లఁగలదు. ప్రతి పద్యము క్రిందను టీకగలదు. వ్రాఁత చకచనిదే. తప్పులు గలవు.

ఇది నెం 873 రున వర్ణితమైనదే కాని యిందు టీకకూడ గలదు. టీక రచించినవా రెవరో యెఱుఁగరాదు.

No. 882. సింహాసనద్వాత్రింశత్తు.

SIṀHĀSANADVĀTRIṀŚATTU.

Substance, paper. Size, $12\frac{1}{4} \times 7\frac{7}{8}$ inches. Pages, 475. Lines, 21 on a page. Character, Telugu. Condition, slightly injured. Mode of writing, good but contains few mistakes and breaks off in some places. Written on only one side of the paper.

A poem in 12 Āśvāsas narrating the 32 stories relating to Vikramāditya, as told by the 32 dolls on the throne of Vikramāditya to King Bhōja while he attempted to ascend it. For further information see Mr. C. P. Brown's notes incorporated in No. 884. The author Gōparāju of Haritasa gōtra was the son of Kēsavarāju who was the son of Gōpana, grandson of Siṅgana and great grandson of Amarēśvara, who was the son of Koravi Vennaya. Vennaya had the titles of Rāyagajagandhavāraṇa Vairimāṇḍalikabhēkaphaṇīndra, Kaḷiṅgadēśanirdhūmadhāma, Vīragōṭṭavibhāḷa, etc. It is stated that he reinstalled the King of Velanāḍu and was very much honored by certain chiefs such as Peddirāja, Mallava Dēvarāju of Pallikoṇḍa, etc. For other particulars see the extracts given below.

Notes in English are found here and there in Mr. C. P. Brown's handwriting. Different readings are interlined, and also written on separate slips which are inserted in their appropriate places.

Beginning:

శా. శ్రీమత్పర్వతనందనీతనుల తాశ్లిష్టాంగమై బాహుశా
ఖామధ్యంబుననున్నపన్నగఫణా ఘంటాకులై యొప్ప సు
ద్దామంబౌ శశికాంతిపుష్పరుచి నొందంగా జటాపల్లవ
స్తోమంబౌ హర పారిజాతము భజింతు న్వాక్ఫలావాప్తికిన్.

* * * *

క. ఆభారత పర్వత్రయ
మీభారతవర్ష మెల్ల నెఱుఁగఁ దెనుఁగునన్
శ్రీభారతిగతిఁ జెప్పిన
నా భావకు (భరతుం) డనితలంతునన్నయభట్టున్.

క. వే(లే?) ములవాడ (ర) క సుఖియై
వే (లే?) ము(మ) లవాడంజరిం చి(చు) వే (లే?) ములవాడన్
దా మెఱసినభీముని నుత
భీముని బలభీము విమత భీమూఁ దలంతున్.

చ. అనఘు హుళక్కిభాస్కరు మహామతిఁబిల్లలమఱ్ఱి పెద్ది (వీర) రా
జును ఘనునాగ (చినవీర) రాజుఁగవి సోమునిఁదికక్కన సోమయాజిఁగే
తనకవి రంగనాథు నుచితజ్ఞుని నెఱ్ఱి (ఱ్ఱ) న నాచిరాజు సో
మననమరేశ్వరుందలఁతు మత్కులచంద్రుల సత్కవీంద్రులన్.

వ. అని . . . . . ప్రశంసించి తత్పౌ సాదాసాదిత
సహజ సాహిత్యతరంగితాంతరంగుండనై . . . .

* * * *

వ. . . . . . సింహాసన ద్వాత్రింశత్కథా కథనమూల
కారణంబైన యంబికారమణుండును మత్కవితాసంపద్విధాయకుండగు
లక్ష్మీనాయకుండును గావ్యనాయకులుగా నియమించుటంజేసి.

సీ. . . . .

సగముపాడవునఁ దెలుపు నా సగము నలుపు
నయ్యు మెడనొకకవన్నియ యగుచుమేను
లెనయ ముకకంటియును వెన్నుఁడునునసంగఁ
బొలుచు వేల్పు నాకబ్బంబుఁ బ్రోచుఁగాత.

క. తత్పదపద్మారాధన
తత్పరులను రాజమంత్రి ధర్మజ్ఞల మా
సత్పురుషుల వర్ణించెద
మత్పారంపర్య మొకక్రమంబునఁ దెలియన్.

సీ. కలుషమండలిక భేక ఫణీంద్రుఁ డనరాయ
గజగంధవారణ ఖ్యాతి మెఱసి
వీరగొట్టబిభాళుఁ డారూఢ బిరుదవి (ని)
రోధి కళింగ ని(వి)రోధియనఁగ
వెలసి నానాటికి వెలనాటిపృథ్వీశ్వ
రుని రాజ్యభారధరుం డనంగ
నారెలుఁ గన్నడి లఱవలుఁ దెలుఁగులుఁ
దనబిరు దందియఁ దగిలికొలువ
సెగడెఁ జందవోలు సెలవుగా భూసుర
వంశసాగరామృతాంశుమూర్తి

చక్రవర్తిమాన్య సౌజన్యధన్యుండు
విక్రమార్కనిభుఁడు వెన్నవిభుఁడు.

* * * *

క. అమరఁగ వెన్నయమంత్రికి
నమితకళాకీర్తి పాత్రుఁడై పౌత్రుండై
యమరేశ్వర మంత్రినిభుం
డమరేశ్వరమంత్రి వెలసె నార్యులుపొగడన్.

క. సంగతి నమరేశ్వరునకు
గంగాంబకుఁ బుట్టిన(ర?)ట్టిఘను లన్నయయున్
సింగయమంత్రియుఁ దమలో
నంగీకృత రామలక్ష్మణాకారులనన్.

ఉ. అన్నయ(మ ?) నామధేయసచివాగ్రణి పుత్రుఁడు పెద్దిరాజు సం
పన్నిధిపల్లి(వల్లి ?) కొండ జనపాలుఁడు మల్లినదేవరాజుచే
నెన్నఁగఁ గుంచెలందలము నెల్లియుఁ గైకొనిమంత్రియై ప్రతా
పోన్నతికెక్కె ధర్మముల నొప్పెడు బ్రహ్మకుల ప్రతిష్ఠలన్.

చ. అనఘులు సింగనార్యునకు నబ్బయగోపయ మంత్రి సత్య నా
రనయనఁగల్గి రాత్మజులు రాములు మువ్వురు దోఁచినట్లు పెం
పున వెలయంగ నబ్బయకుఁ బుత్రులు పుట్టిరి రామరాజుఁ గే
స(జ్ఞ)నయును బాచిరాజు గుణసాంద్రుఁడు సింగనయుం గ్రమంబునన్.

క. ఘను లగ్రజులకు నీడై
వనములు క్రతు(ఁబెరు)వులును గృతులు వరుసనిలిపి బా
చనయును సింగనయుం దగి
రనపోతకుమారసింగయకు మంత్రు లనన్.

క. రామాయణ కృతికృ(ప)తియై
తా మెఱయుచు నాంధ్రకవి పితామహుఁ డనఁగా
భూమిని బిన భీమనయును
నామంబునఁ బరగె సత్యనారన కవియై(ఘనుఁడై).

ఉ. నారన కగ్రజుండు సుగుణజ్ఞుఁడు గంగమసింగమంత్రికిన్
గూరిమిపట్టి నాఁబరగు గోపన(య)మంత్రి నిజానువృత్తినిం
పారెడు నెల్లమాంబిక కులాంగనగా నుతికెక్కె దాన(ర)తా
రారుచికీర్తి యాకస(సు)వరాజు తనూజుఁడుగాఁ బ్రసిద్ధుఁడై.

వ. ఇట్లు గోపరాజు తనూజుండైన కసు(స)వరాజు దానగుణరాధే యుండగు రాణామ(శివ)ల్ల నరేంద్రునకుం బరమ గురువై శైవాచార ప్రథమసింహాసనాధీశ్వరుండైన బ్రహ్మదేవవడి(వొడ)యలకూఁతురు కామాంబికయను కామినీరత్నంబును గా మించి పరిగ్రహించి సుగుణగణగణ్యుండై నెగడె.

* * * *

ఆ. వేముగల్లు జన్మభూమిగాఁ బెరిగియు
దీవులెల్లమాటఁ దేటపఱచి (మేటి నృపులమాట గీటుపఱచి)
హరిపదైక బుద్ధి హరితసగోత్రాబ్ధి
రాజనంగఁ గసువ(గోప) రాజు మించె.

వ. ఇట్టి మంత్రి శిఖామణికి నునికిపట్టైన పట్టణం బెట్టిదనిన.

శా. రాణాపల్లన (నాగవల్లన) కీర్తిచంద్రికలు పర్వంబొంగి మధ్యా (నుద్యా?)శ్రిత
క్షోణీభృద్ఘన దుర్గమైగుణమణిస్తోమంబుల న్నిండి యు
క్షీణశ్రీపురుషోత్తమాశ్రయమ్మునై చెల్వారి దానామృత
శ్రేణిం ద్యాగ సముద్రనామము వహించె న్వేముగల్లిమ్మహిన్.

వ. అట్టి పురంబునందు.

క. పూజితులగు కవులకృపన్
భ్రాజిష్ణుఁడఁ గొంత యాంధ్రభాషావిదుఁడన్
రాజహితుఁడైనకసువయ
రాజతనూభవుఁడ గోపరాజసువాఁడన్.

శా. చిత్రఖ్యాతివితీర్ణ విక్రమనిధిశ్రీవిక్రమాదిత్య చా
రిత్రా(త్ర)ఖ్యాపన శాసనంబులకు భూరిస్తంభసంభారమై
ధాత్రీపాలురఁ గావ్యవేదులను మోదంబొంద సింహాసన
ద్వాత్రింశత్కథలాను (బుంగుణంబులు)గుణ్యాముగఁ గావ్యంబొ
ప్పుగాఁ జెప్పెదన్.

End:

మ. అనుచుం జెప్పిన నద్రిజాతమిగులన్ హర్షించి యోదేవ యే
నును బూర్వంబునఁ గొంత వింటిఁ బిదపన్మాత్నప్రసంగంబునన్
వినని పాగతి నేఁడు విస్తరముగా వింటిన్మహావీరుఁడా
తని సామర్థ్యము నీప్రసాదమునఁ జిత్రంబయ్యె మృత్యుంజయా.

* * * *

మా. నవహిమకరజూటా నందితామర్త్యకూటా
జవనవృషభవాహా శంఖచక్రాంకదేహా
ధవళతర(నిజ)శరీరా దానవధ్వంసకారా
శివమురరిపురూపా శిష్టదుష్టస్వరూపా.

Colophon :

గద్య. ఇది రాయగజగంధవారణ వైరిమండలిక భేకఫణీంద్ర వీరఘో (గో) ట్టవిభాళాదిబిరుద ప్రకటచారిత్ర కళింగదేశ నిర్ధూమధామ త్యాగ నాగార్జున కర్ణాట ద్రావిళాంధ్ర మహారాష్ట్ర భూపాలరూప నూపురసుందర చరణారవింద (చ)ందపర(వోలి) పురాధీశ్వర వెలనాటి పృథ్వీశ్వరరాజ సముద్ధరణ కొఱవి వెన్నయామాత్య పౌత్ర హరిత సగోత్ర పవిత్ర సకలసుకవి జనమిత్ర కసువరాజతనూజ గోపరాజ విరచితంబైన సింహాసనద్వాత్రింశతి(క)యను కావ్యంబునందు (విక్రమార్కచరిత్ర యందు) . . . . . సర్వంబును ద్వాదశాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత చక్కనిది. తప్పు లల్పముగాఁ గలవు. శైథిల్యము లేదు. గ్రంథపాతము లత్యల్పముగాఁ జిన్నచిన్నవి అక్కడక్కడఁగలవు. 114 పత్రములదాఁక కాగితమున కొక్క ప్రక్కనే గ్రంథము వ్రాయఁబడెను. తర్వాత రెండు ప్రక్కలను వ్రాయఁబడెను. వ్రాయని ప్రక్కలలోఁ గొన్నింటఁ బాఠభేదములును బ్రౌను దొరగారి టిప్పణులునుగలవు. పెక్కు పాఠభేదములు పెక్కులు బంతుల నడుమ నిఱికింపఁబడినవి. అవి అక్కడక్కడ క్రొత్త కాగితపుఁ జీలికలమీఁదఁ గూడ వ్రాసి యదికింపఁబడినవి.

ద్వాత్రింశత్సాలభంజికల కథలను పేర దేశభాషలలోను, సంస్కృతమునను వచన రూపముననున్న కథల ననుసరించి కొఱవి గోపరాజను కవీశ్వరుఁడు పండ్రెండాశ్వాసముల యీ మహాప్రబంధమును రచియించెను. ఇందు అనుప్రసక్తము గ నొక్క కథలో నంధ్ర కవితా యతిప్రాసాది లక్షణములు సుకవితోదాహరణము నిఘంటూదాహరణము మొదలగునవి చెప్పఁబడినవి. ఈ ప్రతిలో ననేక పాఠభేదములు సమకూర్పఁబడినవి. గ్రంథకర్తయగు కొఱవి గోపరాజు వేముగల్లు పురవాస్తవ్యుఁడు. రాణా మల్లనరేంద్రుని మంత్రియగు కసువరాజుకుఁ గొమారుఁడు. గ్రంథకర్త కేడవతరమువాఁడగు వెన్నమంత్రి వెలనాటి

పృథ్వీశ్వర భూపాలుని రాజ్యము నుద్ధరించిన మంత్రివర్యుఁడు. మఱియు గ్రంథకర్త పిన్నతాతయగు సత్యనారన రామాయణ కృతిని రచించి (పాఠ భేదములుగలవు. కృతికృతియని, కృతిపతియని) ఆంధ్రకవి పితామహుఁడని పేరందెను. మఱియు గ్రంథకర్త పెద్ద తాత కొడుకులు బాచిరాజు, సింగన, యనువారు, అనపోత భూపాలుని కుమారుఁడగు కుమారసింగ భూపాలునికి మంత్రులై యుండిరి. వారి వంశవృక్ష మిట్టిది :—



[1] ఈ వెన్నమంత్రి కలుషమాండలికభేకఫణీంద్రుఁడు, రాయగజగంధవారణము, వీర గోట్టవిభాళుఁడు, ఆరూఢబిరుదవిరోధి, కళింగనిరోధి, వెలనాటిపృథ్వీశ్వరరాజ్యభారధురంధరుఁడు, చందవోలువాస్తవ్యుఁడు.

[2] ఈ పెద్దిరాజు పల్లికొండరాజగు మల్లనదేవరాజుచే సమ్మానితుఁడు.

[3] ఈ సత్యనారన రామాయణకృతిక(భ?)ర్త, ఆంధ్రకవిపితామహుఁడు, పినభీమన, అని బిరుదులుగలవాఁడు.

[4] రాణామల్లనరేంద్రునిగురువును శైవాచార్యప్రథమసింహాసనాధీశ్వరుఁడునునగు బ్రహ్మదేవవొడియలకూఁతునుగామాంబను బెండ్లాడెను. వేముగల్లునగరమున రాణామల్లనరేంద్రునిమంత్రియై నెగడెను.

[5] బాచిరాజు, సింగన, యని పేరుగల యీయిర్వురు ననపోతకుమారసింగభూపాలుని మంత్రులు.

[6] ఈతఁడేయేతత్కృతికర్త.—కవిస్తుతిలోనిందు పిల్లలమఱ్ఱి పెద్దిరాజు, పినవీరరాజు గూడ స్తుతింపఁబడిరి.

No. 883. సింహాసనద్వాత్రింశత్తు.
SIṀHĀSANADVĀTRIṀŚATTU.

Substance, palm-leaf. Size, 16⅛ × 1⅜ inches. Pages, 90. Lines, 7 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, very old. Mode of writing, good but not free from mistakes.

Wants the introductory portion and breaks off in the third Āśvāsa.

Same work as the above.

At the end of the work there are four stray leaves containing two stanzas in praise of Vatsarāya Gajapatīśvara, one song narrating the story of the Rāmāyaṇa, one song addressed to Lord Kṛṣṇa and one song in praise of Gaṇapati.

(వి-వి.)—

అసమగ్రము. అవతారిక లేదు. తృతీయాశ్వాసారంభముదాఁక గలదు. వ్రాఁత మంచిది. తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వమువోలె.

ఈ గ్రంథాంతమున నాల్గుపత్రములమీఁద నీ క్రిందివిషయములు గలవు. వత్సవాయరాయ జగపతీశ్వరుని ప్రశంసాపద్యలు రెండు, ఒక కావ్యారంభపద్యము, రామాయణకథాసంగ్రహమగు నొకపాట, కృష్ణునిమీఁదిదొక పాట, విఘ్నేశ్వరునిమీఁదిదొక పాట.

No. 884. సింహాసనద్వాత్రింశత్తు.
SIṀHĀSANADVĀTRIṀŚATTU.

Substance, paper. Size, 11¾ × 9½ inches. Pages, 366. Lines, 19 on a page. Character, Telugu. Condition, good. Appearance, new. Mode of writing, good and almost free from mistakes.

Wants the introductory portion ; otherwise complete.

Same as the above.

The following note by Mr. C. P. Brown appears in the beginning of the Ms :—

" This is the new edition of the Vicramarca Tales, or Tales of the Throne, in stanzas in twelve books.

This edition was duly corrected by the editor Narasimhachari under my directions, in the year 1842 ".

"

C. P. Brown "

" The style of the poem is much admired but most of the stories are deplorably silly and all turn upon the prodigious sanctity of

Bramins. Many are nasty enough, though not nearly so filthy as the stories in the Mahabharat and the Bhagavat."

* * * *

There are some blemishes in the style of this poem. In my Dictionary this author is referred to by the letter G."

(వి-వి.)—

సమగ్రముగాఁగలదుగాని కృత్యవతరణిక మాత్రము వ్రాయక విడువఁబడినది. వ్రాఁత చక్కనిది. తప్పు లంతగా లేవు. శైథిల్యము, గ్రంథపాతములు, లేవు. ఈ ప్రతి 1843 వ సం॥ మే నెల 5 వ తేదికి ముగిసినదట !

పూర్వమువోలె.

నెం 882 రు ప్రతి కిది తీర్పువ్రాఁత. ఈ ప్రతిని దమకోరిక ప్రకారము నరసింహాచారి 1842 వ సం॥న సంస్కరించి వ్రాసెనను నది మొదలుగా బ్రౌనుదొరగారు ఇంగ్లీషున వ్రాసిన దిందుఁ జూపఁబడినది. బ్రౌను దొరగారి నిఘంటువునందిది G అను గుర్తుతోఁ దెలుపఁబడినదట !

గ్రంథాంతమున విషయసూచిక 40 పుటలలోఁగలదు.

No. 885. సింహాసనద్వాత్రింశత్తు.

SIṀHĀSANADVĀTRIṀŚATTU.

Substance, paper. Size, $12\frac{3}{4} \times 7\frac{7}{8}$ inches. Pages, 463. Lines, 22 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair and free from mistakes. Breaks off in some places.

Wants the introductory portion; otherwise complete.

Same work as the above.

At the end of this Ms. 44 pages contain the index of this work.

Date of transcription :—The 29th day of December 1842 A.D.

(వి-వి.)—

సమగ్రము. కాని కృత్యవతరణిక మాత్రము లేదు. వ్రాఁతమంచిది. తప్పులంతగా లేవు. శైథిల్యము లేదు. అక్కడక్కడ చిన్న గ్రంథపాతములున్నవి.

పూర్వమువోలె.

గ్రంథాంతమున 43 పుటలలో నీగ్రంథపు విషయసూచిక కలదు. అది 1842 వ సం॥ డిసెంబరు 29 వ తేది నాఁటికి ముగింపఁబడినదట !

No. 886. సింహాసనద్వాత్రింశత్తు.

SIṀHĀSANADVĀTRIṀŚATTU.

Substance, palm-leaf. Size, 15 × 1¼ inches. Pages, 376. Lines, 6 on a page. Character, Telugu. Condition, very much injured. Appearance, very old. Mode of writing, fair but not free from mistakes.

Fragmentary and imperfect.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. ఆదినుండి ఏకాదశాశ్వాసమునఁ గొంతదాఁకఁ గలదు. వ్రాఁతమంచిది. తప్పులున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు అమితముగానున్నవి. పత్రములెల్లను గొంతకొంత త్రుటితములయియున్నవి.

పూర్వమువలె.

No. 887. సిరియాళచరిత్ర.

SIRIYĀḶACARITRA.

Substance, palm-leaf. Size, 16⅓ × 4⅞ inches. Pages, 13. Lines, 4 on a page. Character, Telugu. Mode of writing, not good and contains mistakes. Breaks off in many places.

Contains the first Āśvāsa incomplete.

Similar to the work described under R. No. 278 of the Triennial Catalogue, Volume II, Part III; by Tammaya.

Beginning:

శ్రీనగమందిరుం దనుజశిక్షు మహోన్నతుఁ బార్వతీపతిన్
భానుమహోగ్రదీప్తు నత భక్తగృహాంగణ పారిజాతమున్
దీనదరిద్రసంతమసదీప్తికి చంద్రమచంద్రకోజ్జ్వలున్
మానుగమాకు నెల్లప్పుడు మంగళమిచ్చు ఘనంబుకైవడిన్.

ఉ. వారికి నగ్రజన్ముఁడు శివాంఘ్రిసరోరుహామత్తభృంగుఁడున్
ధారుణిపైఁ బ్రసిద్ధుఁడును(సుధాకర)నుదారకదీప్తుఁడు లింగనిష్ఠుఁడున్
సారవిచారచిత్తుఁడును శాంభవ ముద్రకు నంతరంగుఁడున్
వారకజ్ఞానయోగరత . . వాండు . తమ్మయయంద్రుడునన్ బుధుల్.

End:

ఆడపంబుగిండియు హస్తంబులంబట్టి యూడిగంబులనుండువారును, పరిమళ వ్రాతసంభరిత పేటికలు ధరించి నిలుచువారును, నిల్వుటద్దంబుల

లో శృంగారంబులం జూచుకొనుచు భర్తలకింపుగ మెలంగువారును

. . . .

(వి-వి.)—

అసమగ్రము. ప్రథమాశ్వాసమేని కడముట్టలేదు. వ్రాంత మం చిదిగాదు. తప్పులున్నవి. శైథిల్యము లేదు. గ్రంథపాతములు పె క్కులు గలవు.

కాంచీపురవాస్తవ్యుండగు చిఱుతొండ భక్తుండు తన కుమారుండగు సిరియాలుని శివయోగి వేషధారియగు శివునికి ఆహారముగా వండిపెట్టి శివలోకమునకు సకుటుంబ పరివారముగా వేంచేసిన కథయందు వర్ణి తము గ్రంథకర్త తమ్మయ , అల్పభాగము మాత్రమే యుండుంగలదు. గాన విశేషము తెలియరావు.

No. 888. సీతావిజయము.

SĪTĀVIJAYAMU.

Substance, paper. Size, 8¼ × 6½ inches. Pages 293. Lines, 15 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, good but full of mistakes. Written on only one side of the paper.

Wants the introductory portion, otherwise complete.

Same work as that described under R. Nos. 625 and 742 of the Triennial Catalogue of Telugu Mss. Volume IV, Part III.

Date of transcription :—August 1832. Compared by Vāraṇāsi Rāmasvāmi and Korrapāṭi Cannappa.

(వి-వి.)—

సమగ్రమేకాని గ్రంథావతరణిక కొఱంత. వ్రాంత మంచిదే. తప్పులు చాలంగలవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

ఇది ఆర్. నె. 625, 742 రులందు వర్ణితమైన గ్రంథమే. ఇదుం గూడంగృతిపతి పేరు భోగయగా మార్పంబడినదిగాని, యతిస్థలమున "సారకీర్తి విశాలపోచమనృపాల" యనిదిద్ద వీలుగాని విధమున నుండు టచేనది యట్లే విడువంబడినది. కృతిపతిపోచయనృపాలుండేయగును.

గ్రంథాంతమున నీవ్రాంత కలదు :—

"ఆగస్టు ఆన 1832 వ సంవత్సరం మొకాబిలా చేయడమైనది. వారణాశి రామస్వామి వ్రాలు. కొఱ్ఱపాటి చన్నప్ప వ్రాలు."

No. **889**. సీతావిజయము.

SĪTĀVIJAYAMU.

Substance, palm-leaf. Size, $16\frac{1}{8} \times 1\frac{1}{4}$ inches. Pages, 74. Lines, 5 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, good and free from mistakes.

Incomplete.

Similar to the work described above. The work under notice has been dedicated to God Rāmaliṅgēśvara, worshipped in the place where the river Kauśikī joins the sea.

Beginning :

క. శ్రీపార్వతీమనోహర
. . . . . చి
ద్రూపజగన్త్రయభూతివి
లేపనధవళాంగ రామలింగ మహేశా.

వ. దేవాయవధరింపుము రోమశమహామునింగని ధర్మరాజతివినయంబున మ్రొక్కి సీతావిజయకథాశ్రవణ కుతూహలుండై శతాననవధప్రకారంబువినవలతుం జెప్పవే యని యడిగిన సంతోషించి వసిష్ఠ రామాయణంబునందుఁ జెప్పంబడిన సీతావిజయంబు చెప్పఁదొడంగె నది యెట్టిదనిన.

గీ. వినుము రఘునాథ దశముఖుంజననమునకు
సంతసం బేల వినవయ్య సకల లోక
దారుణుండైన వాఁ డొకరుదానవుండు
శతముఖుం డింద్రవిద్వేషి సాంద్రబలుఁడు.

End :

శీ. సకలవంద్య విష్ణుసంవేద్యనాయక
రామలింగ యక్ష రాజసంగ
కాలకంఠదేవ కౌశికాసాగర
సంగతీరవాస జగదధీశ.

మాలిని.

నిగమనియతఘోటా నీరజారిందుజూటా
నగపతిశరచాపా నవ్యధామస్వరూపా
సుగుణభుజగహారా సుందరీమానచోరా
యగణితబలశీలా యద్రిజామానలోలా.

(వి-వి.)—

అసమగ్రము. ప్రాఁత తిన్నది. తప్పులంతగా లేవు. శైథి
ల్యము గలదు. గ్రంథపాతము అల్పముగాఁ గలవు.

ఇది పూర్వవర్ణితముకంటె వేఱయినది. గ్రంథకర్త పే రెఱుఁగ
రాదు. గోదావరి శాఖయగు కౌశిక సాగరముతో సంగమించుచోట
గల విష్ణుసంవేద్య క్షేత్రమున వెలసిన రామలింగేశ్వరస్వామి కిది యంకి
తము. ఇందును శతముఖ రావణుని సీత సంహరించుకథయే వర్ణితము.

No. 890. సుకుమారీపరిణయము.

SUKUMĀRĪPARIṆAYAMU.

Substance, paper. Size, $11\frac{3}{4} \times 6\frac{7}{8}$ inches. Pages, 167. Lines, 25 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, bad and full of mistakes.

Begins on Foll. 1(b).

Complete.

A poem in four Āśvāsas describing the story of the marriage of Nārada with Sukumārī, daughter of Sr̥ñjaya, king of Ayōdhyā. The author Akkinapalli Narasiṁhakavi, son of Jōgayāmātya of Kauṇḍinya gōtra wrote this work at the instance of Ākumūri Tirupatipradhāna. The author was a devotee of Ellamanda Kōṭīśvara. For other particulars see the extracts given below.

Beginning:

శా. శ్రీకపీకుచదుర్గసీమ దనకుణ్ శ్రీదేవి కాత్మీయ వ
క్షోదేశంబు నివేశతల్లజముతై శో ఖిల్లఁ గ్రీడారసా
స్వాదస్ఫూర్తి త్రిలోకరక్షకుఁడు కంజాతాక్షుఁ డెల్లప్పుడా
హ్లాదంబొప్పఁగఁబ్రోవుతం దిరుపతీంద్రామాత్యచూడామణిణ్.

* * * *

సీ. . . . .
శ్రీమదాకూ్మరివంశాబ్ధిసితకరుఁడు
శ్రీకరుం డాశ్రితాబ్జప్రభాకరుండు
ప్రాజ్యసామ్రాజ్యలక్ష్మీనివాసలసదు
పేంద్రుఁడగుతిర్పతి ప్రధానేంద్రుఁ డెలమి.

క. ననుఁ గోటీశ్వరకరుణాం
జనలబ్ధకవిత్వనిధినిఁ జయ్యనఁ బిలుకం

బనిచి కృపతోడఁ బలికెను
దనమృదువాక్సరణి బుధవితానము పొగడన్.

క. ధన్యుఁడవు సకలబుధజన
మాన్యుఁడ వకలంకసుకృతిమహితసుగుణసౌ
జన్యుఁడవు ప్రథితకవితా
కన్యుఁడవు నృసింహనామకవివర దలఁపన్.

* * * *

ఉ. పాలితభక్తజాలుఁడు కృపాళుఁడు ప్రేమ వసిష్ఠగౌతమీ
కూలము మాధవాఖ్యపురి కుంభినిపై వెలిదీవియు న్వికుం
ఠాలయమట్లు పెంపెసఁగ నాతతవైభవశాలి రాజగో
పాలుఁడనం బ్రశస్తనుతి భాసిలుచుండె దయాంబురాశియై.

* * * *

తే. శ్రీకరంబుగఁ జెలువొందె యాకునూరు
కులము తామరతంపరవలె ధరిత్రిఁ
బరగుతత్కులవరసరో వరము వెలయ
నుదయ భాస్కరుఁడన రాయ లుదయమయ్యె.

* * * *

ఉ. శ్రీయుతశాలిసద్గుణకశేష మిళద్వరశీలి ధారుణీ
నాయకమాన్యశైలి రిపునాయకకాననకీలి ధార్మికో
పాయకమౌళి బంధుజనపద్మవనాంచితహేళి యైన యా
రాయలమంత్రి యుక్తులకు రాయలమంత్రిధరాతలంబునన్.

* * * *

క. ఆ రాయమంత్రిశేఖరు
నారీమణిబాపమాంబ నయయుతగుణల
క్ష్మీరమణీమణి కైన యనఁ
గా రమణీయమముగ వినుతి గని వర్ధిల్లెన్.

* * * *

శా. ఆరాజీవనిభాస్యయందుఁగనె రాయామాత్యుఁ డౌదార్య వి
ద్యాగాధేయుని సూరరాయు నఁ చిన్నయ్యాఖ్యు సన్నీతి వి
స్తారు న్మేరునగేంద్రధైర్యు విబుధస్వస్థానభూదానగో
ధారానిర్జరవర్ధితాఖిల సముద్రప్రాప్తగాంభీర్యునిన్.

* * * *

క. ఆ సూరరాయసచివ సు
నాసీరునికొమ్మ విమలనానాసుగుణో
ల్లాసోరునిశాంతాతి ద
యా సరసస్వాంత పార్వతమ్మ తలంపన్.

* * * *

క. ఆ రామభక్తినిపుణుం
డారామారత్నమందు నాత్మసమానా
కారున్ లక్ష్మీపతియను
సారమతిన్ గాంచె సుతుని సర్వోన్నతునిన్.

* * * *

క. మారంరాజు కులోద్భవ
యై రంజిలుతిర్పతమ్మ నన్నుల మిన్నన్
ధీగతిఁ బాణిగ్రహణము
సారమతిం జలిపి పిదప సరసత వెలయన్.

సీ. అమిరపు వంశసుధార్ణవచంద్రుఁడై
తనరారుశరభప్రధానమౌళి
శ్రీవేంకమాంబికాస్త్రీరత్నమునను స
త్పుత్రుల విమలచారిత్రఘనుల
దానరాధేయుల దతభాగధేయుల
వినయవిధేయుల విపులయశుల
బేరయార్యుని మేరుధీరు వెంకయ మంత్రి
యనువారిఁ గాంచి యున్నతనిజసిరుల
వఱలు శ్రీరామలక్ష్మిని గరిమనొసఁగఁ
బరిణయంబయి యిరువురుతరుణు లలరి
హరికి భూదేవి శ్రీదేవియట్లు దనకు
భక్తిసలుపంగ వర్ధిల్లెఁ బ్రభుఁడనంగ.

తే. అలరులక్ష్మీపతిసచివునగ్రభార్య
తిరుపతమ్మ పతివ్రతాతిలకములకుఁ
దిలక మన నొప్పి వసుమతిఁ దగఁడె నౌర
పతికి నిష్పంకవృత్తిఁ దాఁ బాదుకొల్పి.

* * * *

క. ఆపడతియందు నాల
క్ష్మీపతి సుతు సారశేముషీసంయుతు ధా
త్రీపతిమానితు సుగణా
ధ్యాపితవరచరితు సీతయామాఖ్యుఁ గనెన్.

* * * *

సీ. ఆపుణ్యమూర్తి లక్ష్మీపతినిజకులా
రామలక్ష్మియగు నారామలక్ష్మి
వలన సగుణగణవర్ధిష్ణు ననఘు నా
ర్యవిధేయుఁ దిక్సతర్యాభిధేయు
ధీరనిర్జరశాఖి ధీదేవతాగురు
శుభ్రభానుసమాఖ్యు సుబ్బయాఖ్యు
సకలభూజననేత్ర సరసీరుహాహ్లాదిత
సూరసన్నిభధుర్యు సుబ్బయార్యు
వరలఁ గనె నందనుల విరాట్పురుషుఁ డెలమి
హరిహరహిరణ్యగర్భులకరణి ముగురి
శ్రీనివాసకత్రైశ్వర్యధీ నిపుణుల
భవ్యభూసురమణుల సద్భావచణుల

ఉ. ఆమహనీయభోగవిజితామరవల్లభులందు సద్గుణ
స్తోముఁడు సుబ్బయార్యమణి శోభిలు నన్యవధూవిరక్తి శ్రీ
ధామవిశేషభక్తి నిరతంబును నైష్ఠికయుక్తిగాన వి
ద్యామితశక్తి సువ్రతచయాపలరక్తి మృదుప్రియోక్తిచేన్.

* * * *

క. ఆమహనీయుకుటుంబిని
శ్రీమానిన్యంశకలనఁ జెలఁగి మహాల
క్ష్మీమహితాఖ్యవహించిన
యామహిళామణి నుతింపనగు వేనోళ్లన్.

* * * *

తే. సూరయార్యుఁడు సావిత్రి సుందరాంగిఁ
బోలు సావిత్రి తనకు నిల్లాలుగాఁగ
నెసఁగె వైభవ విజిత దేవేంద్రుఁడగుచు
రూపవంచితపుండ్రేక్షుచాపుఁడగుచు.

క. అందగ్రజుఁ డఖిలాశ్రిత
మందారుఁ డఖండకీర్తి మండలజితరా
కేందుఁడు తిరుపతి మంత్రిపు
రందరుఁ డౌదార్యఘనధురంధరుఁ డలరున్.

*   *   *   *

తే. అయ్యనఘురాణి శ్రీగంగమాంబ యంబి
కను దెగడె నౌర కన్నచో గండములను
బాపఁగా నేర్చి తాఁ బెట్టఁబట్టు చోట
బ్రాహ్మణావన సద్వృత్తి పరఁగఁగూర్చి.

*   *   *   *

సీ. *   *   *   *

భక్తిఁదనుఁ బరివేష్టించి ప్రబలభూమి
మాధవపురి యనందగు మాధవపురి
మహిఁ సిరులు మీఱి తిర్పతి మంత్రిశౌరి
ప్రబలెఁ బ్రబలుచునున్నాఁడు ప్రబలఁగలఁడు.

*   *   *   *

క. సిరతాన్నదాన ఘనలస
దురుగుణసాంద్రునకు నాకునూర్యన్వయసా
గరరాకా చంద్రునకుం
దిరుపత్యభిధానమంత్రి దేవేంద్రునకున్.

వ అభ్యుదయ పరంపరాభివృద్ధిగా నాయొనర్పఁబూనిన సుకుమారీ పరిణయంబను శృంగారప్రబంధంబునకుఁ గథాక్రమం బెట్టి దనిన.

*   *   *   *

ఉ. శ్రీ పరిసేవిత వ్రత విశిష్ట జనస్తవనీయ హేమసం
స్థాపిత వప్రకల్పిత విశాల విడంబిత రత్నదీపికా
దీపితదిఙ్ముఖాంతర ముదీరిత వైభవ భాస్వరం బయో
ధ్యాపుర మొప్పుచుండు వసుధాసతి కంఠ విభూషణంబనన్.

End :

కవిరాజ విరాజితము.
నయగుణ సాధన నిత్యసమేధన నవ్యయశోధనదివ్యఖనీ
దయితసు బోధన మానసమోధన ధర్మవిశోధన ధర్మజనీ

హయగజయూథనమన్నిజయోధనరావృత సౌధనటద్రమణీ
జయరఘునాథనతిస్తుతి రాధన సత్వసుమేధ నతారిజనీ.

Colophon :

మ. ఇది శ్రీ గుంటూరిసతుర్లలామల సుధాబ్ధీశేందు నాగేంద్రకో
విదసంవర్ణిత రీత్యలంకృతిగుణోద్యద్వృత్త్యాదిసంపత్ప్రశ
స్తిదిగంచత్సుకుమారి సత్పరిణయ శ్రీమత్కృతిన్ శాస్త్రికా
ర్యద్భుతద్యుతరవివృద్ధ్యమై తగు చతుర్థాశ్వాసమొప్పున్ భువిన్.

గద్య ఇది శ్రీ యెల్లమంద కోటీశ్వర కరుణాకటాక్ష వీక్షణాసమాసాదిత కవితా విజృంభణ నాగేశ్వర వాక్ప్రీతి భావిత సకల సుకవిసంభావిత భాస్వర వికస్వర సారస్వత పదమంజు మంజీర రవచమత్కార మృదుమధురవచనరచనోచితాకిరినపల్లి వంశకలశోదధి సుధాకర భాసమాన జోగయామాత్యపుత్ర పవిత్ర చరిత్ర కౌండిన్య గోత్రసుజన విధేయ నరసింహాభిధేయ ప్రణీతంబైన సుకుమారీపరిణయంబను శృంగారమహాప్రబంధంబునందు సర్వంబును జతుర్థాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత తిన్ననిదే. తప్పులుగలవు. శైథిల్యము గలదు. గ్రంథపాతములు లేవు.

సుకుమారీ పరిణయ మని పేరుగల యీ నాల్గాశ్వాసముల ప్రబంధమున నయోధ్యాధీశ్వరుండైన సృంజయనృపాలుని కుమార్తెయగు సుకుమారిని నారదమహర్షి పెండ్లాడు కథ వర్ణితమయినది. గ్రంథ కర్త యశెగనపల్లి నరసింహ కవి. కౌండిన్య గోత్రుండు, జోగయామాత్యుని పుత్రుండు. ఎల్లమందకోటీశ్వరస్వామి భక్తుండు. కృతి ప్రేరకుండు ఆకునూరి తిరుపతి ప్రధానుండు. ఉదాహృత పద్యములం బట్టి కృతిపతి వంశవృత్తాంత మెఱుంగందగును. ఆదిలక్ష్మీపరిణయాదులు, నరసింహ కవి కృత్యంతరములు.

No. 891. సుకుమారీపరిణయము

SUKUMĀRĪPARIṆAYAMU.

Substance, paper. Size, 12 × 9¾ inches. Pages, 146. Lines, 20 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, bad and contains mistakes.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిది గాదు. తప్పు లున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు లేవు.

పూర్వము వోలె.

No. 892. సుకుమారీపరిణయము.

SUKUMĀRĪPARIṆAYAMU.

Substance, palm-leaf. Size, 13 × 1¼ inches. Pages, 204. Lines, 6 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good. Not free from mistakes.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిది. తప్పు లంతగా లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

పూర్వమువోలె.

No. 893. సునందాపరిణయము.

SUNANDĀPARIṆAYAMU.

Substance, paper. Size, 8 × 6½ inches. Pages, 204. Lines, 16 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good but full of mistakes.

Complete but breaks off in some places.

An original poem in five Āśvāsas describing the marriage of king Pradīpa with Sunandā, daughter of Bhīmasēna, as narrated in the Mahābhārata. The author Cintakuṇṭa Kōdaṇḍarāmakavi, son of Liṅgamāmba, and Timmanamantri was given in adoption to Akkanamantri and Maṅgamāmba, paternal uncle and aunt of the author. For other particulars see the extracts given below with the introductory portion.

సమగ్రమేకాని చిన్నచిన్న గ్రంథపాతము లక్కడక్కడఁ గాన వచ్చుచున్నవి. ఈ గ్రంథ సంబంధమైన కడపటి యేడు పత్రములును సంపుటీకరణమందుఁ బొరపాటునఁ బుస్తకాంతమందుఁ బడిపోయినవి. వ్రాఁత యొకతరబడిగా బాగుగానున్నదిగాని దోషములు విశేషము

ఇది యైదాశ్వాసముల యపూర్వకావ్యము. ఇందు భరతవంశ జాతుండగు ప్రదీపుఁడు భీమసేనకుమారియగు సుదంత నుద్వాహ మగుట మున్నగు విషయములుగల భారతకథ వర్ణింపఁబడియున్నది. గ్రంథకర్తయగు చింతకుంట కోదండరామ కవి. నందవరీక బ్రాహ్మణుఁడు; లింగమాంబా తిమ్మనమంత్రు లితని జనకపితరులు; పిన తండ్రియగు అక్కనమంత్రి కితఁడు దత్తుఁడయ్యెను.

రాయన భాస్కరుఁడు తన శ్వశురవంశమున పూర్వులలోఁ బ్రఖ్యాతుఁడనియు నాతఁడు అనవేమమహీశునిచే ననేకాగ్రహారముల సందెనినియు, వినుకొండ, కొండపల్లి, దుర్గముల కధిపతిగానుండెననియు నతఁడు చెప్పికొన్నాఁడు.

Beginning:

శా. శ్రీవైదేహసుతాపయోధర(త?)పటీ సిందూరపంకారుణ
శ్రీవిభ్రాజదురస్స్థలాంతర పరిస్ఫీతాచ్ఛముక్తాళిహా
రావారాంచిత దివ్యమంగళ శరీరాభావిలాసుం డయో
ధ్యావాసుండగు రాఘవుం డొసఁగుఁగాత న్మాకు నిష్టార్థముల్.

* * * *

తే. వ్యాసు వల్మీకభవుఁ గాళిదాసు మాఘు
బాణు శ్రీనాథు వేముడ(ల)వాడభీము
నన్నపార్యునిఁ దిక్కన నల్లసాని
పెద్దనార్యుని సేవింతుఁ బెంపుమీఱ.

క. సరసులు మెచ్చఁగ నొకకృతి
విరచించెద భర్గుకుటవిలుతద్దంగా
సరి దమల ఝురీ ధారా
వరఘుమఘుమ మధురసధర వాగ్వైఖరులన్.

* * * *

వ. . . . . . ఏ తత్ప్రబంధంబునకు నాదియగు మదీయ వంశంబు వర్ణించెద.

* * * *

ఉ. ఆచతురాననాన్వయమునందుఁ దపఃపరితప్తయోగవి
ద్యాచరిత ప్రభావజనితామేయమానసుఁడుజ్జ్వలప్రభా
సూపితభానుఁడాగమ శ్రుతి(?)స్మృతిమార్గవివిక్తసత్స్వభా
వోచితకర్మఠుండు మహిమోన్నతినొప్పుచు గౌతముండిలన్.

ఉ. నందనృపాలదత్తమగు నందవరంబుననుండునట్టియా
నందవరీకభూసుర జనంబులలోపలఁ బెద్దటంచు నెం
చందగుచింతకుంటకులసాగర చంద్రుఁడు పెద్దనార్యుఁ డిం
పొందె దిగంతరాళములఁ బూర్ణముగాఁ దనకీర్తినిండఁగన్.

* * * *

క. ఆపెద్దన్న కుమారుఁడు
శ్రీపతిపాదారవింద సేవకుఁ డంచ
ద్రూపవినిర్జితమన్మథుఁ
డేపొందెను వెంగళన్న యెన్నఁగ విబుధుల్.

క. వెంగళమంత్రికి భాస్కరుఁ
డంగజనిభమూర్తి తిరుమలామాత్యుండున్
రంగలరెడు వెలమ?రా
ట్పుంగవుఁడు జనించి రతుల భోగాస్పదులై.

* * * *

క. ఆ భాస్కరమంత్రికి నురు
శోభాయుత విగ్రహుండు సుతుఁ డుదయించెన్
ప్రాభవమొప్పఁగ భాగ్య
శ్రీభరితుఁడు తిమ్మనార్యశేఖరుఁ డెలమిన్.

చ. పొలుపుగఁ జింతకుంటకులముఖ్యుఁడు తిమ్మనమంత్రి చంద్రుఁ డిం
పలరఁగముట్టునూరి నయనారితనూజను మారమాంబికా
లలనను బ్రేమమీఱ శుభలగ్నమునందు వివాహమై జనం
బులు దను సన్నుతింపఁ జెలువొందెఁగనద్విభవాభిరాముఁడై.

క. ఆరమణీ రమణుల కరు
దారఁగ జన్మించె నఖిల ధరణీసురసం
పా రావన దక్షుఁడు పర
నారీసోదరుఁడు సర్వనార్యుండరయన్.

* * * *

సీ. ఏమంత్రినిర్మించె నీశ్వరాలయములు
  శ్రీనగాద్యుత్తమక్షేత్రములను
ఏమంత్రి గావించె నెల్లదేశములందు
  నాతతకూప తటాకవితతు
లేమంత్రివాకిట సామంతబృందంబు
  గాంచి మ్రొక్కులువేయఁ గాచియుండు
నేమంత్రియింటను భూమిసురశ్రేష్ఠు
  లాగమోక్త శివార్చనానురక్తు
లతఁడు దిగ్దేశభూప సభాంతరప్ర
శస్తకవిబృంద మధురవాగ్జనితకావ్య
చయనుతౌదార్య విక్రమాంచద్యశుండు
గుంటి(ఒ ?)పలిముత్తనార్య దికుంజయుండు.

క. నాలుగుదర్గంబులు పదు
నాలుగు దేశములప్రజల నయమార్గమునన్
లాలించుచుఁ జిరకాలము
పాలించెను ముత్తమంత్రి ప్రభుమాత్రుండే.

క. ఆముత్తన మంత్రీంద్రుఁడు
ప్రేమందగు చింతకుంట వేఁటయతనయన్
భామామణిఁ దిమ్మాంబను
గామించి వివాహమయ్యెఁ గరుణదలిర్పన్.

క. ఆదంపతులకు భాస్వ
త్తేజోజితభాస్కరుండు ధీజననిచయాం
భోజవనీ భాస్కరుఁడు
ద్భాజితవిక్రముఁడు భాస్కరన్న జనించెన్.

సీ. స్థిరతరప్రజ్ఞావిశేషాతినిష్ఠాతి
  రసకృతనిర్జర రాడ్గురుండు
అసదృశమంత్ర యోగాతివశీకృత
  సన్మంత్రదేవతా సముదయుండు
నిరుపమశ్రుతిసూక్త నిర్ణీతసన్మార్గ
  వర్గోచితాచార వర్తనుండు
ఘనతరపాణిని గ్రంథార్థశోధన
  సందర్భసన్మనీషాన్వితుండు

సత్యభాషా హరిశ్చంద్ర జనవిభుండు
సలలితౌదార్యనిర్జిత జలధరుండు
ఎల్లమాంబాసతీ ప్రాణవల్లభుండు
గుంటుపలి భాస్కరుండు సత్కులవరుండు

తే. అట్టి వల్లభునకును శుభాస్పదముగ
జనన మొందె సదానన చంద్రబింబ
కలితకుంతలరోలంబ ఘననితంబ
మహితసద్గుణ నికురుంబ మల్లమాంబ.

క. ఆమల్లమాంబ నతుల
శ్రీమించఁగ సర్వమంత్రి శేఖరుఁడు శచీ
భామామణి నింద్రుం డుప
యామంబై నట్లు పరిణయంబై చెలఁగెన్.

క. ఆసర్వన్నకుమారుం
డైసరసులు మెచ్చ నెగడె నతులితభాగ్య
శ్రీసంపద్వైభవజిత
వాసవుఁడనఁ బద్మనాభ వర్యుం డుర్విన్.

* * * *

ఆ. ప్రథితమైన గుంటిపల్లి ముమ్మశిముత్త
మంత్రిసుతను రామమాంబ నెలమిఁ
బద్మనాభమంత్రి పరగ వివాహమై
పెంపునొందె బంధువితతు లెన్న.

క. ఆజాయాపతులకు సుర
రాజోన్నతవైభవాభి రాముఁడు విద్యా
భోజుఁడు ధైర్య శ్రీవి
భ్రాజితుఁ డుత్తముఁడు సర్వమంత్రిజనించెన్.

* * * *

తే. గుంటుపలిశంకరామాత్యు కూర్మితనయ
నంబమాంబావధూలలామను (?) వివాహ
మై ముదంబునఁ బుత్రపౌత్రాభివృద్ధి
దనరఁ జెన్నొందె సర్వప్రధానమౌళి.

ఉ. నందవరాగ్రగణ్యుఁడు ఘనాఘనవాహనవాహమల్లికా
కుందశతారతార సుగకుంజగహీరసుధాబ్ధిపిచికా

చందనశారదాభ్రఘనసారనిశాకరసాంద్రకీర్తిఁ బెం
పొం(?)దెను జంతకుంటకుఁ సర్వయ తిమ్మనమంత్రివేడుకన్.

ఆ. పెంపుమిగుల సాగి పెరుమాళ్లతనయను
లింగమాంబ నతుల లీల లొందవఁ
దిమ్మనప్రధానధీమంతుఁ డుద్వాహ
మయ్యె నచలమైన నెయ్యమొసర.

క. చెఱకున ఫల ముదయించిన
తెఱఁగునఁ బుత్తడికిఁ దావి దేటినరీతిన్
సరసుఁడు తిమ్మనమంత్రికి
గురుతనయుఁడు జగ్గరాజు కూర్మి జనించెన్.

చ. చిలులువలరేఁడు పుట్టలను జేరు సుధాంశుఁడు రంకు దాల్చునా
జలజజసూతి మాని కలశాంబుధి చంచలభంగుఁ డంచు ది
గ్వలయమునందు సాటివరు గానక గ్రిమ్మఱు నెల్లప్రొద్దు ని
చ్చలముగఁ జెంతకుంటకుల సర్వయయకరన కీర్తి పూర్తిగన్.

* * * *

క. ఎనయఁగఁ గుడుముల వెంగన
తనయను మంగాభిధానతరుణీమణి నిం
పొనరఁగఁ బరిణయమయ్యెను
ఘనుఁ డకరన సచివుఁ డమలకరుణ దలిర్పన్.

చ. సురుచిరభాగ్యసంపదల సుందరరూపవిలాసరేఖలన్
స్థిరతరకీర్తిశాలియగు తిమ్మనమంత్రికి లింగమాంబకున్
వరతనయుండ వంశమున వన్నెయు వాసియుఁ గల్గువాఁడఁ బెం
పరయఁగ దత్తపుత్రుఁడను నకరనమంత్రికి మంగమాంబకున్.

క భూమీశ్వరసన్మాన్యుఁడ
శ్రీమంతుఁడ సుకవిజనవశీకరుఁడ సదా
రామార్చనాభిరతుఁడను
నామమ కోదండరామనామాత్యుండన్.

సీ. ఘనతరౌదార్య దీక్షాకల్పితానల్ప
కరనిబద్ధసువర్ణకంకణుండు
ఆసేతుశీతనగాంత రరాట్సభా
మధ్యవిశ్రుతకీర్తి మండలుండు

కొండపల్లి వినుకొండ దుర్గద్వయీ
దేశ ప్రజావనధీయుతుండు
సకలావనీపక సంతానయాచిత
వస్తుప్రదాన ప్రవర్తనుండు
అన్నవేమమహీశదత్తాగ్రహార
మదకలాందోళికార్వ స్వర్ణమణివిశేష
భూషణాద్యష్టభూతి విభూషితుండు
భానుతేజుండు రాయనభాస్కరుండు.

ఉ. వన్నెకునెక్కు భాస్కరుని వంశమునం దుదయించెఁ గీర్తిసం
పన్నుఁడు బంధు బృందపరివార జనాశ్రిత సత్కవీశ్వరా
పన్న శరణ్యుఁ డంచిత కృపాధ్యుఁడు వేంకటనారసింహుఁ డ
త్యున్నతిఁ జెంద దుశ్చ్యవనతుల్యలసద్విభవాభిరాముఁడై.

* * * *

తే. అనయ వేంకటనారసింహార్యమౌళి
సరసవాక్తంత్రి రెంటాలచమడమంత్రి
తనయ నచ్చమ సాధ్వి నుద్వాహ మయ్యె
నింద్రుఁడు పులోమసుతను వరించినట్లు.

* * * *

క. ఆరమణీరమణులకు ను
మారమణీరమణచరణమానితభక్తా
దారతరోద్యద్ధిషణ కు
మారిక జన్మించె రామమాంబ యనంగన్.

తే. అంత నాదంపతులు ప్రేమ లంకురింప
రామమాంబాఖ్యతనయాలలామ నెలమి
దనరఁ గాఁజింతకుంట కోదండరామ
వరున కుపయామ మొనరించి గురుతరముగ.

తే. అంతటను రామమాంబయుం దతులలీలఁ
బుత్రపౌత్రాభివృద్ధిఁ బెంపొందియుండి
స్థిరముగా నే నొనర్చు ప్రదీపభూప
వరుచరిత్ర కధీశు నేర్పఱచఁదలంచి.

* * * *

వ. ఇట్లు బాదరాయణ ప్రసాదంబునవై శంపాయనుండు భరత వంశ సంభవుండగు ప్రదీపభూమండలాఖండలుండు భీమసేన కుమారిక సునందా దేవిని బరిణయంబైన తెఱంగు జనమేజయున కెఱింగించిన ప్రకారంబున శ్రీరామచంద్రమూర్తికి మనస్సూర్తిగా నాంధ్రభాష నంకితంబుసేయంబూని కృత నిశ్చయుండనై

క. శ్రీకరదినకర కులర
త్నాకరపరిపూర్ణ వరసుధాకరునకు సీ
తాకాంతావదనాబ్జది
వాకరునకు రామచంద్రవసుధేశునకున్.

* * * *

వ. అభ్యుదయ పరంపరాభివృద్ధిగా నా యొనర్పంబూనిన సునందా పరిణయంబను మహాప్రబంధంబునందలి కథాలక్ష్మి కుద్భవస్థానంబైన పుటభేదనం బెట్టిదనిన.

End:

సీ. యమునానదీతీర రమణీయమంజుల
వంజుల మల్లికా కుంజములను
గరిపురపరిసర సురుచిరతరువర
విలసిత కాంతార విసరములను
గమనీయతపనీయ గారుడాశ్మనిబద్ధ
నిరుపమవేదికాని చయములను
గలహంసకులకల కాంచిత కలకల
నినదపూరిత సరోనికటములను
గల్పితానల్పశీతల కాయమాన
కలిత కేళీగృహాంతరములను దినము
దినముఁ గూరుములూరంగ మనుజవిభుఁడు
వనితతోఁగూడి యానందమునఁ జెలంగె.

క. అనివైశంపాయన ముని
జనమేజయభూమిపతికిఁ జతురత మెఱయన్
వినుపించిన నావలికథ
వినవలె సెలవియ్యవలయు విశదముగాఁగన్.

* * * *

End:

మత్త. ఖండకాండ్రు కముక్త కాండ విఖండితాహితమండలా
పుండరీకవిశాలలోచన భోగవిజితాఖండ లా
గండమండితనవ్యమణిగణ ఖచితకాంచనకుండ లా
చండదుష్టకబంధ విదళనశాతధారా మండలా.

Colophon:

గద్య. ఇది శ్రీరామభద్ర కటాక్షలబ్ధ కవితా విచిత్ర చింతగుంట వంశపవిత్ర అకర్కమంత్రి ఫుత్ర సహజసాహిత్య కోదండరామా మాత్య ప్రణీతంబైన సునందా పరిణయంబను మహాప్రబంధంబునందు సర్వంబును బంచమాశ్వాసము.

No. **894.** సునందాపరిణయము.

SUNANDĀPARIṆAYAMU.

Substance, palm-leaf. Size, 14¾ × 1½ inches. Pages, 205. Lines, 7 on a page. Character, Telugu. Appearance, old. Mode of writing, fair, but not free from mistakes and breaks off here and there.

Same work as the above.

At the end of the work there is the horoscope of Bhāskara Pedavēṅkaṭanāraṇappa who was born on Thursday the 15th day of the bright fortnight of the lunar month Kārttika in the year Piṅgaḷa.

(వి-వి.)—

సమగ్రము. వ్రాత మంచిది. తప్పు లున్నవి. శైథిల్యము గలదు. చిన్న చిన్న గ్రంథపాతము లక్కడక్కడ గలవు.

పూర్వము వలె.

గ్రంథాంతమున నొకవిడియాకుపై భాస్కరుని పెద వెంకటనారాయణప్ప జాతకమున్నది. అం దతఁడు పింగళ సం॥ కార్తిక శుద్ధపూర్ణమా గురువారమున జనించి నట్లున్నది.

No. **895.** సునందా పరిణయము.

SUNANDĀPARIṆAYAMU.

Substance, paper. Size, 11¾ × 6⅞ inches. Pages, 254. Lines, 20 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, good, and free from mistakes.

Complete.

Same work as the above.

At the end of the Ms. it is stated that this Ms. was compared by Korrapāṭi Cannappa and Avadhānula Appayya and that the variations in the readings are noted by Vāraṇāsi Rāmasvāmi and Jūlūru Lakṣmīnārāyaṇa on the 14th day of June 1832 A.D.

(ఌ-ఌ.)—

సమగ్రము. అక్కడక్కడ గ్రంథపాతములు గలవు. వ్రాంత మంచిది తప్పు లున్నవి.

పూర్వము వోలె.

గ్రంథాంతమం దిట్లు గలదు :—

"అవుధాండ్ల అప్పయ్య మొకాబిలా చూచి దిద్దినది. కొర్రటి చన్నప్ప మొకాబిలా చదవడమున్ను అయినది. ది ౧౪ జూన్ అన ౧౮౩౨ సం॥ ప్రతిభేదాలు ఎక్కించడమయినది. వారణాశి రామస్వామి వ్రాలు. జూలూరు లక్ష్మీనారాయణ వ్రాలు."

No. 896. సురాభాండేశ్వరోపాఖ్యానము (సటీకము).

SURĀBHĀṆḌĒŚVARŌPĀKHYĀNAMU (WITH MEANING).

Substance, paper. Size, $7\frac{3}{4} \times 6\frac{1}{4}$ inches. Pages, 194. Lines, 15 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Complete.

Same work as that described under R. No 10 of the Triennial Catalogue of Telugu Mss., Vol. I. The author Gaṭṭuprabhu, son of Ellanāmātya, has also written Kucēlōpākhyāna. The work under notice is followed by a commentary the author of which is not known.

Beginning:

Text:

క. శ్రీమత్కాశీపట్టణ
ధాముఁడు విశ్వేశ్వరుండు ధరణీధర క
న్యామణికుచకుంకుమపం
కామలవక్షుండు మముఁ గృతార్థులఁ జేయున్.

Comment:

టీ. శ్రీమత్ । సంపత్తులు కలిగినటువంటి । కాశీపట్టణధాముడు । కాశీపట్టణమే నివాసముగా గలిగినటువంటిన్నీ । ధరణి . . వక్షుండు ।

ధరణీధర । హిమవత్పర్వతమునకు । కన్యామణి । శ్రేష్ఠమైన కూతురై నటువంటి పార్వతీదేవియొక్క । కుచ । స్తనములయందలి । కుంకుమ పంక । బురద పదనైన కుంకుమతోటి కూడుకొనిన । అమలవక్షుండు । నిర్మలమైన రొమ్ము కలిగినటువంటి । విశ్వేశ్వరుండు । విశ్వేశ్వరస్వామి । మము । మమ్ములను । కృతార్థుల జేయుగాక । కృతకృత్యులను చేయుగాక । అనగా కోరికలనిచ్చుననుట.

* * * *

Text:

సీ. బ్రహ్మభాగవతాది పదునెనిమిది పురా
ణములను స్కాందంబు రమణగాంచెఁ
గల వందుఁ బర్వత ఖండంబు కాశికా
ఖండంబు కేదార ఖండ మనఁగ
నేఁబది యందులో నెక్కుడు కాశికా
ఖండంబు ముక్తికిఁ గారణంబు
పరగు నందును సురాభాండేశ్వరంబనఁ
బుణ్యచరిత్రంబు భూరిమహిమ
నట్టికథ తేటతెనుఁగున నతులమృదుల
సరసమాధుర్యవాక్యము ల్సంఘటించి
కవులకరుణావిశేషంబు కలిమికతన
విశ్వపతి కంకితంబుగ విన్నవింతు.

Comment:

టీ. బ్రహ్మ । బ్రహ్మపురాణమున్నూ . . . . . విన్నవింతు । వినుపించుతున్నాను.

Text:

క. భ్రమరాంబాకరలిఖితా
త్యమలినసద్వర్ణసముదయాంకితజిహ్వా
సుమహితుఁడ నాశుకవితా
ప్రమదాజనకుఁడను గట్టుప్రభ్వాఖ్యుండన్.

Comment:

టీ. భ్రమరాంబా । శ్రీశైలమునందుండే భ్రమరాంబయొక్క . . . . గట్టు ప్రభ్వాఖ్యుండన్ । గట్టుప్రభువు అనే పేరుకలవాడనున్నూ.

* * * *

Text:

క. ఆశాంబరునకు హరునకు
కాశ సుధాచంద్రతారకల్పకహిమసం
కాశశరీరునకును శ్రీ
కాశీవిశ్వేశ్వరునకుఁ గఱకంఠునకున్.

టీ. ఆశ । దిక్కులె । అంబరునకు వస్త్రములుగా కలిగినవానికిన్ని । . . . విశ్వేరునకు । విశ్వేశ్వరస్వామికి.

వ. సమర్పణంబుగా నాయొనర్పంబూనిన సురాభాండేశ్వరోపాఖ్యానంబునకుఁ గథాక్రమం బెట్టిదనిన.

Comment:

టీ. సమర్పణంబుగా । అర్పితముగాను । . . . క్రమం బెట్టిదనిన । క్రమమేలాగంటే.

End:

వ. అని సురాభాండేశ్వరుం బ్రశంసించి శంభుం డయ్యంబుజాననఁ బతిపుత్రసహితంబుగాఁ గైలాసంబునకుం దోడ్కొనిపోయెనని చెప్పిన విని శౌనకాది మహామును లానందకందళితహృదయారవిందులై రప్పుడు.

Comment:

టీ. అని । ఈ ప్రకారముగా । సురాభాండేశ్వరున్ । సురాభాండేశ్వరలింగమును । బ్రశంసించి । వర్ణించి । శంభుండు । శివుడు । అయ్యంబుజానన । ఆ యాడిగదానిని । పతిపుత్ర సహితంబుగా । పెనిమిటి కొడుకులతోకూడా । కైలాసంబునకుం । కైలాసపర్వతమునకు । తోడ్కొని పోయెనని । వెంటబెట్టుకొని పోయెనని । చెప్పినవిని । చెప్పగావిని । శౌనకాది మహామునులు । శౌనకుడు మొదలైన మునీశ్వరులు । ఆనంద । సంతోషముచేతను । కందళిత వికసించినటువంటి । హృదయారవిందులు । మనస్సులనే పద్మములు కలవారు । అప్పుడు । ఆసమయమునందు । ఐరి । అయిరి.

*　　*　　*　　*

Text:

మాలిని. సరసిజనిభహస్తా సర్వలోకప్రశస్తా
నిరుపమశుభమూర్తీ నిర్మలారూఢకీర్తీ

పరహృదయవిదారీ భక్తలోకోపకారీ
గురుజనబుధపోషీ ఘోరదైతేయశోషీ.

Comment:

టీ. సరసిజభవ (సభ) । పద్మములతో సమానమైనటువంటి । హస్తా । చేతులు గలవాఁడా । . . . . ఘోరదైతేయ । భయంకరులైన రాక్షసులను । శోషీ । శోషింపజేసేవాఁడా.

Colophon:

Text:

గద్య. ఇది శ్రీమద్భ్రమరాంబికా ప్రసాదలబ్ధకవితావిచిత్ర సరసకవిమిత్ర యెల్లనామాత్యపుత్ర సరససద్గుణవిధేయ ఘట్టుప్రభునామధేయ ప్రణీతంబైన సురాభాండేశ్వరంబను మహాప్రబంధంబునందు సర్వంబు నేకాశ్వాసము.

Comment:

టీ. ఇది । ఈ గ్రంథము । . . . . । ఏకాశ్వాసము । ఒకటే ఆశ్వాసమూ.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులు గలవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

స్కాందపురాణాంతర్గతమయిన కాశీఖండములోనిదగు సురాభాండేశ్వరకథ యిట్లు ఏకాశ్వాసప్రబంధముగా ఘట్టుప్రభువను కవిచే రచితమయినది. ఘట్టుప్రభువు తండ్రి యెల్లనామాత్యుఁడు. కుచేలోపాఖ్యాన మీతని యితర కృతి.

ఇందు వ్యాఖ్యకూడఁ గలదు. వ్యాఖ్యాత పేరెఱుఁగరాదు.

దీనిమూలము ఆర్. నె 158 రున వర్ణితమైనది.

No. 897. సురాభాండేశ్వరోపాఖ్యానము (సటీకము).

SURĀBHĀṆḌĒSVARŌPĀKHYĀNAMU (WITH MEANING).

Substance, paper. Size, $11\frac{3}{4} \times 7$ inches. Pages, 108. Lines, 22 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, bad but free from mistakes. Written on only one side of the paper.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిది గాదు. తప్పు లంతగా లేవు. పత్రమున కొక్క ప్రక్కనే వ్రాంత కలదు. శైథిల్యము గ్రంథపాత ములు లేవు.

పూర్వము వోలె.

No. **898.** సురాభాండేశ్వరోపాఖ్యానము.

SURĀBHĀṆḌĒŚVARŌPĀKHYĀNAMU.

Substance, paper. Size, $10\frac{1}{4} \times 6\frac{1}{2}$ inches. Pages, 80. Lines, 21 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good but full of mistakes. The variations in reading are interlined. Written on only one side of the paper. Correct readings are written on the other side of the paper.

Complete.

Same work as the above.

సమగ్రము. ఈ చిత్తు ప్రతి పత్రమున కొకవైపున మాత్రమే వ్రాయఁబడినది. పాఠభేదములు పంక్తులనడుమ నిటికింపఁబడియున్నవి ; వాని లోని నిర్దుష్ట పాఠములు వ్రాయనివైపునఁ బ్రత్యేకము వ్రాయఁబడియున్నవి. బ్రౌనుదొరగారి యాంగ్లేయ టిప్పణిసహిత మకట డకట డఁ బంక్తులనడుమ నికింపఁబడియున్నది. వ్రాంత చకటఁగా నున్నదిగాని దోషములు హెచ్చు.

పూర్వము వోలె.

No. **899.** సురాభాండేశ్వరోపాఖ్యానము.

SURĀBHĀṆḌĒŚVARŌPĀKHYĀNAMU.

Substance, palm-leaf. Size, $16 \times 1\frac{1}{8}$ inches. Pages, 2. Lines, 5 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Contains only a small portion.

Same work as the above

(వి-వి.)—

అత్యల్పభాగము మాత్రమే కలదు. వ్రాంత మంచిదేగాని నిర్దుష్టము గాదు. శైథిల్యము గలదు.

పూర్వమువోలె.

No. 900. సురాభాండేశ్వరోపాఖ్యానము.
SURÁBHĀṆḌĒŚVARŌPĀKHYĀNAMU.

Substance, palm-leaf. Size, $14\frac{1}{4} \times 1\frac{1}{4}$ inches. Pages, 54. Lines, 5 on a page. Character, Telugu. Condition, injured. Mode of writing, fair but full of mistakes.

Complete.

Same work as the above.

At the end of the Ms 5 pages contain some songs in Telugu language.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిది. తప్పు లెకుగాౘ. శైథిల్యము గ్రంథ పాతములు గలవు.

పూర్వమువోలె.

కడపట x విడియాకులలోఁ గొన్ని పాటలు పద్యములు వ్రాయఁ బడియున్నవి.

No. 901. సురాభాండేశ్వరోపాఖ్యానము.
SURĀBHĀṆḌĒSVARŌPĀKHYĀNAMU.

Substance, palm-leaf. Size, $16\frac{3}{4} \times 1\frac{1}{8}$ inches. Pages, 29. Lines, 6 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair but full of mistakes.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత మ చిది. దోషములు గలవు. శైథిల్యము గ్రంథపాతములు గలవు.

పూర్వమువోలె.

No. 902. సురాభాండేశ్వరోపాఖ్యానము.
SURĀBHĀṆḌĒŚVARŌPĀKHYĀNAMU.

Substance, palm-leaf. Size, $16 \times 1\frac{1}{4}$ inches. Pages, 32. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Mode of writing, fair but not free from mistakes.

Complete but imperfect.

(వి-వి.)—

సమగ్రము. వ్రాత మంచిది. తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథపాతములును గలవు.

పూర్వమువోలె.

No. **903**. సురాభాండేశ్వరోపాఖ్యానము.

SURĀBHĀṆḌĒŚVARŌPĀKHYĀNAMU.

Substance, paper. Size, $12\frac{1}{4} \times 7\frac{1}{2}$ inches. Pages, 2. Lines, 23. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాత చక్కనిది. తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథపాతము లేవు.

పూర్వమువోలె.

No. 904. సురాభాండేశ్వరోపాఖ్యానము.

SURĀBHĀṆḌĒŚVARŌPĀKHYĀNAMU.

Substance, palm-leaf. Size, $16\frac{5}{8} \times 1\frac{1}{4}$ inches. Pages, 20. Lines, 8 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, fair but not free from mistakes.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాత మంచిది. తప్పు లెక్కువ. శైథిల్యము గ్రంథపాతములు గలవు.

పూర్వమువోలె.

No. **905**. సురాభాండేశ్వరోపాఖ్యానము.

SURĀBHĀṆḌĒŚVARŌPĀKHYĀNAMU.

Substance, palm-leaf. Size, $15\frac{3}{4} \times 1\frac{1}{4}$ inches. Pages, 34. Lines, 6 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, bad and full of mistakes.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిదిగాదు. శైథిల్యము, గ్రంథపాతములు గలవు. తప్పు లెక్కువగాఁ గలవు.

పూర్వము వలె.

No. **906**. సురాభాండేశ్వరోపాఖ్యానము.

SURĀBHĀṆḌĒŚVARŌPĀKHYĀNAMU.

Substance, palm-leaf. Size, $14\frac{3}{4} \times 1\frac{1}{4}$ inches. Pages, 76. Lines, 4 on a page. Character, Telugu. Condition, very much injured. Appearance, very old. Mode of writing, good but not free from mistakes.

Complete.

Same work as the above.

At the end of the Ms. 4 foll. contain some anthological stanzas.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత యొకమాదిరిగా నున్నది. తప్పు లున్నవి. శైథిల్యము గలదు. గ్రంథపాతములు లేవు.

పూర్వమువలె.

గ్రంథాంతమున నాలుగు తాటాకులలో చాటుపద్యములు గలవు.

No. **907**. సురాభాండేశ్వరోపాఖ్యానము.

SURĀBHĀṆḌĒŚVARŌPĀKHYĀNAMU.

Substance, palm-leaf. Size, $16\frac{1}{2} \times 1\frac{1}{4}$ inches. Pages, 32. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, fair but full of mistakes and breaks off in some places.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. కొన్ని పత్రములు పోయినవి. వ్రాంత బాగుగా నున్నదిగాని నిర్దుష్టము గాదు. శైథిల్యము గలదు. గ్రంథపాతములు గలవు.

పూర్వమువోలె.

No. 908. సురాభాండేశ్వరోపాఖ్యానము.

SURĀBHĀṆḌĒŚVARŌPĀKHYĀNAMU.

Substance, paper. Size, $9\frac{3}{4} \times 6\frac{1}{4}$ inches. Pages, 55. Lines, 18 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good but not free from mistakes. English notes in Mr. C. P. Brown's handwriting are found here and there.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత బాగుగానున్నది తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు. బ్రౌనుదొరగారి యింగ్లీషు టిప్పణి అక్కడక్కడ గలదు.

పూర్వమువోలె.

No. 909. సురాభాండేశ్వరోపాఖ్యానము.

SURĀBHĀṆḌĒŚVARŌPĀKHYĀNAMU.

Substance, paper. Size, $10\frac{1}{4} \times 6\frac{1}{2}$ inches. Pages, 104. . Lines, 17 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good but full of mistakes. Written on only one side of the paper. Variations in reading are noted on the other side of the paper.

The last eleven stanzas are wanting to complete the work.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. గ్రంథ సంపూర్తి కంతమందలి 10, 11 పద్యములు కొఱంతగానున్నవి. ఇది పత్రమున కొకవైపు మాత్రమే వ్రాయఁ

బడినది; రెండవవైపునఁ బాఠభేదములు వ్రాయఁబడియున్నవి. వ్రాఁత చక్కఁగా నున్నది గాని దోషములు విశేషము.

పూర్వమువలె.

No. **910.** సూర్యతనయాపరిణయము.

SŪRYATANAYĀPARIṆAYAMU.

Substance, paper. Size, $11\frac{6}{8} \times 7\frac{1}{8}$ inches. Pages, 198. Lines, 20 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, good but full of mistakes.

The other works herein are 1 *b*, Vīrabhadravijayamu, 229 (*a*) Bhallāṇacaritramu (Dvipada), 264 (*b*) Sāraṅgadharacaritra (Dvipada) with Telugu meaning.

A Prabandha describing the story of the marriage of Lord Kṛṣṇa with Kāḷindī, daughter of the Sun god. The author Liṅgarāja, son of Vēṅkaṭapati mantri of Tekkeḷḷupāḍu, belonged to the Ārvēlaniyōgi sect and Āpastambasūtra.

As the Ms. is incomplete it is not possible to find out the extent of this work.

Beginning:

ఉ. శ్రీమహిజాపయోధరకు శేశయకోరకముక్తహార మా
త్మామితకాంతి సంకలితమై మదబంభరడింభమాలికా
శ్రీమెఱయంగ వక్షమునఁజేర్చి సతి న్ముదమొందఁజేయు శ్రీ
రాముఁడు పద్మసంభవహర స్తుతనాముఁడు మమ్ముఁబ్రోవుతన్.

*　　*　　*　　*

తే. వ్యాసులకు మ్రొక్కి‌లిడి కాళిదాసుఁ గొల్చి
దండిభవభూతి మాఘులఁ దగ నుతించి
నన్నపాఖ్యుఁ దిక్కన్న శ్రీనాథు నెఱ్ఱ
పార్యుఁ బమ్మెరపోతన నభినుతింతు.

*　　*　　*　　*

వ. అని యిష్టదేవతా నమస్కారంబును, శిష్టకవి పురస్కారంబును, దుష్టకవి తిరస్కారంబుసుం గావించి యే నొక్క ప్రబంధంబు నిర్మింప నుద్యోగించి తత్కృతి నాయకుని మనంబునందరయుచు నొక్క

శుభదినంబు రాత్రి సుఖనిద్రం జెంది యున్నయెడఁ దత్ప్రభాత సమయంబున.

సీ. * * * *

అందమగుచిత్ర ఫలకంబునందుఁ జెంది
రంజిలుచునట్టి పట్టాభి రామచంద్ర
మోహనాకృతిజల ధరస్ఫూర్తివిభవ
మలరఁ గలఁగంటి దురితము ల్దొలఁగఁగంటి.

చ. కనిమనుకన్న చిత్రఫలకంబుగదాయని చూడఁ జూడ నం
తన దయతోడ నందొనరు దైవ శిఖామణి వారిదధ్వనిన్
ననుఁ దిలకింపుచున్ బిలువ నాదగుభాగ్య మదెంతో నేను స
ద్వినయభయాద్భుతంబు లెద దీకొనఁ జేరినుతుల్ ఘటించినన్.

క. కారుణ్యంబునఁ గన్గొని
గారవమునఁ బల్కె నీవు ఘటియించుటకున్
బ్రారంభించినకృతిమా
పేరను నంకితముసేయు ప్రియమున వత్సా.

తే. ఉన్నవియె శబ్ద చిత్రము ల్మిన్నగాఁగ
ఘనత నీవలె శృంగారకవితఁ జెప్ప
నేర్తురయ్య మదనమోహినీ విలాస
కథరచించిన జాణవు కావె నీవు.

క. రంగుగఁ గృష్ణుండు రవితన
యం గైకొను కథరచింపు మదివిస్తరిలన్
సంగతినిపుణత గని బా
లిం గవిజనులెల్ల మెచ్చ లింగనసుకవీ.

క. అనియానతిచ్చి వేంచే
సిన వెఱగందుచును లేచి చేతోమోదం
బుననాదు ప్రబంధంబున
కనువగు నాయకుఁడుగల్గె నని ధన్యుఁడనై.

క. సారమతి వేంకటేశ్వర
కారుణ్యవశైకలబ్ధ కవితాపటిమన్
నే రచియింపఁ దొడంగితి
ధీరమతిం గృతిని నాదు తెలుఁ గెల్లనిన్.

సీ. కొమరొందె యార్వేలకులపావనుండు నా
సుగుణుఁ డాపస్తంబసూత్రుఁడగుచు
హరితసగోత్రంబు నభివృద్ధిగాఁ జేసె
ధరణిఁ దక్కెళ్ళపాటి గురువనార్యుఁ
డాతనిపత్నియై యలరె సుశీలత
పేరమ యనఁగ నావెలఁదియందు
నతఁడు గాంచెను వేంకటాద్రి చిట్టయనాఁగఁ
దనయుల నిరువుర ధన్యుఁడగుచు
వారిలోపల హరి పాదవనజబంభ
రాయమానమానసుఁడు సుధీయుతుండు
ధీరుఁ డాశ్రితబంధు మందారుఁ డనఁగఁ
జిట్టయామాత్య మౌళి ప్రసిద్ధిగాంచె.

ఉ. అంగజసన్నిభాంగుఁ డతఁ డంగర వంశసుధాబ్ధిలక్ష్మియా
లింగమధర్మపత్ని గనులీల వరించె నుతించమించు న
య్యంగనసాటివత్తురె దయాపతిభక్తి గుణంబులందు నె
న్నంగమలాస్య లెందు లలనామణి యాయనసూయకే తగున్.

క. ఆవనితయందుఁ గాంచెన్
బావనుఁడగుచిట్టమంత్రి పాథోనిధి యా
జైవాతృకునిం గన్న
ట్లా వేంకటపతిని సుకృతి నతులిత సుమతిన్.

సీ. సకలవిద్యారూఢ చతురవచస్సభా
పాండిత్యమున బృహస్పతి యనంగ
సతతాన్నదానాది వితరణంబుల నర్థి
జనబంధుకల్ప భూజం బనంగఁ
బరతంత్ర భేదనోపాయసంగరశౌర్య
విధికార్యఖడ్గ ప్రవీణుఁ డనఁగఁ
గమనీయరూపరేఖావిలాసంబుల
గణుతింప నూతనాంగజుఁ డనంగఁ
బ్రబలె వెల్గోటి కొండలరాయనృపతి
మన్ననఁ జెలంగి యమితసంపన్నుఁ డగుచు
మహితసత్కీర్తి చిట్టయామాత్యసుతుఁడు
ఘనుఁడు తక్కెళ్లపాటి వేంకటవిభుండు.

తే. అంతనా వేంకటపతి యత్యంత విభవ
కలితుఁడై ధన్య కొండనాగప్రధానుఁ
డవని లక్ష్మీసమాన లక్ష్మాంబయందుఁ
గాంచిన శుభాంగి వరకన్యకాలలాముఁ
బ్రేమ నూరమయను సాధ్విఁ బెండ్లియాడె.

* * * *

ఉ. ఆకమలాస్యయందు రసికాగ్రణి వేంకటమంత్రివర్యుఁ డ
స్తోకచరిత్రుఁ డూర్జితయశోజిత పూర్ణశశాంకుఁడై ధరన్
జోకఁ జెలంగుచు న్గనియె సూనుల మాన్యులఁ గృష్ణపార్యునిన్
బ్రాకటలీల లింగఘను భవ్యమతిన్ బెరుమాళ్ల మువ్వురన్.

క. ధీరుఁడను లింగనాఖ్యుఁడ
వారలలోపలను వంశవర్ధిష్ణుఁడనై
శ్రీరామపదాంబుజ సే
వారతి కవితారమావివర్ధితమతినై.

క. విహితముగఁ గవితఁ జెప్పను
మహినుత మృదుశబ్దచిత్ర మాధుర్యంబుల్
రహిఁ గనుపడ రసికాగ్రణు
లహరహమును సన్నుతింప నతి హర్షమునన్.

చ. మలయుచుఁ దేనియ ల్గులుకు మాటిఁకని జక్కెర లొలుక వైఖరిన్
జెలిమిని నంటి పం డొలిచి చేతికి నిచ్చినరీతినుండినన్
జెలఁగుఁగవిత్వ మెన్న మును జేసిన వారికృతు ల్దలంప ని
చ్చలు నవి చాలవే కఠిన సంస్కృతశబ్దపదార్థము ల్గనన్.

క. నా నేర్చినటుల పెద్దల
యానతి నైకొని ప్రబంధ మలవఱుచుటకున్
బూనితి నిట మత్కృతిపతి
యైన రఘుప్రవరుచర్య లవి యెట్లనినన్.

* * * *

క. శ్రీవిష్ణుకథారచనా
ప్రావీణ్యు శుకద్విజేంద్రుఁ బరమాదరతన్
భావించి యలపరిక్షి
ద్భూవరుఁ డిట్లనియె హృదయపూరిత భక్తిన్.

మ. వనజాక్షుండు దలశిష్ట సంతతులఁ బ్రోవ న్వాసుదేవాఖ్యచేఁ
దనర న్వృష్ణికులంబునం దుదితుఁడై తచ్ఛత్రుసంఘంబుఁ బే
ర్మిని మాయించుచు భామినీమణుల రుక్మిణ్యాదులం బెండ్లియా
డిన వృత్తాంతము లెల్ల వేడ్కఁ విననంగంటి న్మీరు చెల్ప న్దయన్.

క. వారలలోపల రవితన
యారత్నంబును వివాహమైనట్టివిధం
బేరీతియొ వినవలతున్
సారమతి న్విస్తరింపు సంయమివర్యా.

Colophon :

గద్య. ఇది శ్రీమద్వేంకటేశ్వర వరప్రసాదలబ్ధశృంగారకవితావిలాస తకెళ్లపాటి వంశోత్తంస వేంకటపతిమంత్రితనూజ లింగరాజ ప్రణీతంబైన సూర్యతనయాపరిణయంబను మహాప్రబంధంబునందుఁ జతుర్థాశ్వాసము.

End :

ఉ. జంకెనఁ జూడ సిగ్గుపడు సందుకొన న్మరుఁ డెచ్చరింపఁగాఁ
బంకరుహాయతాక్షి యొకబంగరుకంబముచాటుఁ జేర మీ
నాంకునితండ్రికట్టెదుట నల్కఁచుఁ జెకిఁటఁ జేరినట్టితా
టంకరుచు ల్తళుక్కనఁ దటాలున నెమ్మొగ మోరఁ జేయఁగన్.

క. చేరఁగ వెంట నెపెకలిన
ధీరగుణప్రతతితోడ దృక్ప్రభ లటకున్
బేఱములు వారెఁ గాసఖి
వారము గనికదియుచళ్ళికి వారని . . . .

(వి-వి.)—

అపూర్ణగ్రంథము. ఆరంభముననుండి పంచమాశ్వాసమునఁ గొంతదాఁకఁగలదు. వ్రాఁతతిన్ననిదేకాని తప్పు లెక్కువ గాఁగలవు. శైథిల్యము గలదు. గ్రంథపాతములు లేవు.

శ్రీకృష్ణమూర్తి కాళిందిని వివాహమాడు కథ యీ ప్రబంధమున వర్ణితమయినది. ఈ గ్రంథ మెన్ని యాశ్వాసములు గలదో యెఱుఁగరాదు. తకెళ్లపాటి లింగరాజకవి యేతద్గ్రంథకర్త. ఆతఁడార్వేలనియోగి. ఆపస్తంబసూత్రుఁడు - మదనమోహినీ విలాసము, ఉత్తర హరిశ్చంద్రకథ, యీతని కృత్యంతరములు - విశేషముల కుదాహృత పద్యములఁ గాంచునది.

ఈ పుస్తకమున 1*b*, వీరభద్రవిజయము, 229*a*, భల్లాణచరిత్ర (ద్విపద) 264*b* సారంగధర చరిత్ర (ద్విపద) టీకయుఁ గలవు.

No. 911. సూర్యతనయాపరిణయము.

SŪRYATANAYĀPARIṆAYAMU.

Substance, paper. Size, 12 × 9½ inches. Pages, 198. Lines, 19 on a page. Character, Telugu. Condition, good. Appearance, new. Mode of writing, bad. Full of mistakes.

Breaks off in the fifth Āśvāsa.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. ఆదినుండి పంచమాశ్వాసమునఁ గొంతదాఁకఁ గలదు. వ్రాఁత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వము వోలె. దీనికిఁ బూర్వము వర్ణితమయిన పుస్తకము మాతృకయగును.

No. 912. హంసవింశతి.

HAṀSAVIṀŚATI.

Substance, paper. Size, 11⅛ × 7½ inches. Pages, 838. Lines, 20 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, good but not free from mistakes. Written on only one side of the paper. Variations in the readings are interlined. Correct readings are written on the otherside of the paper.

Complete in two volumes.

Similar to the work described under R. No. 362 of the Triennial Catalogue of Telugu Mss., Volume III, Part III ; by Ayyalarāju Nārāyaṇakavi born in a family of poets, some of whom were Tippana, Parvatarāju Rāmabhadrayya, Bhāskara, etc. The author belonged to Puttēṭi family and Kauṇḍinya gōtra. Jānakīnāyakaśatakamu, Sakala-kathāsārasaṅgrahamu, Rāmābhyudayamu and Sasyānandamu were written by the ancestors of this poet.

The following note by C. P. Brown is found at the beginning of the work in the first volume.

"The Hamsa Vimśati or the Telugu Phœnix-The Swans tales being twenty amorous stories written by అయ్యలరాజు నారాయణప్ప to exemplify the Telugu language in topics of common life in every class of men.

The author has taken this mode to induce readers to learn the language who would have rejected the usual routine of study. Many of the verses (for instance II 47, 84, 85, IV 7, 8 on hills 9—22 on trees and so forth) are in reality mere vocabularies of similar words in no respect differing from the dictionaries of the language, which were in old times written in verse like the Śukasaptati and Kādambari.

One would suppose the book was composed (like the chaha Darwesh in Persian * * * * * the Bagh-o-Bahar in Hindustani) to help those who study the language or like the Italian comedies of Buonaroti expressy written to furnish authorities for a dictionary. It precisely agrees in its topics and arrangement with the Decamerone of Boccacio and the Persian Totinama. The learned Bramins with whom I read this book own their ignorance of hundreds of terms used by the poet, who they declare must have compiled his lists from the mouths of these tradesmen, etc., whose art he describes. I have used similar assistants in reading it and have had the trades explained to me by the Sudras who live by them."

* * * *

Those various readings which are in red ink were obtained since the edition of 1830 was framed and therefore are unnoticed in the index of words then prepared.

"C. P. BROWN 1845."

"Read this chapter in December 1827".

The following note by C. P. Brown is found on the first page of volume II:—

"Hamsavimśati" a series of love tales written by Puttēṭi Ayyalaraz Nārāyaṇapa, son of Rāmabhadraya, author of the Rāmābhyudaya.

N.B.—That దుస్సంధి, అఖండయతి and అన్యదేశ పదములు perpetually occur in this book, the author having in such cases sacrificed elegance to utility.

* * * *

"In some of the lists we find the same word two or three times, and that in verse, not in prose, where such over-sights in the author are more easily rectified."

Beginning :

శా. శ్రీరామాంశజమైన జానకి నురస్సీమాంత మాత్యంత వి
స్తారప్రోజ్జ్వలహారనాయక మణీసందృశ్యమానస్వకా
కారం బారసి యన్యకాంతయని నిక్కం బెంచునంచు న్సదా
తా రమ్యాంబగునంకపీఠి నిడు సీతాభర్త గన్ బ్రోవుతన్.

* * * *

ఉ. నన్నయభట్టు భీమకవినాథుని దిక్కన సోమయాజి బె
ద్దన్నను ముక్కుతిమ్మసచివాగ్రణి బమ్మెరపోతరాజు గా
రన్నను రంగనాథుని మహామహు బిల్లల మఱ్ఱి వీరభ
ద్రు న్నుతియింతు సంధ్రకవిరుద్రుల సత్కరుణా సముద్రులన్.

ఉ అయ్యలరాజు తిప్పసచివాగ్రణి బర్వతరాజు రామభ
ద్రయ్యను భాస్కరాగ్రణి బ్రధానవరుండగు కొండధీమణిన్
జయ్యను దిమ్మయప్రభుని సత్కవితారచ నాఢ్యులైన మా
యయ్యలరాజు వంశజుల నాది కవీంద్రుల సన్నుతించెదన్.

* * * *

వ. అని యిష్టదేవతా ప్రార్థనంబును . . . . . గావించి తదనంతరంబు.

సీ. . . . .
మంత్రిమాత్రుండె యతఁడు దుర్మంత్రి మంత్ర
తంత్ర సంత్రాసకరణ స్వతంత్రుఁ డయలు
రాజవంశసుధావార్ధిరాజసూర
యార్య నారాయణా మాత్యవర్యుఁ డలరు.

వ. **వెండియు** . . . . కౌండిన్య గోత్ర పవిత్రుండును, కొండమాంబా గర్భవారాశిచంద్రుండును నగు నయ్యలురాజు నారాయణామాత్య దేవేంద్రుండు కొండొక శుభ వాసరంబున నత్యంత సంతోషితాంతః కరణుండై.

* * * *

క. భామాయుత కామాయిత
కోమలసుందర శరీరగురు ధామునకున్
భీమరిపుస్తోమవపుస్
స్తోమతమస్సోమునకును శ్రీరామునకున్.

వ. అంకితంబుగా నా యొనర్పంబూనిన హంసవింశతియను మహా ప్రబంధంబునకుం గథాక్రమం బెట్టిదనిన.

End:

ఉ. మున్నలరావణాదులు సముద్ధతి సాధ్వులఁగోరి యేమి సౌ
ఖ్యోన్నతిఁజెంది రట్లగుట నుర్వి జనావళు లన్యకాంతలన్
బన్నుగఁగోరరాదు కడుపాతక మంచుఁ దలంచి యింతి పై
నున్నమనీష వీడ్కొని యథోచిత పద్ధతినుండె భూవరా.

క. అనుచుఁ బురోహితుఁ డెఱిఁగిం
చిన నలరాజన్యమౌళి చిత్తాంభోజం
బున నద్భుత ప్రమోదం
బెనయఁగ మెచ్చుకొని రాజ్యమేలుచు నుండెన్.

* * * *

మాలిని. సురుచిరతర కీర్తీ సుందరోదార మూర్తీ
సరసిజనిభవదనా సంతతోత్సాహసదనా ?
గురుతరవసుచేలా గుంభితోక్తానుకూలా
పరమభవవినాశా పార్వతీహృన్నివేశా.

Colophon:

గద్య. ఇది శ్రీమత్కౌండిన్యస గోత్రపవిత్ర అయ్యలు రాజాన్వయ సుధావార్ధి సంపూర్ణ పూర్ణిమాచంద్ర నిస్సహాయకవిత్వ నిర్మాణచాతుర్య గిష్ఠేంద్ర శ్రీరామనామ పారాయణ నారాయణామాత్య ప్రణీతంబైన హంస వింశతియను మహాప్రబంధంబునందు సర్వంబును బంచమాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. రెండు సంపుటములలోఁ గలదు. పుటకొక ప్రకటనే వ్రాతఁగలదు. ఎదిరి ప్రకటలఁ బాఠభేదములు వ్రాయఁబడినవి. వ్రాఁత మంచిది. తప్పు లున్నవి. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

హంసవింశతియని పేరుగల యైదాశ్వాసముల యీ రసవత్ప్రబంధమున శృంగార నీతి పూరితములగు కథ లిర్వది గలవు. ఇది శుకసప్తతిని బోలిన ప్రబంధము. గ్రంథకర్త అయ్యలురాజు నారా

యణకవి. ఈతని వంశమున తిప్పన, పర్వత రాజు, రామభద్రయ్య, భాస్కరుడు, కొండయ్య, తిమ్మయ్య యనువారు కవులయినట్లు ఈతడు చెప్పుకొన్నాడు. పుత్తేటివా రనియు వీరికి ఇంటిపేరు వీరు కొండిన్య గోత్రులు. జానకీనాయకశతకము సకల కథాసారసంగ్రహము, రామాభ్యుదయము, సస్వానందము, అను గ్రంథములు మీదం బేరొకనంబడిన వారు వీరి పూర్వులు రచించినవగును.

No. **913.** హంసవింశతి.

HAMSAVIMSATI.

Substance, paper. Size, 8½ × 7 inches. Pages, 25. Lines, 18 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, good but not free from mistakes.

Breaks off in the course of the second Āśvāsa.

Same work as the above.

(వి.-వి.)—

అసమగ్రము. ద్వితీయాశ్వాసమునం గొంతపట్టు మాత్రము గలదు. వ్రాంత చక్కనిది. తప్పు లున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు లేవు.

పూర్వము వోలె.

No. **914.** హంసవింశతి.

HAMSAVIMSATI.

Substance, paper. Size, 12 × 8¼ inches. Pages, 298. Lines, 28 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, goo but not free from mistakes. The variations in the reading are noted on the left side of th·· margin.

Complete.

Same work as the above.

This seems to be a fair copy made at the instance of Mr. C. P. Brown in the year 1830.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిది. తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథ పాతములు లేవు. వ్రాంత పత్రమున కొకప్రక్కనే కలదు.

ఎదిరి ప్రకరణను పాఠభేదములు వ్రాయఁబడినవి. అందు శుద్ధ పాఠములు ప్రధానముగాఁ గైకొనఁబడినవి.

పూర్వము వలెె.

ఇది 1830 వ సంవత్సరమున బ్రౌను దొరగారు వ్రాయించిన శుద్ధ ప్రతి గాఁదగును.

No. 915 హంసవింశతి.

HAMŚAVIMŚATI.

Substance, paper. Size, 7¼ × 6⅜ inches. Pages, 509. Lines, 16 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Complete.

Same work as the above. The following note is found in the Ms.

"C. P. Brown, Cuddapa, December, 1826."

(వి.-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిదే. తప్పు లున్నవి శైథిల్యము, గ్రంథపాతములు లేవు దీనిని బ్రౌను దొరగారు కడపలో 1826 వ సం॥ డిసెంబరు నెలలో వ్రాయించి నట్లున్నది.

పూర్వము వలెె.

No. 916. హరిశ్చంద్రనలోపాఖ్యానము.

HARIŚCANDRANALŌPĀKHYĀNAMU.

Substance, paper. Size, 11⅝ × 7¼ inches. Pages, 124. Lines, 21 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, good but contains mistakes. Written on only one side of the paper.

Complete.

Same text as that described under R. No. 181 of the Triennial Catalogue of Telugu Mss., Vol. II. For other particulars see the extracts given below.

Beginning :

ఉ. శ్రీవైదేహసుతన్ భృగూద్వహజయశ్రీ సజ్జభృచ్చాపలీ
లావాప్తి న్వరియించి సతుశలత త్వామూల్యమాంగల్యదీ

త్రావాలంబగునాపరిగ్రహాయుగం బన్యోన్యహార్దంబునన్
సేవింపదగురామచంద్రుఁడు శుభశ్రీ లిచ్చు మా కెప్పుడున్.

* * * *

వ. అని . . . యేను పురాతనపుణ్యశ్లోక చక్రవర్తి చంద్ర హరిశ్చంద్ర నలకథాయుగ యుగపదనుసంధానబంధుర రసానుబంధంబగు చిత్రప్రబంధంబు నిర్మింపఁబూనియున్న సమయంబున నొకనాఁడు మదీయస్వప్నంబున.

సీ. . . . .

ప్రతినవబ్రహ్మచర్యాప్తి భవ్యతరత
పోబలంబునఁ గడుఁబీరువోనిగోచి
వాఁడ ననుచు నిజానుభావంబుఁ దెలిపి
పలికె వాత్సల్యమున వటుప్రవరుఁ డొకఁడు

* * * *

సీ. సుతులఁ బెకరంద్ర శాశ్వతరామనామధ
న్యులఁ జేసి పిలుచు భాగ్యోదయంబు
రచితాగ్రహారంబు రామ చంద్రపురాంక
పూతం బొనర్చిన పుణ్యరేఖ
నవదివ్యభవనంబు సవరించి శ్రీరామ
విభుఁ బ్రతిష్ఠించిన విపులమహిమ
రామసరోనామ రమణీయముగఁ దటా
కము వినిర్మించిన ఘనయశమ్ము

సఫలత వహింప నీహరిశ్చంద్రనలక
థాయుగనిబంధ చిత్రబంధప్రబంధ
మంకితమొనర్పు రఘు భర్త కఖిలకర్త
కురుతరాభీప్సితము లెల్ల నొదవు నీకు.

మ. అని యంతర్హితుఁడైన . . . .

సీ. . . . .

ప్రతినవబ్రహ్మచర్యాప్తి భవ్యతరత
పోబలంబునఁ గడు బీరువోనిగోఁచి
వాఁడు నలయంజనా నందవర్ధనుండె
కాక యొరులకు నిట్టి వైఖరులుగలవె.

తే. తాదృశకవిత్వనిధిలాభధన్యుఁ జేసి
నన్నుఁ బ్రోచినయంజనానందనునకుఁ
దగవ కాఁడె తదర్హ్యముద్రాహితోప
దేశభారంబని నుతించెఁ గౌశికమున.

ఉ. తదుదితపద్ధతిం గృతికి దాశరథింబతిఁ జేసి తత్త్రియా
విదితచరిత్రవైభవము విశ్రుతసన్మునిపావనాననా
భ్యుదితసరస్వతీవినుతియోగ్య మనోహితశక్తియైన త
త్పదయుగభక్తియొకటియయ్యుతం బచరించి నుతింతు నెంతయున్.

సీ. . . . .

పతికృతాభీలశాప మూర్ఛితమునిప్రి
యా పునర్జీవనమొనర్చు నమృతమూర్తి
శ్రీరఘూత్తముఁ డతని చారిత్ర మతిది
పుట్టుపుట్టువులకుఁ గాక పొగడఁదరమె.

* * * *

క. ఏతాదృశశుభమహిత
ఖ్యాతాసమసమరవిధికిఁ గరుణాంబుధికిన్
శీతాగమ జాతాగను
ధీతాగమసదృశ నిరవధియశోనిధికిన్.

* * * *

సీ. ఘనధిలంఘనకృపా వర్ధిశోభయకవి
తాకళాకత్న రత్నాకరుండ
సకలకర్ణాట కక్షాధురంధరరామ
విభుదత్తశుభచిహ్న విభవయుతుండ
వసుచరిత్రాదికావ్య ప్రీతబహునృప
ప్రాపితాయత్న రత్నాస్నవుండ
శాశ్వతశ్రీవేంకటేశ్వ రానుగ్రహా
నిరుపాధికైశ్వర్య నిత్యయశుఁడ
శ్రీకరమహాప్రబంధాంకసింగరాజ
తిమ్మరాజప్రియసుత నూజధీరసూర
పౌత్త్రజుఁడ రామనృప భూషణాఖ్యసుకవి
నంకిత మొనర్తు నీ కావ్య మనఘభక్తి.

వ. ఇవ్విధంబున . . . చేయఁబూనిన హరిశ్చంద్రనలోపాఖ్యానంబను మహాప్రబంధంబునకుఁ గథాక్రమంబెట్టిదనిన.

* * * *

తే. అలరు మణివప్రవిజిత హేమాద్రి నిషధ
నగరమవనిం సమఖిల భూనగరములకు
లలితజయసంపదలు వొల్పునిలనయోధ్య
లఘు గభీరాంబుపరిఖా క ప మగుచు.

End:

క. అనియిట్లు పాండుసుతునకు
జననుతుఁడు మృకండుసుతుఁడు చతురత నెఱిఁగిం
చిన యాకృతివినుచుండెడి
ఘనులకు సిరులొసఁగు మహిమకరవంశభవా.

* * * *

పం. అయాత్రయాధరాధరామృతామృతా వ్యాతావ్రతా
జయావ్యయాపరాపరాయ సాధ్వసాసుసాహసా
న యాలయానిరాకరా సనావ(త?)నాజనావనా
దయామయాచిరాకరా సదాప్రదాచిదాస్పదా.

Colophon:

గద్య. ఇది శ్రీమద్రామచంద్రచరణారవిందవందనపవననందనప్రసాదసమాసాదిత సంస్కృతాంధ్ర భాషాసామ్రాజ్య సర్వంకషచతుర్విధ కవితానిర్వాహక సాహిత్యరసపోషణ రామరాజభూషణ ప్రణీతంబైన హరిశ్చంద్ర నలోపాఖ్యానం బను మహాప్రబంధంబునందు సర్వంబును బంచమాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత చక్కగా నున్నది. తప్పు లున్నవి. వ్రాఁత పత్రమున కొకప్రక్కనే కలదు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ఇది హరిశ్చంద్రుని కథయు, నలునికథయు జతగా రెండర్థములలో వచ్చునట్లు రచియింపఁబడిన యైదాశ్వాసముల ద్వ్యర్థిప్రబంధము. గ్రంథకర్త రామరాజ భూషణకవి. ఉదాహృత పద్యములఁబట్టి కవి విషయ మెఱుఁగునది.

ఇది ఆర్ 181 రున వర్ణితమే.

No. 917. హారిశ్చంద్రనలోపాఖ్యానము.

HARIŚCANDRANALŌPĀKHYĀNAMU.

Substance, palm-leaf. Size, 18¼ × 1½ inches. Pages, 72. Lines, 8 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, good but not free from mistakes. Breaks off in many places.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత చక్కనిది. తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథపాతములు హెచ్చుగాఁ గలవు.

పూర్వము వోలె.

No. 918. హారిశ్చంద్రనలోపాఖ్యానము.

HARIŚCANDRANALŌPĀKHYĀNAMU.

Substance, palm-leaf. Size, 17⅞ × 1¼ inches. Pages, 89. Lines, 6 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, old. Mode of writing, good but not free from mistakes. Breaks off in some places.

Imperfect and incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. పంచమాశ్వాసము కొంతదాఁకఁ గలదు. వ్రాఁత చక్కనిది. తప్పు లున్నవి. కొన్ని పత్రములు పోయినవి. శైథిల్యము, గ్రంథపాతములుగలవు.

పూర్వమువోలె.

No. 919. హరిశ్చంద్రనలోపాఖ్యానము.

HARIŚCANDRANALŌPĀKHYĀNAMU.

Substance, paper. Size, 11¾ × 8⅜ inches. Pages, 96. Lines, 19 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, fair but not free from mistakes.

Complete.

Same work as the above.

(బి-బి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిదే. తప్పులు గలవు. శైథిల్యము గ్రంథపాతములు గలవు.

పూర్వమువలె.

No. 920. హరిశ్చంద్రనలోపాఖ్యానము.

HARIŚCANDRANALŌPĀKHYĀNAMU.

Substance, palm-leaf. Size, $14\frac{1}{2} \times 1\frac{1}{4}$ inches. Pages, 132. Lines, 6 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, fair but not free from mistakes.

Incomplete.

Same work as the above.

(బి-బి.)—

అసమగ్రము. తొలి రెండు పత్రములు పోయినవి. వ్రాఁత మంచిది. తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథపాతములు గలవు.

పూర్వమువలె.

No. 921. హరిశ్చంద్రనలోపాఖ్యానము.

HARIŚCANDRANALŌPĀKHYĀNAMU.

Substance, palm-leaf. Size, $17\frac{1}{8} \times 1\frac{3}{8}$ inches. Pages, 92 Lines, 6 on a page. Character, Telugu Condition, much injured. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Complete, but wants a small portion at the end of the first Āśvāsa.

Same work as the above.

(బి-బి.)—

సమగ్రము. కాని, ప్రథమాశ్వాసాంతమున నాలుగు పుటల గ్రంథము కొంఱంతగా నున్నది. వ్రాఁత తిన్ననిదే. తప్పు లున్నవి. శైథిల్యముగలదు. గ్రంథపాతములు లేవు.

పూర్వమువలె.

No. 922 హరిశ్చంద్రనలోపాఖ్యానము (సవ్యాఖ్యానము).

HARIŚCANDRANALŌPĀKHYĀNAMU (WITH COMMENTARY).

Substance, paper. Size, $12\frac{1}{2} \times 7\frac{7}{8}$ inches. Pages, 231. Lines, 24 on a page. Character, Telugu. Condition, fair. Appearance, very old. Mode of writing, good but contains mistakes and breaks off in many places.

Wants the introductory portion of the commentary; otherwise complete.

Same work as that described under R. No. 181 of the Triennial Catalogue of Telugu Mss., Vol. II.

The following note by Mr. C. P Brown appears on the fly-leaf of the Ms. :—

" There are two commentaries on this poem : of these the oldest is given in this volume. It is brief and far from sufficient. The larger commentary is modern and was composed at Masulipatam."

(వి-వి.)—

సమగ్రము, కాని వ్యాఖ్యాత రచించిన యవతరణిక కొఱంతగా నున్నది. వ్రాంత మంచిదే కాని తప్పులుగలవు. పెకుౘ పట్టులందు చిన్నచిన్న గ్రంథ పాతములుగలవు.

ఇది R. No. 181 లో వర్ణితమైనదే.

No. **923**. హరిశ్చంద్రోపాఖ్యానము.

HARIŚCANDRŌPĀKHYĀNAMU.

Substance, paper. Size, 12¾ × 8 inches. Pages, 230. Lines, 19 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, good but full of mistakes. The variations in the readings are interlined.

Complete but imperfect.

Same work as that described under R. No. 520 (*b*) of the Triennial Catalogue of Telugu Mss., Vol. III. The author Śaṅkarakavi, son of Dēcana of Kauṇḍinyagōtra, has dedicated this work to Nīḍūri Ellanāmātya who lived in the village Kōrkāla, and who was the son of Pedaliṅgamāmba and Bācanāmātya. The work under notice is based on the Dvipada Hariścandracaritra written by Vīraśarabhakavi. For other particulars see the extracts given below.

Beginning:

శా. శ్రీవాణీ వరవాసవాదివిబుధ శ్రేణీశిరోరత్నశో
భావిభ్రాజితపాదపంకజుఁ డుమాభామామనోభర్త కా
శీ విశ్వేశ్వరుఁ డెల్లకాలమును రక్షించు న్మహోదారవి
ద్యావర్ధిష్ణుని బాచయప్రభుని యెల్లామాత్యచూడామణిన్.

* * * *

వ. అని యిష్టదేవతా ప్రార్థనాపూర్వకంబుగాఁ గృతీశ్వరున కాశీర్వచనంబు లొసంగి.

*   *   *   *

క. విమలకవిత్రయనిర్మిత
సముధికరసవత్ప్రబంధ సాహిత్యకళా
సుమనస్తటినీకల్లో
లములం గ్రీడింతు నిష్కళంకప్రతిభన్.

*   *   *   *

వ. అని సకలసుకవిజన నమస్కారంబును గుకవిజన తిరస్కారంబును గావించి యే నొక్క ప్రబంధం బల్లన ననుసంధింపం బూను సమయంబున.

సీ. . . . .

కాఁగ వెలసినచంద్ర శేఖరపదార
విందసేవాకళాలబ్ధ విభవశాలి
మాన్యుఁ డీడూరి యెల్లనామాత్యమౌళి
యుల్ల మానందమునఁ బొంది యొక్కనాఁడు.

*   *   *   *

మ. ననుఁ గౌండిన్యమునీంద్రగోత్రజు సుధాంధస్సింధుకల్లోలతు
ల్యనిరాఘాటవచోధురంధరుని దేచామాత్యసత్పుత్త్రుఁ బా
వనచారిత్రు శశాంకమౌళిపద సేవాలబ్ధసాహిత్యధీ
ధనునిన్ బంధువిధేయు శంకరకవిన్ దాక్షిణ్యపుణ్యాధికున్.

తే. మమత రావించి యుచ్చాసనమున నుంచి
తత్పరత మీఱ గంధాక్షతంబు లాది
గాఁగఁ గర్పూరతాంబూల కనకభూష
ణాంబరంబులు దనియ నందందయొసఁగి.

తే. సప్తసంతానములలో యశస్కరంబు
కృతియె గావున నీ వొనరించునట్టి
నిరుపమాన హరిశ్చంద్ర నృపచరిత్ర
మంకితముసేయు నాపేర ననఘచరిత.

వ. అనుటయు నట్లకాక యని యంగీకరించి . . . శాండిల్య గోత్ర ప్రవర్ధన క్రియాధుర్యుండును నగు నీడూరి యెల్లనామాత్యు వంశావతారం బభివర్ణించెద.

*   *   *   *

తే. ఆమునీశ్వర వంశదుగ్ధాంబునిధికిఁ
బూర్ణనీహారకిరణుఁడై వర్ణనీయ
మహిమ విలసిల్లె గంగనామాత్యవర్యుఁ
డనఘమతి పల్లికుర్వ పురాంకుఁ డగుచు.

*　　*　　*　　*

ఉ. యాచకలోకరక్షణు సమంచిత భూరిదయాగుణక్రియా
ఖేచరువంశపావను మృగీనయనాజన పంచబాణు వి
ద్యాచతురాస్య నీశ్వరపదాంబురుహాశ్రయ చంచరీకమున్
బాచయ మంత్రిపుంగవునిఁ బ్రస్తుతిసేయుదు రార్యు లెప్పుడున్.

క. ప్రెగడన మంత్రియశోరుచి
నగుఁ దుహినాచలముఁ బక్షినాయకుగళమున్
నగభిద్దంతావళమును
గగనధునీజలముఁ జంద్రకాంతోపలమున్.

చ. మకరగుఁడాకృతిన్ హిమసముద్యుతి నిర్మలకాంతి విష్ణుసా
యకుఁడు విభూతిఁ బాండుతనయాగ్రణి ధర్మగుణప్రశస్తి హా
